శ్రీ

చింతామణి

ఇది మాసమున కొకసారి ప్రకటింపబడును.

సంపుటము 3] రాజమహేంద్రవరము. [సంచిక ౧౦-౧౧.
విజయసంవత్సర చైత్ర వైశాఖమాసములు.



MRS. ANNIE BESANT.

అన్నాబాయి (అనీబెసెంటు)గారు.

ఆనీబెసెంటుదొరసాని ౧౮౪౭వ సంవత్సరమునందు జన్మించినది. కాబట్టి

యీమెవయస్సిప్పుడు నలువదియాఱు సంవత్సరములు. ఆమెతండ్రిపేరు "వుడ్డు" దొరగారు. ఆనీబెసెంటుగారి యైదవయేట ౧౮౫౨వ సంవత్సరమునందు తండ్రి మృతినొందఁగా, తల్లి తనబిడ్డలతో లండన్‌నగరమునుండి హారోపట్టణమునకుఁ బోయి యక్కడకొందఱు విద్యార్థులకు భోజనసదుపాయము చేయుచు తన్మూలమున తనజ్యేష్ఠపుత్రునకు విద్యచెప్పించుచు జీవనము చేయుచుండెను. ఆనీబెసెంటు బాలురతోడఁగూడి చదువుకొనుచిన్నతనములోనే బంతులాటలోను చెట్లనెక్కుటలోను సమర్థురాలుగా నుండెను. ఆసమయమునందు ధనికురాలయిన మేరియట్ దొరసానిగారు చిన్నదానికి ధర్మార్థముగా చదువుచెప్పించెదనని చెప్పఁగా తల్లి తనకూఁతు నామెవెంట మఱియొకగ్రామమునకుఁ బంపెను. ఆనీబెసెంటుగారామెతోఁగూడఁబోయి యామెకొమార్తెతోఁగలిసి విద్యాభ్యాసము చేయుచు వారివెంట ఫ్రాంసుదేశమునకుఁబోయి యేఁడుమాసములుండి యక్కడ ఫ్రెంచిభాషను నేర్చుకొనెను. ఆమెమరల నింగ్లాండునకు వచ్చినతరువాత ఫ్రెంచిభాషను వృద్ధిపఱిచి జర్మనీభాషనుగూడ నేర్చుకొని సంగీతవిద్యయందు కృషిచేసి గానవిద్యలోఁగూడ ప్రవీణురాలయ్యెను. మేరియట్ దొరసాని తనవద్దనున్న కాలములో బెసెంటుగారిని నాటకశాలకుఁగాని విందులకుఁగాని పోనియ్యలేదు. ఆ చిన్నదా కాలములో ప్రొటెస్టాంటు మతము నవలంబించి యుండెను. మేరియట్ దొరసానినివిడిచి హారో పట్టణమునకు తల్లివద్దకు వచ్చిన తరువాత బెసెంటుగారు యథేచ్ఛముగా నాటకాదులను జూడఁబోవుచు, పడుచువాండ్రతోఁగలిసి నాట్యముచేయుచు, బంతులాటను విలువిద్యను నభ్యసించుచు, భాషాజ్ఞానము వృద్ధిపఱుచుకొనుచు కొంతకాలము లోకసుఖముల ననుభవించి తరువాత తల్లితోఁగూడ లండన్‌నగరమునకు వచ్చి యచట నొకరీతి విగ్రహారాధక మతమవలంబించు దేవాలయము నలంకరించుట మొదలయినపనులలో కాలముపుచ్చఁజొచ్చెను. ఆకాలములో నాదేవాలయములో నాచార్యుఁడుగా నుండి పనిచేయుచుండిన రివరెండు బెసెంటుగారిని ౧౮౬౭వ సంవత్సరమునందు డిసెంబరునెలలో ననఁగా తనకిరువది యేండ్లప్రాయమప్పుడీ దొరసానిగారు వివాహమాడిరి. ఆయనకు భార్యగా నున్నప్పుడీమె యొక వార్తాపత్రికకు కథలువ్రాసి కొంతసొమ్ము సంపాదించెను. ఈమె యుపవాసముల వలని ఫలమునుబోధించుచు మొట్టమొదట నొకచిన్న పుస్తకమును ప్రచురించెను. అటుతరువాత నామె విగ్రహారాధనమును క్రైస్తవమతమును గూడవిడిచి కొంతకాలము పరిశుద్ధాస్తిక మతమునవలంబించి దానినిగూడ విడిచి నాస్తికురాలయ్యెను. అప్పుడామె క్రైస్తవమతమునకు ప్రతికూలముగా నొకచిన్నపుస్తకమును జేసి పేరులేకుండ ప్రచురముచేసితరువాత దానిని తన "నాస్తికత్వమునకు నామార్గము" అను

పుస్తకమునకు మొదటిప్రకరణముగాఁ జేసెను. ఇట్లు నాస్తికురాలయిన తరువాత నీమె భర్తను విడిచిపెట్టి మరల తల్లి యొద్దఁ జేరి యక్కడ రోగుల కుపచారము చేయుట వలనను వృత్తాంతపత్రికలకు వ్రాయుటవలనను కొంతధనమప్పుడప్పుడు సంపాదించుచువచ్చెను. ఈమెకు భర్తతో సంసారము చేయుచున్న కాలములో నిద్దఱు బిడ్డలు పుట్టిరి. వారిలో ప్రథమశిశువు కొడుకు; రెండవశిశువు కూఁతురు. ఈ పుత్రిక యేడవనెలలో దగ్గుచేత మిక్కిలిబాధపడి, చావవలసిన దేమరలబ్రతికెను. ఆశిశువు దగ్గుచేత బాధపడుచున్న కాలములో నిరపరాధినియైన పిల్లకటువంటిబాధనుగలిగించినందునకయి దేవునియెడ నాగ్రహము పొందినదయి యీశ్వరభక్తిని విడిచి హృదయములో నాస్తికురాలయ్యెను. ఆకాలమునందు ౧౮౬౦వ సంవత్సరము మొదలుకొని "నేషనల్ రిఫార్మర్" అను వారపత్రికను స్థాపించి ఛార్లెస్ బ్రాడ్లాదొరగారు నాస్తికమతమును వ్యాపింపఁజేయుటకై పనిచేయుచుండిరి. ౧౮౭౪వ సంవత్సరమునందు బెసెంటుదొరసానిగా రాపత్రికయొక్క యొక సంచికను జదివి బ్రాడ్లాదొరగారియొద్దకుఁబోయి తాను నాస్తికమతము నవలంబించెదనని బహిరంగముగాఁజెప్పఁగా, ఆయన యీమెనొక సామాజికురాలినిగాఁ జేర్చుకొని చిన్న జీతమేర్పఱిచి తనపత్రికను నడుపుటలో నొకపనియిచ్చెను. అప్పటినుండియు నీమె యాదొరగారితోఁగలిసి యావారపత్రికను నడుపుటలో సహాయపడుచు, పదునేను సంవత్సరములు నాస్తికమతమును వ్యాపింపఁ జేయుటలో తనశక్తియుక్తుల నుపయోగించి పనిచేసెను. బ్రాడ్లాదొరగారు దేవుఁడు లేఁడని వాదించెడు నాస్తికులలోఁ జేరినవారుమాత్రమే కాక మనుష్యులకాత్మలేదని వాదించెడియనాత్మవాది గా కూడనుండిరి. ఆయనతోఁగలిసి బెసెంటుదొరసానిగా రాత్మలేదను సిద్ధాంతమునే యవలంబించి మహోత్సాహముతోఁ బనిచేసితన్మతమును వ్యాపింపఁజేయుటకయి చేతనయినంతకృషి చేసినయిల్లాలు.

మాల్థస్ అనునింగ్లీషువాఁడొకఁడు ౧౭౯౮వ సంవత్సరమునందు జనసంఖ్య యంతకంతకు వృద్ధియగుచున్నదనియు, ఆప్రకారముగా విడువకవృద్ధియగుచు వచ్చినపక్షమున జనులు జీవనాధారము లేక బాధపడవలసి వచ్చుననియు, కాఁబట్టి జనాభివృద్ధిని తగ్గించుటకయి వయసుమీఱిన తరువాత వివాహములాడుచుండుటయుక్తమనియు, ఒక పుస్తకమును వ్రాసెను. అతఁడు చూపినమార్గము నవలంబించి సంతానము వృద్ధి కాకుండుటకయి మఱికొన్ని క్రొత్తమార్గములనుజూపుచు ౧౮౭౭వ సంవత్సరమునందు బ్రాడ్లాగారును బెసెంటుగారును గలిసి యొకపుస్తకమును బ్రకటించిరి. ఆపుస్తకములో ప్రదర్శింపఁబడిన మార్గము లాక్షేపణీయములుగాను నీతిభంజకములుగాను వ్యభిచారమునకు ప్రోత్సాహకములుగాను నున్నవని నిర్ణ

యించి యధికారు లాపుస్తకమును బ్రకటింపవలదని యాజ్ఞాపింపఁగా వారమాన నందున బ్రాడ్లాగారికిని బెసెంటుగారికిని చెఱియాఱు మాసములును కారాగృహ వాసశిక్షయు ౨౦౦పౌనులు (రు3000-0-0) ధనదండనమును విధింపఁబడెనుగాని యుపరిసభలో శిక్షతీసివేయఁబడినది. ఆపుస్తకమునంతటితో బ్రచురించుటమాని వేసి తరువాత బెసెంటుదొరసాని గారించుమించుగా నటువంటివిషయముల నేగల మఱియొకపుస్తకమును బ్రచురించిరి.

కొంతకాలమయిన పిమ్మట బెసెంటుదొరసానిగారు నాస్తికవాదమును విడిచి ౧౮౮౯వ సంవత్సరమునందు హెర్బర్టు బర్రోసుదొరగారితోఁ గలిసి దయ్యమ్ములు మొదలయిన భూతముల శక్తులను విమర్శించుపనిలోఁ బ్రవేశించిరి. ఆకాలమునందే యీమె బ్లావట్స్కీదొరసానిగారిపుస్తకములను జదివి రెండుసారు లామెదర్శనము చేసి యామె మొగమును జూచినతరువాత హాగ్సన్ దొరగారి పుస్తకము నావలఁ బాఱవైచి ౧౮౮౯వ సంవత్సరము మెయినెలలో దివ్యజ్ఞానసమాజమునఁ జేరి తుదకు నేఁడు హిందూమతమవలంబించి మహోత్సాహముతో పనిచేయుచున్నది. ఇప్పటి కిన్నిమార్పులనుబొందిన యీమెకుముందేమి మార్పులగునో యెవ్వరుచెప్పఁగలరు? సంతానవృద్ధి కాకుండుటకయి యిప్పుడీమె యోగమార్గమును కనిపెట్టినందున నే తద్విషయమయి తానదివఱకు బ్రచురించిన పుస్తకమును మరలముద్రింపకుండు టకును దాని స్వాతంత్ర్యము నెవ్వరికిని విక్రయింపకుండుటకును ౧౮౯౧వ సంవ త్సరమునందు నిశ్చయముచేసికొనెను. తానుసత్యమని నమ్మినదాని కనుగుణముగా నట్టినిర్ణయముచేసికొనుట యెంతయు శ్లాఘాపాత్రముగా నున్నది. ఈమెకడచిన డిసెంబరునెలలో మనపట్టణమునుండి చెన్నపట్టణమునకు వెళ్ళినతరువాత తాను హిందూమతము నవలంబించితినని బహిరంగముగా బ్రచురించి, అన్నాబాయి యని క్రొత్తపేరుపెట్టుకొని మొగమున కుంకుమబొట్టు ధరించెను. హిందూమతమవలం బించినను, ఈమె యిప్పటును దేవుఁడున్నాఁడని నమ్మదు; దేవతలనుమాత్రము నమ్మును. ఈమె యిప్పుడు విగ్రహారాధనము వర్ణభేదమొదలైనవి మంచివనియు, సర్వశాస్త్రములలోను హిందూశాస్త్రములు సర్వోత్కృష్టములనియు, సర్వజనుల లోను హిందువులు బుద్ధిమదగ్రగణ్యులనియు, సమస్తభాషలలోను సంస్కృత ముత్తమమైనదనియు, హిందువులకుఁగల జ్ఞానమునుబట్టి చూడఁగా పశ్చిమఖండ విద్వాంసులు వారిపాదదాస్యమునకైన పనికిరారనియు, పశ్చిమఖండవాసులు సర్వ మును హిందువులగ్రంథములలోనుండి దొంగిలించిరనియు, బోధించుచున్నది; తాను పూర్వజన్మమునందు హిందూపండితుఁడననియు ముందుజన్మమునందు మరల హిందూ దేశమున జన్మించుననియుఁగూడ చెప్పచున్నది.

సత్యరాజాపూర్వదేశయాత్రలు. (౪౪౮-పుట శేషము.)

ఇంకొక దిక్కునుండి యాపురుషులను విడిచి హిడింబియొక్కతెయు నావంకకే పరుగెత్తుకొని వచ్చుచుండెను. త్రేతాగ్నులవలె నామూఁడురూపములును నాకంటఁబడఁగానే నాకప్పుడు ముగ్గురు మృత్యుదేవతలాసన్నమయినంత భయము వేసినది. చెట్టునకెగఁబ్రాఁకుదమన్న దాని ప్రకాండము నాకౌఁగిటికొదుగదు. తొఱ్ఱలోదూఱుదమన్న నెందు వెదకినను తొఱ్ఱగానరాలేదు. ఏమిచేయుటకును దోఁచక నేను దిగ్భ్రమనొంది దిక్కులుచూచుచుండఁగా ముందుగా హిడింబి వచ్చి పొదచేరి నన్నేకాఁబోలును వెదక నారంభించెను. ఇంతలో తాటక వచ్చి పెట్టెచేరి మూఁతతెఱచి యాశ్చర్యపడనారంభించెను. అప్పుడు తాటక హిడింబిని జూచి నీవా పొదలో నేమి వెదకుచున్నావని యడిగెను. నీవు కఱ్ఱకొఱకు పోయిన తరువాత నెలుక యెంతయున్నదో చూడవలెనన్న చపలత్వముచేత పెట్టెమూఁత యిట్టె తీయఁగా నొక్క యెగురెగిరి యీవలఁబడి యెలుక యీ పొదలో దూఱినందున దానిని వెదకుచున్నానని హిడింబి యుత్తరము చెప్పెను. నేనామాట లాలించుచు నేమఱి యున్న సమయమునందు మెల్లగా వానరము నావద్దకువచ్చి నన్నుచంకఁబెట్టుకొని చెట్టుమీఁది కెగఁబ్రాఁకెను. నా దుస్స్వప్నఫలమిప్పుడు నాకుపూర్ణముగా ననుభవమునకు వచ్చినది. నాకు కలలోఁ గనఁబడిన కోఁతియే యిప్పుడు ప్రత్యక్షమయి నన్ను వృక్షాగ్రమునఁబెట్టినది. అక్కడనుండి క్రిందికి జాఱిపడితినా చట్రాతిమీఁదపడిన గాజుకాయవలె నాతల వేయి వ్రక్కలు కాకమానదు. ఏ కొమ్మనైనను గట్టిగా కౌఁగిటఁ బట్టుకోవలెనన్నను పట్టుకోనీయక యీ పాడుకోఁతి యెడమచేతితో భల్లూకపు పట్టుపట్టి నన్నొడిలోఁ బెట్టుకొని కదలనియ్యకున్నది. చెట్టుపయిని నేనిట్టి యవస్థలోనుండఁగా క్రింద హిడింబియు తాటకయు నన్ను వెదకుచు నేనున్న చెట్టుమొదటికి వచ్చిరి.

తాట—అయ్యో! చేతఁజిక్కినయెలుకను నిష్కారణముగాఁబోఁగొట్టితివిగదా!

హిడిం—నీవు కఱ్ఱనిమిత్తమయిపోయి యెంతసేపటికిని రాకపోఁగా నెంతపెద్ద యెలుకో చూడవలెనని మూఁతకొంచెము తీయఁగానే యెలుక పైకుఱికి పాఱిపోయినది.

తాట—మహాకాయుని యింటనున్న వాలఖిల్య మహర్షి నెవ్వరో యెత్తుకొని పోయినారని చెప్పుచుండఁగా వినుచు నిలుచుండుటచేత కఱ్ఱతెచ్చుటకు కొంచెమాలస్యమయినది. ఎలుక పైకిరాఁగానే తఱుముకొనిపోయి పట్టుకోలేకపోయినావా?

హిడిం—ఇంతలో మహాకాయుని భృత్యులిద్దఱిక్కడకు వచ్చియుండనియెడల దానిని నేను పోనిత్తునా? వాలఖిల్యమహర్షి రాత్రి యంతర్ధానమయినమాట చెప్పుచు వారునన్ను కొంతదూరము తమవెంటఁ గొనిపోయినారు.

తాట—ఇక్కడ కలుగులులేవు. ఎలుక యీ చెట్టుపైకి ప్రాఁకలేదుగదా?

హిడిం—ఎలుకలు చెట్లెక్కునా ?

తాట—చూచితివా చెట్టుమీఁద నెంతపెద్దవానరమున్నదో !

హిడిం—ఏదీ ? అదా ? అవునవును. దానియొడిలో నేమో యున్నట్టున్నది.

తాట—అదృశ్యుఁడయిన వాలఖిల్యునివలె కనఁబడుచున్నాఁడు. అవునవును. అతఁడే. మాకోడిపిల్ల పోయినప్పుడు ప్రశ్నయడుగఁబోయిన వాలఖిల్యుఁడితఁడే.

హిడి—ఈ వాలఖిల్యుఁడు మనకుదొరకిన బాగుండును. మనత్రిజట వాలఖిల్యుని జూడవలెనని యెన్నోసారులు నాతోఁజెప్పినది. మనమితనినిదీసికొనిపోయి యామెచేతికిచ్చి రెండుమూడు దినములు మనయింటనుంచుకొందము.

తాట—నీవన్నయాలోచన బాగున్నది. ఈ కోఁతిని బెదరించి మనమీవాలఖిల్యుని పట్టుకొంటిమా వేయిసువర్ణములు సంపాదించి మనము ధనికురాండ్రము కావచ్చును. మహాకాయుఁడెంత సొమ్మిచ్చియైన నీతనిని వదల్చుకొని పోకపోఁడు.

హిడి—అట్లయిన మనమీవాలఖిల్యుని పట్టుకొందము. నీవుచెట్టెక్కఁగలవా?

తాట—ఎలుకనుబట్టుకొనుటకయి దుమికెడు పిల్లివలె నేనీచెట్టుమీఁదికొక్క గంతువేసి వాలఖిల్యుని బట్టుకొనెదను. నీవీకఱ్ఱ చేతఁబట్టుకొని క్రోఁతి క్రిందికుఱికి పాఱిపోకుండ జాగరూకతతో కాచి చూచుచుండుము.

ఆమాటలు వినునప్పుడు నాఁబ్రతుకు ముందఱికివచ్చిన గోయియు వెనుకకుఁ ోయిన నూయియు వలెనుండెను. ఈ ముగ్గురిలో నెవ్వరిచేతిలోఁబడినను నాకు ాణసంశయస్థితియే సంభవించును. ఆ ముగ్గురను త్రేతాగ్నులనుగా నేనిదివఱకే పోల్చియున్నానుగదా ! నన్నుఁగొనిపోయి దక్షిణస్వీకరించి విడువఁదలఁచినందున తాటకను దక్షిణాగ్నియనవచ్చును. నన్నుఁగొనిపోయి తనచెలికత్తె కర్పించి నన్ను గృహపతినిగాఁజేయఁ దలఁచినందున హిడింబిని గార్హపత్యాగ్ని యనవచ్చును. నానోటిలోనేదో క్రుక్కియో తోఁక నామెడకుఁ జుట్టఁబెట్టియో హోమమును నిమిత్తమై బ్రాహ్మణులు పశువును బట్టినట్టుగా నూపిరివెడలనియ్యక నాప్రాణములు గొనఁదలఁచి ందున మర్కటము నాహవనీయాగ్నియని చెప్పవచ్చును. ఈమూడగ్నులలో నాకప్పుడు క్షిణాగ్నిమేలుగ తోఁచినందున నాయజమానుఁడైన మహాకాయునివద్దఁజేరి సుఖింప చ్చునన్న యాశచేత నేను తాటకచేతిలోఁ జిక్కఁదలఁచుకొని వానరముయొక్క ుడిలోనుండి దుమికి యారాక్షసిని కౌఁగిలించుకొనుటకయి చేతులుచాచుకొని ంసిద్ధుఁడనయి కూరుచుండియుంటిని. తానొకటి తలఁచిన దైవమొకటి తలఁచును ా ! తాటకవృక్ష మారోహించుట చూచి యాదుష్టవానరము నన్నువిడిచి ఱిపోక తనతోఁకను నేనుమొదట నను కొన్నట్టుగా నామెడకుఁగాక నాపొట్టకు

చుట్టఁబెట్టి నన్నుతనవీపుమీఁద నదిమిపెట్టి యాచెట్టుమీఁదినుండి మఱియొకచెట్టుమీఁదికి దుమికెను.' అంతట తాటక చెట్టుదిగివచ్చి హిడింబితో నేమో యాలోచించి వానరమును రాళ్ళతో విసరనారంభించెను. దానికిసహాయురాలయి హిడింబియు మామీఁదశిలలు రువ్వసాగెను. ఆశిలాయుద్ధమునకు తాళఁజాలక వానరరాజు చెట్టుమీఁదినుండి యుఱికి నన్నువీపుమీఁదవేసికొని పాఱిపోవఁజొచ్చెను. వెనుకనుండి యఱచుచు నారాక్షసాంగన లిరువురును మమ్ముతఱుముకొనివచ్చిరి. ఇట్లుకొంత దూరము పరుగెత్తునప్పటికి వెనుకఁజెప్పిన మహాకాయునిభృత్యులిద్దఱును బ్రక్కదారిని వచ్చి వారినిగలిసికొని యేలపరుగెత్తుచున్నారని యడిగిరి. ఆ చెడుకోఁతివాలఖిల్యుని నెత్తుకొని పాఱిపోవుచుండఁగా విడిపించుటకయి పరుగెత్తుచున్నామని వారుత్తరము చెప్పిరి. ఇట్లునలుగురును నొక్కచోటఁ జేరునప్పటికి పూర్వము నన్ను మండోదరి యప్పుడప్పుడు తీసికొని వచ్చెడి యుద్యానవనముకడకు మేమువచ్చితిమి. అంతటనలుగురును గలిసి తన్నవెంటఁబడ మర్కటరాజుమాత్రమును భయపడక నన్నువిడువక యక్కడనుండి యొక్కయంగవేసి యెగిరి సువేలాద్రిమీఁదికి దుమికెను. ఆ వానరుఁడు గంతువేసినస్థలమునకు సువేలాద్రి నాలుగు యోజనముల దూరములోనున్నదని నేనింతకుముందే మండోదరివలన నెఱిఁగియున్నాను. మర్కటమునన్ను వెన్నునఁబెట్టుకొని కుప్పించి యుఱికఁబోయినప్పుడు దైవమాయచేత నాకొక్కయూపులింత వచ్చినది. పూర్వాచారపరాయణుఁడనగుటచేత పెద్దలయాచారమును మీఱరాదని నేనప్పుడు కొండంత యాపదలోనున్నను నాయూపులింత పోవుటఱకును చిటికలు వేయుచుంటిని. ఆ కోఁతితో నేను సువేలాద్రి శిఖరమున వాలునప్పటికి లెక్కవేయఁగా నాచిటికలు సరిగా పదియైనవి. ఆలెక్కనుబట్టి పదిచిటికలకాలములో వానరము నాలుగు యోజనములదూరము దుముకునని నేను తెలిసికొంటిని. అప్పుడు నేను ముందువంకఁ జూచునప్పటికి నాయెదుట లవణసముద్రము మేఘమండలమునంటు తరంగములతోను మేఘనాదములతో వియ్యమందుసంతతధ్వనితోను భయంకరముగాఁ గానఁబడెను. వానరమింక ముందువంకకు పాఱిపోవుటకవకాశము లేనందున నలుగురునువచ్చి చుట్టవేసి నన్నుదక్కించుకొని మహాకాయున కియ్యవచ్చునని నాలో నేను సంతోషపడుచుంటిని. ఇట్లు నేను మనోరథసామ్రాజ్యానందము నొందుచుండఁగా నే వానరముకుప్పించి ముందువంక కుఱుకుట కుద్యుక్తమయి యున్నట్టుకనఁబడెను. అందుచేత నే నీసారి యెంతదూరము దుముకునో చూడవలెనన్న యుత్సాహముచేత ముందు సముద్రమున్నమాటమఱచిపోయి చిటికలువేయుటకు మొదలుపెట్టితిని. ఇన్నూటయేఁబది చిటికలు లెక్కపెట్టునప్పటికి వానరమునన్నుఁగొని సముద్రమున కావలియొడ్డుననున్న

మొకవిశాలమయిన యిసుకతిప్పలో వాలినది. అప్పుడు నేనుగణితశాస్త్రప్రకారముగా లెక్కవేసి యిన్నూటయేఁబదింటిని పదింటిచేత భాగింపఁగా వచ్చినలబ్ధమిరువదియైదు కాఁగా, పదిఘటికలకాలములో దుముకఁగలదూరము నాలుగుయోజనములగుటచేత నిరువదియైదును నాలుగుచేతగుణించి సముద్రముయొక్క వెడల్పు సరిగా నూఱుయోజనములని తెలిసికొని నేనత్యాశ్చర్యపడితిని. ఆహా! మనపూర్వుల సామర్థ్యము నేమని శ్లాఘింపను. వారునిజముగా సర్వజ్ఞులేసుండీ. అణుమాత్రమయినను హెచ్చుతగ్గులు లేక 'నూఱుయోజనములని రామాయణములోఁ జెప్పినదానికిని నేను కన్నులారకొలిచి లెక్కవేసినదానికిని సరిగాసరిపోయినది. లంకకును మనదేశమునకును నడుమనున్న సముద్రమిదియేకదా? నేను సముద్రమును దాఁటునప్పుడు శ్రీరాములవారు కట్టిన వారావధిని స్పష్టముగాఁజూచినాను. మనుష్యులు లంకకుఁబోవకుండుటకయి మరలి వచ్చునప్పుడు శ్రీరాములవారు కట్టనునడుమనడుమ తెగఁగొట్టిన సందులును నాకంటికి కరతలామలకముగాఁ గనఁబడినవి. మనపూర్వులను గుఱించి యాలోచించుచు నేను కొంచెమేమఱియుండఁగా వానరమునన్ను వెన్నుమీఁదినుండి తోఁకతో పైకెత్తి మఱి యొక్కదుముకు దుమికినది. ఈసారినేను వీపుమీఁదనానుకొని దృఢముగానుండక వాలమునవ్రేలుచు భయభ్రాంతుఁడనయి యుండుటచేత ఘటికలువేసి దూరమునుకనుఁగొనలేకపోయినాను. నేనిట్లు దిగ్భ్రమనొందియుండఁగానే యావానరము నన్ను నట్టడవిలో విడిచి యదృశ్యమయినది. అప్పటికి సూర్యగతినిబట్టి నాలుగయిదు గడియల ప్రొద్దెక్కినట్టుతోఁచినది. కన్నులువిచ్చిచూడఁగా నక్కడిచెట్లు మొదలయినవి లంకలోనివానివలె నత్యున్నతములుగాక మనదేశములోని సామాన్యవస్తుజాలమువలెనే యున్నవి. ఆవానరముయొక్క వీపునానుకొని సముద్రమును దాఁటునప్పుడు నాకు తోఁచలేదుగాని నన్నిక్కడకుఁగొనివచ్చి విడిచిన యామహానుభావుఁ డెవ్వఁడాయన్న యాలోచన నామనస్సునకిప్పుడు కలిగినది. అతఁడువాయుపుత్రుఁడైనహనుమంతుఁడయి నందుకుసందేహములేదు. అతఁడుహనుమంతుఁడే కాకపోయినచో శతయోజనవాయామమయిన సముద్రము నొక్కయంగనుదాఁటుటకు మఱియొక్కనికిసాధ్యమగునా? కాదు. మనపెద్దలుచెప్పినట్లుగానతఁడు రావణాసురుని కాష్ఠమాఱిపోకుండునట్లుగా ప్రతిదినమును తాను దంతధావనము చేసికొన్న పుడకలనందువేయుటకయి పోవుచుండును గాన నేఁటియుదయమున నన్నుఁజూచి జాలిదలఁచి పాదలేపములేని నేనురాక్షసులదేశమునుండి రాలేనని యిక్కడతెచ్చి విడిచినాఁడు. నేనీయడవిలోని ఘాతుకమృగముల వాతఁబడకబ్రతికి యిచ్చటివారి యండఁజేరఁ గలిగినపక్షమున, రెండుమూడు మాసములలో వారిభాషనేర్చుకొని తరువాత నాకథను మీకుమహాత్ములచేతఁ బంపెదను.

కం-వీరేశలింగము.

పండితరాజశతకము, తృతీయము. (౪౧౬-పుట శేషము.)

శా॥ క్షీరాంభోనిధి తండ్రి, సోదరులు లక్ష్మీపారిజాతాదు, లా।
ధారంబీశు శిరంబు; బింబము సుధాధారంబు; సర్వార్తి సం।
హారంబేనికివృత్తి; తోఁచఁగనె యాచంద్రుండు, సంకోచమా।
నీరేజంబున కృత్యమే; యదుపతిన్నిందింపఁగా, నొప్పునే॥౧౬॥

మ॥ భ్రమరా? యన్న? చరిత్ర విచ్చలవిడిన్, బాడాడుచున్నోరఁటన్;।
గుముదాంచద్వన వీథులన్వెదకి, చేకొమ్మా మరందమ్ము చై।
త్రమునారంభము నందెసంగ మకరంద ప్రౌఢ పూరమ్ము, చూ।
తము నీకుంబచరించు విందుమఱి పొందంగాదు నీకెందునేన్॥౧౭॥

మ॥ జతముకాఁల్లి? మధూళి తేఁగడప భూజంబందు నిందాని, తు।
ష్టత మానందగు; మోసపుచ్చి పరమాసన్నాన్య పుష్టంబు, మ।
స్తతలంబెక్కఁగనిచ్చి, యట్టి మకరందంబిచ్చె మాకంద; మి।
ద్ది తదీయంబు వివేకలోపము; గుణాధిక్యంబు నీకున్నదే॥౧౮॥

కం॥ మించంగొలిప్పియు జలజము, । లెంచెను దరికొడిసె పూల నింపుగఁదిరుగన్;।
జంచలత నీకు జన్మ । దంచిత; మెటు చంచరీక త్యజియింపనగున్॥౧౯॥

కం॥ త్రాగితివి తేనె; గాతిరి । వేగించితివిం; ద, దంత భృంగ మఱచి తో।
వేగఁ; గానఁగనవు మం । చాగతమై జగియుడంపనంభోరుహిణిన్॥౨౦॥

కం॥ పూలగురివెంద తేనియ । జాలెల్లెడ లందునుడిగె; జల్లునదలముల్ ।
రాలెన్నేలను; విడువ; వ । దేలా యిప్పుడునుదీని నిందవురయళీ॥౨౧॥

శా॥ ఇంతుంజేరెను, దేర, మారుతము వల్పెంతేని దౌనుండి, యిం।
పొందన్నాసిక తేఁటి మూరుకొని, తీపొప్పారు తేనెన్గమిన్,।
బెందుంగా వృత మారదేశమును దే నెన్నాళ్ళవుట, ల్ఛందనం।
బందున్భ్రస్పను త్రాఁచుచంపమి య సామ్యంబైన లాభంబగున్॥౨౨॥

చం॥ తిరుగు లవంగవల్లుల, మదింజవిగొన్మనవాంబుజాతమా।
ద్విఁ; రసముగొంతుదాఁక గురివెందలనాను; మదేమిగేదఁగిన్।
జొరఁబడితింపఁ బెన్బాడులు సోదర? చూడ్కులునొంచు; గేళులన్।
గఱకఱగోయుఱంపముల కైవడిదట్టపుఁ గంటకావళుల్॥౨౩॥

ఆ॥గీ॥ నవ లవంగలతను గవుఁగిలింపద; గార । వింపదు, కలరుతుల వృక్షములను;।
పాడెనపుడ యేదొ పాటకేరొక్కటి । చూతముకుళములను జూచి తేఁటి॥౨౪

కం॥ కనుగొనవే, జేజేయొడ । యని దెసమొగమందుఁ జంద్రుఁడదిగో తోఁచున్;
వనజినిని క్రించెన; యిఁక । నోనరుపకు వృథా శ్రమమ్మునో? యళియింకన్

క॥ కుందముకుళమ్ములేయని, । యొందీవేగించినాఁడ వెన్నొదినముల్; ।
గంధముడిందఁగ, నాయర । విందినిని, మిళింద? నీవు ప్రియ మొందవుగా॥౭౬

క॥ వెన్నెలవెలయఁ గోలుతు తోఁగ। కన్నియ; వేవెలుఁగు వాఁడువఁగా, విరిరేకుల్।
చెన్నొందెడు నరవిందము । నన్నెలకొనవలతు, నేర్పు ననో హేలాభ్రమరా॥౭౭

మ॥ ఇవియే చ్ఛేదడమైన నీడలు, సమస్తేద్యమ్ము లుద్యత్సుమో ।
ద్భవములు వాసన, లొప్పునన్నగల పత్రంబుల్, సుమందోచ్చల ।
చ్ఛిన్నగంధాన్విత శీతవాతము, సరస్తీరంబునం జేరు వా ।
రి వగన్ మానుపలేవె; తానము వృథాకృత్యంబు పాంథాళికిన్॥౭౮॥

మ॥ కమలా? తల్కను నెల్లవెల్గుల నిశాకాంతుఁడు గావించెడున్ ।
గుణుదామోదమె; యంచు ఖేదపడెదో కోకా; మానుమీ; తాదృశో ।
త్తమకారుణ్య పదంబు గామికి నిమిత్తంబయ్యె నీపూర్వజ ।
న్మమునం జేసిన సుకృతంపు ఫలమందన్వేళ; యంచెంచెదన్॥౭౯॥

మ॥ జననంబందితి మానసంబున సరోజా?; నీవు గందంబు గ ।
మ్మనఁ జేయున్ నెసలెల్ల; వేవెలుఁగు నీకాప్తుండు; నీ, వచ్చముల్ ।
గొనము; ల్విన్నను మంచుకారువలి గాడ్పుల్ మాపు; నీలోకమం।
దు నదృష్టంబున నాఫలం బెత్తఱు, చందన్ద్విష్టజం బల్పమే॥౮౦

క॥ నవవెందాకను నిన్నే । తోవలుఁ బవల్బ్రయు వానిద్యుతు లెందాకం ।
దవులుం; గ్రొందే నెలసిరి । మిత్రులు; శుండమ్మి? తన్నుమీయందాకన్॥౮౧

క॥ రుచియతి రుచిరము; తద్దయు । శుచి; నిన్దలఁదాల్చె శివుఁడె; సొంపెల్లరకుం।
పు, చలువు; మోమిదెముడిఁచెద। వు, చలివెలుఁగుఁ జూచి, హేతువునలిని, యేదో॥

మ॥ ప్రమదంబారఁగ సంచరింతునలినీ పత్రంబునం; జూఁడ్లు దిం ।
డు; మరాళాధిప! గ్రైవనేమొ నలినిన్ దూషింతు వెల్లప్పు; డీ ।
భ్రమరంబుల్సము పాగతంబులగుచు న్భాగ్యంబునం, దేనె, ద్రా ।
వి, మహోల్లాసముఁ జెందఁజూచి, తగునే ద్వేషంబు పాల్గాఁ గృతీ॥౮౩॥

మ॥ నెఱఁకల్లోంపదు జింకతాలు పరికిన్నెయ్యంబు లేకున్కి, క్ర ।
చ్ఛఱవంద న్మృగశాబపుష్పలిహము ల్సామీప్యముం జెందమిన్; ।
వఱఁ న్దియ్యము, తేఁటిఝంకృతి మిషన్మాటాడుచు, న్జేసి, యిం ।
క ఱనన్మాసము కల్పచెల్వ, మదిప్రవయ్య స్వీసెఁగా దంబమా॥౮౪॥

మ॥ జననంబొందితి మీవునేను నొకయచ్చంబౌ తటాకంబునన్ ।
జని యెన్దోడన కొన్నినాళ్ళు మనకన్నా? యందె; సారంగలో ।

చన కర్ణాభరణాస్పదం బమరెనజ్ఞా? నీకు; నేనాఁచు నీ ।
టనుబోర్లాడుదు నెడ్డెపోల్తు లసలంటం ద్రాక్షఁబల్కుక్కపై॥౮౬॥
తే॥గీ॥ జమిలిమొక్కాలి గోవాఁడుసంచరించి। కానన,మితండుకడసంజఁగమలవల్లి।
నిలిపెనీయందెయెదనీవునెరపకున్నఁ। బరువుమధుపములకుదిక్కుపరముగలదె
మ॥ వలపుల్దిక్కుల ముంచుఁ; బెంచెదు ద్విరేఫశ్రేణి, నైన, న్లవం ।
గలతా? గప్పఁజెలందినూలు, రజతుల్లద్వందగున్గొన్ని; యీ, ।
పొలలిందందును ముంపవచ్చివగు కంపుల్బెట్టుగాఁ గొట్టు జె ।
స్థలటీడంతట లేదుమాలకరి; నీసాధ్గుణ్య మేఁడెన్నెడిక్॥౮౭॥
మ॥ కలదే? నెమ్మికిఁ బోలెఁబించియును; పల్కంజాలు నేచిల్కలా; ।
గలహంసంబటు మల్లెమేనె; సౌరమింపౌనేకడుక్ గోరక ।
ట్టులు; లేఁగోయిలయంచలట్టు సుధబొట్టుల్చిల్కునే పీనులక్; ।
గలదే; ముంచిలి, హైశిపంజరమునంగాకిం; గొనంబెంచితే॥౮౮॥
మ॥ పనియేమహా? మలయాద్రిఁగాకిగమి, గూబ ల్పావురా,ల్గోళ్ళటం।
చునుబల్లాతిపులుఛ్రులుంటు; నాకఁదుంచున్నిమ్మి ప్రక్కన్రవం।
బొనరింపం, బెనుత్రాఁచుకట్లువిడ, నూహించాసర్వ లోకాభిరం।
దనధన్యంబగు చందనంబుతగు నానందంబుశంగొల్వఁగన్॥౮౯॥
మ॥ నడుగాన, న్వొఱపెంపరేఁగులును బెన్నాగు; ల్సారం, గొంకియుం ।
ల్లొడలింజీర, నెలుద్దిగ, న్జిరుగనయ్యో పుట్టము, ల్గప్టముం ।
బడిపేరాఁకటఁజేరెఁ దన్నుఫలముల్వొ)పించు చెట్టుంచుఁ, గా ।
న్పడెనాహా, తుదకున్మసిండి, విసపుంబండ్లెందు నిండారగన్॥౯౦॥
మ॥ మదవత్కుంజర కుంభభేదినఖ సంభావ్యంబు పంచాస్యమం ।
త్యదశన్ దుర్విధి, నద్రికందరము భిల్లావాసముం జెందుఁగా ।
త; దురాపంబిది; నక్కభీతి, నిడి, గోతంబెంపఁ గా, నప్డు గ్రు।
ద్ధు, దగన్వచ్చిన వేఁపికూనలును బిల్చుంబోరి కింగోరికన్॥౯౧॥
కం॥ కడపునవుడైనఁ దుమ్మెద ।
పడుచీఁతడు రేలు నీదు ప్రక్కను నెుల్లా ?,।
రొడఁబాయుటఁ బద్మిని, నగు ।
పడరాని బెడందరొడఁ దఁబాయఁడుసమ్మీ॥౯౨॥
మ॥ పొడుగున్బిద్దనటంచు, బూరుగు? మదంబున్మాను సిస్సార; రొ ।
ప్పుడునీగుజ్జెల మావిచెట్టు సుగుణంబుల్గా; వానిక్క; మే ।

యడవి న్దీనికె యన్యప్రపుష్టములు పాదాతౌఘ; ముద్యద్యశం।
బడరంభాడెడునెందుఁ దుమ్మెదలు మధ్వాస్వాద మత్తజ్ఞతన్ ॥౯౩॥

మ॥ చిగురేమావి దొఁగర్తసంగి, ప్రణయశ్రీ నిర్భరస్వాంతతన్ ।
మిగుల, న్గోయిల కోడెకాఁడు యశమున్జిత్రించు దిగ్భిత్తులన్ ; ।
దగుతేనెల్ల దుద్రావి, తుమ్మెదలు నాదంబందెకావించు; మ ।
ర్తగతంబుల్సద సద్ద్విజన్ముల చరిత్రంబుల్కథా దూరముల్ ॥౯౪॥

మ॥ కడు, గాటంబరు వర్తనంబుతలపంగానేల; సంస్పర్శమె ।
క్కడిది; మాటాడుట లేద; యించుకయు వీక్షాపాత్ర మింగావ; నే ।
నుడువంజాల, రసాల? నీగుణత తిందుప్రాప్తిప నాబోట్లకున్ ।
నడలంజేయును బాటసారుల యలంతల్సారె, దూరస్థమున్ ॥౯౫॥

కం॥ అలసి నిమురించుమార్గ ।
స్థుల, చేచివ్రులబనెవండో సుజనుఁడు పెట్టున్ ।
ఫలదానవ్యసనైకకు ।
శలఫలితరసాల ఫలవిసరము వినీతిన్ ॥౯౬॥

కం॥ ఎడఁద నలరించు నలరుల ।
నిడవుతరువులేవి పృథివి నిమ్మగువేళన్; ।
నుడువు; మశోకమునకుఁ జే ।
సైడు దోహద, మేదియైనఁ బెట్టు, వడయునే ॥౯౭॥

కం॥ విరిమొగడలగుమి మొరయు పొ ।
గరుఁ బోఁటులసిరినశోక గరువపడెదొ; వం ।
కరబోమల కొమల దోహద ।
చరణప్రహారణములిపుడు స్మరియింపవొకో ॥౯౮॥

మ॥ మరుభూమీజబిడౌజ? నీవొకఁడవే మన్నొక్కపేరయేళ్ళ; సం ।
దరశాఖాశత దృశ్యపుష్ప ఫల విస్తారస్ఫురద్వల్లికో ।
త్కరమై; రొప్పుడుడయ్యు పాన్థతతికి న్దర్మాత్మసత్వాధ్యు, నిన్ ।
బరివర్జించి యిఁకెవ్వఁడీజగతి, సర్వంబున్సమర్థించెడున్ ॥౯౯॥

శా॥ తూలంగొట్టఁగనెండ, చేరుదురుపాన్థులోన్సలుచు, న్సన్నదీ ।
కూలక్షోణిజ మూలమూం; బనియిదాక్రొండేయగు న్వారికిన్;।
దేలంజేయుటతావి, ప్రోపుత అచౌనీకన్, గడున్నందమా ।
గాలిన్నీచటలోను గాఁగల వి, వృత్తశ్రేణి కృత్యంబులో ॥౧౦౦॥

480 (సశేషము.) ఆకుండి-వ్యాసమూర్తి శాస్త్రి.

రామాభ్యుదయము. (౪౯౬-పుట శేషము.)

వ. ఇట్టి పుత్త్రసంతానంబుగాంచి తిరుమలరాజు రాజిలుఁ దదవరజుండును.

మ. తన దుర్వారతరప్రతాప శిఖిచేతంబుట్టు వీరాహితా
వనిరాట్పట్టణ భస్మపాళిగొని తేవన్ వన్నెగావించునా
ర నిజశ్రీకర కీర్తిదర్పణము శ్రీరంగక్షమానాథనం
దనరత్నంబగు వేంకటాద్రి జయపత్త్రాదర్శనార్థంబనన్.

క. ఆవేంకటాద్రివిభునకు । గ్రావాధిపధైర్యనిధికిఁ గలిగిరి రంగ
క్ష్మావరమణియును దురిత త । మోవిభుఁడగు రామరాజు మొదలగు తనయుల్.

వ. అంత.

సీ. అరిపురంధ్రీ మందహాసచంద్రిక కినచ్ఛాయయెవ్వాని తేజఃప్రశస్తి
నవజయశ్రీనటీ నటనలీలకు నీలమణియష్టియెవ్వాని మహితహేతి
యహితవీరప్రతాపారుణాస్తమయసూచకతమంబెవ్వాని సైన్యరజము
దిగ్వధూకుంతల దేశంబులకు ముత్తియపు సేసలెవ్వానివిపులకీర్తు
లతఁడులోభినృపాలవేశ్యాభుజంగుఁ । డతులకారుణ్యరసపూరితాంతరంగుఁ
డంగనామోహనాంగుఁడుదగ్రరుచిప । తంగుఁడవ్వేంకటాద్రీంద్రు రంగవిభుఁడు.

క. రంగావనీశ్వరుండుచు । రంగారోహణపటుత్వ రవిసూనుఁడుసా
రంగాక్షీమదనుఁడు చతు । రంగాధిక రాజ్యలక్షణాఢ్యుండలరున్.

వ. ఏతాదృశతనూజరత్నంబులంగాంచి వేంకటాద్రి రాజన్యుండు మించునంత.

క. ఆ రామరాజుతిరుమల । శౌరియు శ్రీవేంకటాద్రిజనపతిముగురున్
గారాపుందోఁబుట్టువు । లై రాజిలసాధ్వియోబమాంబదనర్చున్.

మ. ప్రభురత్నంబగు తిమ్మభూవిభుతపః ప్రారబ్ధపుణ్యోదయం
బభిరామాకృతినొందె నాకో యనఁగా నాయోబమాంబాననా
శుభగర్భాబ్ధి జనించి రానరసరాజున్ జగ్గభూభర్త కౌ
స్తుభచింతామణులుంబలెన్ సహజతేజో దానధౌరేయులై.

చ. ఇరవుగ వేంకటాద్రిమనుజేంద్రు భుజంబులప్రాపుదాపునన్
నరసవసుంధరావలయనాథుఁడు జగ్గనృపాలచంద్రుఁడున్
హరికిరుఁగేలుఁదామరలయందును జక్రము పాంచజన్యమున్
దొరయుగతిం బ్రతాపపరమర్జయకీర్తులు గాంచిరున్నతిన్.

వ. అందనుజుండగు జగ్గధాత్రీకళత్రుని చరిత్రం బెట్టిదనిన.

ఉ. గుబ్బలితేనెఁ దాలిమినగు స్నిజభూరిభూతిసంపదన్
గిబ్బవయూళిజోడు నడఁతించు మురాంతకునంతవాఁడెపో

నిబ్బరపుంగృపన్మతి ఫణిప్రభుగొల్వఁగ నొప్పుబాపురే
గొబ్బురిజగ్గభూపతి యకుంఠపరాక్రమ శక్రజుండిలన్.

మ. నిజధాటీతురగీఖురాంకితములై నిత్యంబు నెవ్వాని ది
గ్విజయక్రీడ భయప్రసుతారులకెఱింగించుం గులక్ష్మాధర
ప్రజముల్ సాక్షులుపోలె నట్టిరణదుర్వారప్రతాపాధికుం
డు జగత్పూజ్యుఁడు జగ్గరాజుకృతపుణ్యుం డెన్న సామాన్యుఁడే.

ఉ. జగ్గనృపాలశేఖరుఁడు శాత్రవజైత్రచరిత్రుఁ డుల్లస
ద్వాగ్గరిమాభిభూత ఫణివల్లభుఁ డాత్మపటుప్రభాజిత
ప్రాగ్గిరికూటభాగ హిమభానుఁడు భూసుర పోషణైకస
మ్యగ్గుణశాలి బంధు భరణాభరణుండు దగున్నుతింపఁగన్.

చ. సమరకిరీటి జగ్గనృపచంద్రుఁడు సాంద్రతరప్రభావమం
జిమఁదగు నోరుగంటినరసింగనృపాలవరేణ్యుపుత్రినో
బమను వరించి యందుఁగులపావనులన్ గిరియప్పఁబాపభూ
రమణునికిన్ గాంచెఁబుత్రుల నిరంతరకీర్తిరమాకళత్రులన్.

చ. తరుణతనూవిలాస సముదగ్రకళా పరిభూతశంబరా
సురహరుఁ డర్థిరక్షణ యశోధనపుంగవుఁ డష్టదిగ్ధరా
వరపటలీభయంకరుఁ డవారితశౌర్యుఁడు ధైర్యశాలి గొ
బ్బురిగిరియప్పరాజతనిఁబోలనృపాలురు గల్గనేర్తురే.

క. సరియప్పతిగంభీరత । హరియప్పతియుతుల కరుణ నతిధృతిదివిష
ద్గిరియప్పావనిశూరత । గిరియప్పావనిపుఁడలరుఁగీర్తిస్ఫూర్తిన్.

క. ధరబాపిరాజురిపుభీ । కరమూర్తిలసత్కృపాపగా భర్త కవీ
శ్వరదైన్యపాపసంహర । నిరుపమదాతృత్వశాలి నృపమాత్రుండే.

వ. ఆజ్జగ్గరాజాగ్రజుండును గృతినాయకుండును నోబమాంబాగర్భశుక్తిముక్తాఫలంబును
దిమ్మరాజతపఃఫలంబును నగు గొబ్బూరినారసింహరాజసింహుని ప్రభావం బెట్టిదనిన.

మ. దయకుం గందువ దానకేలి కిరవంతశ్శుద్ధికిన్ జన్మభూ
మి యుదారత్వమురచ్చపట్టు జయలక్ష్మీలీలకుం జట్టుఁగొ
మ్మయవిస్ఫూర్తికి నాస్పదం బఖిలవిద్యా తారతమ్యజ్ఞతా
శ్రయమీగొబ్బురినారసింహ మనుజేంద్రస్వామి సామాన్యుఁడే.

ఉ. కోనెటితిమ్మభూవిభునికూఁతురురంగమఁబుణ్యగొబ్బురీ
శ్రీనరసింహుఁడాహరిసిరింబలెఁ బ్రేమవరించికాంచెస

త్నులఁ జెద్దతిమ్మవిభుశూరమణిం జినతిమ్మరాజు సం
ధానిధిఁ గృష్ణు ధీరరఘునాథునిఁ జాపనృపాలు రంగసన్.

సీ. అప్రతీపప్రతాపాటోప నైపుణీ దిననాయకుఁడు పెదతిమ్మవిభుఁడు
వైరివీరవిహారదూరకృద్ధుర్వారధీరతానిధి చిన్నతిమ్మఘనుఁడు
విష్ణుపాదాబ్జవర్ధిష్ణుభక్తివ్యక్తిజిష్ణుకుమారుఁడు కృష్ణశౌరి
శరణాగత హితార్థిభరణాదరణకరుణాసనాథుఁడు రఘునాథనృపుఁడు
రూపనిర్జిత రతిరాజు పాపరాజు । రత్నసానుస్థిరాకృతి రంగనృపతి
మనిర్గోబ్బారినరసేంద్రుననుఁగుఁదనయు । లతిపవిత్రతధరణి వేదాంగసరణి.

చ. పలుకుశిలాక్షరంబు నయపాలనరూపము లానిరూపముల్
నిలువుదయోమయంబు మహనీయములానధకల్తలంపఁగాఁ
దలఁపుము రారినిర్మలపదప్రవణంబితరుల్సమానులే
యలనరసక్షితీంద్ర తనయాగ్రణికిన్ బెదతిమ్మశౌరికిన్.

ఉ. ఆ పెదతిమ్మభూవరకులాగ్రణి కందనవోలిభర్త సం
తాపితశాత్రవుండు తనతమ్ముఁడు ధర్మయుతుండు కొండవీ
టీపురవర్గ రక్షణపటిష్ఠమతిం జినతిమ్మశౌరి యా
జ్ఞాపరిపాలన ప్రథిమసంధిలరాజ్యముచేయరంజిలున్.

ఉ. మూపు వసుంధరాభరణముద్రకుఁ బ్రాపు సిరుల్గడించఁగా
నోపు మెఱుంగుఁజూపు వినయోదయమాధురిగుల్కుఁబల్కుల
క్ష్మీపరిణామవైఖరికి మేలగు నవ్వుల నోమహోధరి
శ్రీపతులెవ్వరీడు జగతిం జినతిమ్మనృపాలశౌరికిన్.

సీ. ఘోటీపరంపరా ధాటీపలాయిత వైరివర్గమునకు వనదమగుచుఁ
గదనరంగంబున నెదిరించుపగతురసతుల కన్నులకును జలదమగుచు
శరణాగతాహిత ధరణీతలాధీశవరులకు నిత్యజీవనదమగుచు
హతులకుముక్తి కన్యాదానమిచ్చుచో నలరిధారాధరంబగుచుమించు
బహువిధఘనాకృతులుచూపి రహివహించు । శాత్రవలలాటపట్టికాంచత్కురంగ
నాభికలితాంఘ్రినరసభూనాథుపట్టి । చిన్నతిమ్మనృపాలుకాక్షేయకంబు.

సీ. చోటీతనుస్నిగ్ధపాటీరచర్చాచుచర్చికాహారణప్రశస్తినలరి
కోసలీపేశలసహలీలాసముల్లాసాసనయజయశ్లాఘమెఱసి
యాంధ్రీవినీలనీరంధ్రీభవత్కేశపాశ ప్రసవకాంతిఁబరిభవించి
చోళీపయోధరపాళి మనోహరహారప్రభాస్ఫూర్తినపహరించి

పరఁగెఁ జెలువొంది గొబ్బూరి నరసరాజు । కృతతపఃఫలరూపమై యతిశయిల్లు
కృష్ణపాదాబ్జభజనరోచిష్ణుమూర్తి । కృష్ణవిభుఁడా ప్రతాపవర్ధిష్ణుకీర్తి.

ఉ. ఆదరమొప్ప నిత్యమహిమాఢ్యతఁ జత్రము పంపుచేయ స
త్త్వోదితహర్ష కేళివిజయోత్సుకబుద్ధిఁ జెలంగుచుం బుధా
హ్లాదకరప్రసన్నహృదయాంబుజుఁడై పొగడొందు సంతత
శ్రీదళుకొత్తుగొబ్బురి నృసింహుని కృష్ణుఁడు కృష్ణుఁడే కదా.

చ. నగసనృపాల చంద్రరఘునాథుఁడు తా రఘునాథుఁడే యగున్
భరతశుభాగమోత్సుకత బంధురభూత నయాదరంబునం
దరుదొనరించు నీలలలితాంగదశోభితబాహువిక్రమ
స్ఫురణను మిత్రవంశపరిపోషణశక్తిని సామ్యమొందుటన్

ఉ. కోపము చూపినం బగరకుం దలచూపఁగ రాదు సుప్రసా
దోపగతిం గనుంగొనిన నొందు సిరుల్శరణార్థికోటికిన్
గోపము సంప్రసాదమున కుంఠితముల్ నృపులీడువత్తురే
పాపనృపాలచంద్రునకుఁ బాపఁడ దూరునికిం గళాధృతిన్.

క. ఆ పన్నగనాథుఁడు మతి । నాపన్నగణాదరమున హరికిం బ్రతినై
పాపన్నగపతిధృతి యా । పాపన్నగరిష్ఠకీర్తిఁ బ్రబలున్ జగతిన్.

ఉ. రంగనవద్యమై సుధ తెఱంగన శోభిలి దిఙ్నాలంకుచే
రంగనదింకు దీప్తి నెనరంగనకోదరుకంబుకంఠిదూ
ఱంగన నంగుజాతిపగరం గనలంగమకించి తీవిమీ
అంగనటించు గొబ్బురిపురప్రభు రంగనకీర్తి రంజిలున్.

క. ఇట్టి కుమారులఁ గని చే । పట్టె జయేందిర నృసింహపార్థివుఁ డాని
స్పట్టించె వైరిశిరములు । ఘోట్టాణకఠోరఘోరఖురపుటపటలిన్.

మ. తన చేయించు ననంతయాగముల చేతం దేవతల్ తృప్తులై
వనజాతాహితుప్రోవఁ బోవమిఁ గృశత్వం బేదియా రాజన
ర్థన మొందంగని దానవార్థి యభివృద్ధంబై నిజాక్షీణదా
సనిధానాంబువగున్ వితీర్ణిఁ దగు నెన్న న్నారసింహాధిపున్.

సీ. ఉప్పుతోఁ దొమ్మిదియును బెట్టి కృపణరక్షణము గావించు నే గుణసముద్రుఁ
డమగుమాత్రనె పెక్కువడుగులకిచ్చి కీర్తనఁ బొందు నే పుణ్యజనవిభుండు
నెలకట్టడలు చేసి నిఖిలబుధత్రాణ మొనరించు నే పురుషోత్తముండు
వర్షాశనంబుల వ్వారిగా నొసఁగు యోగ్యద్విజశ్రేణికే ఘనుఁడుఁ కరుణ

_నరుణకిరణ ప్రతాపుఁడే ధరణిపేషుఁడు । సనయవినయప్రభావుఁ డేయనఘమూర్తి
యతఁడు గొబ్బూరి తిమ్మరాజాగ్రసుతుఁడు । సరసగుణహారి గొబ్బూరినరసశౌరి.

సీ. మరలఁ దేనీవ్రజమాతంగహయములఁ గలయనీపదియూఱుకళలకొడుకు
నూర్తి కాచకచకవ్యాళుల మిన్నందనీ చెలఁగనీగంగతోఁ గలసిమెలసి
నవధరింపంగనీ శంఖసంఘంబుల మురియనీమౌక్తికంబులు ధరించి
మగుడంగ నీనని తెగుడారి గ్రామఁకులఁ బ్రబలనీ వెన్నునిపాన్పుచెలిమిఁ
బ్రతిఘటింపంగఁ జాలు నే పాలకడలి । శూరమణియైనగొబ్బూరి నారసింహ
రాజసింహభుజాబల ప్రభవమైన । కీర్తిరోచిప్రవాహవిస్ఫూర్తితోడ.

ఉ. సంగరభూమిశత్రునృపసంఘము గెల్చిధృతిం దదీయస
ప్తాంగములన్ హరించి సరసాగ్రణియై నరసక్షమాధిపుం
డంగమనోజ్ఞ కుంతల సమంచిత మంజులలాటభూమియో
షం గదియించెఁ దాభుజభుజంగనిరంతర భోగకేళికిన్.

సీ. ఒకనిపైనొక్కఁడు డోర్వక చాడిచెప్పిన మనవిగాఁ దలపోసి మనుపనేర్చు
నన్యనిందాధృతి యాత్మగుణస్తుతి కలనైనఁ గలుగుటకానివాని
పలికినచో బొంకు పగతురయెడఁ గొంకు మఱచియుఁ దనయందుఁ బొరయనీయఁ
డనుచితోక్తియు నితరాంగనాసక్తియు నాచరింపఁడు నవ్వులాటకైనఁ
బుత్రకులఁ గాంచె నిధులుంచె బుధులయిండ్లు । నిలిపె నల్లిండ్లు దేవళంబులు నమర్చెఁ
గావ్యపతియయ్యె వనతటాకములొనర్చె । నెనయె గొబ్బూరినారసింహునకు నృపులు.

ఉ. శ్రీరమణీయ గొబ్బురి నృసింహుని శత్రులశోణితంబుఁ ద
ద్భూరినిరూఢదాన జలముల్ దదరిప్రమదాంజనాశ్రులున్
నీరధిసంగసౌఖ్యమున నిచ్చలువర్తిలుశోణజహ్నుక
న్యారవిజా నదీమిషమునం జని యారవిచిత్రమెయ్యెడన్.

క. పోరను గొబ్బురి నరసని । ధారాక్రూరమగు నేకతరవారియరి
స్త్రీరాజినేత్రములకును । ధారాక్రియనిడున నేక తరవారియహో.

మ. హరికిం బ్రీతిఘటిల్ల గొబ్బురినృసింహక్ష్మాతలాధీశుఁడా
దరమొప్పందనచేయు సంతత మహాదానాంబుధారల్ నిరం
తరవృత్తిం బ్రవహించి పెన్నదులచందం బొంది వర్తిల్లఁ గూ
ర్చిరసజ్ఞస్థితి నిచ్చఁ బెండ్లికొడుకుం జేయుంగదా వారిధిన్.

పంచచామరము.॰ హరిన్ హరిత్తురంగునిన్ దయామహస్సమృద్ధిఁ గే
సరిన్ సరిత్కుళత్రుశౌర్యచారిమన్ గభీరిమన్

మరుఁ మగ ద్గురుం దనూరమన్మథం జయించి గొ
బ్బూరిపురీ నృసింహశౌరిపొల్చు శ్శౌర్యహారియై.

క. ఏతాదృశగుణమణికిఁ । శాతాసి నివారితారిజనవరఘృణికిఁ ,
సీతాపతి సేవాకృతి । కాతతనయవినయ శుభగుణాలంకృతికిఁ.

క. లాటీకుచహారత్కా । ర్ణాటీవక్షోజ చందనత్కారహాటీ
ఘోటీకబరీభరపతి । పాటీసుమద సమకీర్తిపరిణాహునకున్.

క. ఓబాంబా పుత్రునకు భు । జాబలవిధ్వస్త సకలశత్రునకు స్నా
నాబంధుసింధుశరధికి । నాబుధగురు భాస్కరాయరయజయనిధికిఁ.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన రామాభ్యుదయ ప్రబంధంబు నకుఁ గథాక్రమం బెట్టిదనిన.

క. మనుకులము రాచవారల । మనుకులకిరవగుచుఁ గలిమిమగువకు నెలవై
తనరునయోధ్యానగరము । తనరుచిర శ్రీ రసజ్ఞతతి నుతియింపన్.

క. ఘనజాలంబునుమించిన । ఘనసాలము మణులఘృణులు కమలాప్తునకున్
దినమునునప్పురిమధ్యం । దినమునఁబరివేషలక్ష్మిఁదిరముగఁ జేయున్.

క. పురిపరిఘాసాలము లం । బురుహభవాండములు గడిచిపోవఁగఁజాలున్
దెరువునఁ బామర్దంబును । నారయికగా నెదురుచుక్కయును గాకున్నన్.

సీ. ఖరకరహరి ఖురాగతసింధుపంకంబు గంగాతరంగశీకరములుడుపఁ
గరికర్ణపుటమరుద్గతిపీఁక విను వాఁకపూవు పుప్పొడిధూళిఁబోవఁద్రోయ
డగ్గతిపెంపెక్క నగ్గలపుంజుక్కనిగ్గులు ముత్యాలత్రుగ్గుగాఁగ
వాలుగాఁ గైత్రాలు పేలుపుపూబంతి చాలుమేలైన పాసనలుగుప్ప
నెపుడుఁ జేయని శృంగార మెనయుచుండఁ। గొమరుమీఱిన రత్నశృంగములయొఱపు
పెట్టుకొనిమించు జాళువాగట్టుతోడి। జోడుకోడియ లప్పురి మేడగములు.

ఉ. సోరనగండ్లకన్నములు సొచ్చిలతాంగులకన్నుఁద్రామి ఱం
గారమువంటియంగలతి కాతతి కాంతులు దొంగిలించెనాఁ
గారుమెఱుంగు రంగు లెసఁగన్ దమిఁజోరుల తీరునంజనున్
వారిదములన్ నిజోగ్రతరవారి నెదిర్చిన వారినొంచుచున్.

సీ. నెలతాతిచాలు నిగ్గులలోని మిన్నేటిరాయంచగముల నార్భటులవలన
హీరకాంతులలోని యింద్రకరీంద్రంబుఁ బ్రకటదానాంబు సౌరభమువలనఁ
బచ్చనిడాలులోపలిప్రొద్దు బాబాల రత్నకింకిణుల యారవమువలన
ముత్యాలముగ్గులో మొనయు సప్తర్షులఁదమయంగసంగ సౌఖ్యములవలన

నమరు లాధోరణుఁడు సూతుఁ డల్లతపసి । యింతులును నేర్పుమై నేర్పరింతురన్న
నన్నగరినున్న మేడలయున్నతత్వ । మచటమణులున్నతత్త్వంబు నడుగ నేల.
క. పురిసౌధరాజులోఁ బయన్ । శరదంబులమిత్రవృత్తి సంధిలఁ దటి మ
త్కారకోపాగ్నికణంబులఁ । బురికొని గర్జిల్లుఁ జాపములు గైకొనుచున్.
మ. అనిశంబున్ బురిహాలికుల్ పయిరుసేయం గాంద్రశవేల్పందునూ
తనధాన్యంబులురాశికెక్కి తనుఁజెందంగఁద బృందంబు దా
ర్కొని యామొప్పులకుప్పలంగని చెంగున్నింగి ముట్టన్ ఘనుల్
మునుద్వార్ బెంచిన వారివంగడముపై మోహంబువాటింపరే.
క. చెఱకొకటి గలుగఁగామరు । చెఱకుల్ లోనైతి మనుచుఁ జెఱకులగమినే
తఱిఁగ్రసగానుఁగులాడును । రెఱిఁగిప్రజల్ సుగుణులన్న రేంద్రునిపీటన్.
మ. పొలుపొందఁ బురిసింహమధ్యలు ధనుర్భ్రూవిభ్రమల్ మీననే
త్రలు కుంభస్తనపాళికల్ మకరచిత్రశ్రీలసద్గండభా
గలునై మించిన వారకన్యలు త్రిలోకఖ్యాత సౌభాగ్యరా
సులుదారై యతులాకృతిన్ తులయుటల్ చోద్యంబుగాదే మహిన్.
క. లతకూనలకొనులసు । గతిగైకొని రోమరాజిఖడ్గలతల్ పాం
థతతి గెలువమీనాంకుని । కతయప్పురి నప్రయోజకతఁ జూపట్టెన్.
మ. ప్రకటేందిందిరవేణి వెన్నుబలమై భాసిల్లుక్రొవ్వాడివా
లికచూపుల్ విరిదూపులై బొమలు కేళీశార్ఙ్గసీతిన్ దగన్
మకరాంకస్థితిఁ జెక్కుటద్దముల విన్నాణంబుగాఁ జూపి పాం
థకులస్వాంతముఁ గుందఁజేయుదురు కాంతల్ వీటనశ్రాంతమున్.
మ. అల తారాపతి తారకాసతుల నిత్యంబందఱంబొందులన్
గలయంగాననిఁ గుందికుంది బాహుళీకారంబు లన్వారిని
చ్చలు నవ్వారిగఁ గూడెనాఁగనవనాసామర్త్తికాసక్తిచే
నలువొప్పున్ బురిరమ్యహర్మ్యవిహరన్నారీముఖాంభోజముల్.
క. నెలతాలయింద్లఁ బురివె । న్నెలరేలం గరఁగి తొరుఁగు నీరలవంబుల్
చలచేత క్రేతు పటూరం । చలచాలితమైనచుక్క చాలనఁజాలున్.
క. కరికలభంబులు నిర్ఝర । సరిదంబులుపీల్చి చిమ్మి శ్రమమఱఁజేయం
గ రథంబునిలిపి యప్పురి । తెరువుననడిప్రొద్దు ప్రొద్దుటిరమైనిలుచున్.
క. పరిఘాతరంగడోలలఁ । బరగఁగ సమకట్టుపట్టుపగ్గములన స
ప్పురవరణమణీకిరణో । త్కరములు ఫణిరాజకన్యకల నలరించున్.

చ. మెలఁతలు మిన్నుఁదన్ను తెలిమేడలఁ గ్రీడలుసల్పుచుండి క్రొ
న్నెల విలుగానమర్చి హరినీలపుఁబేరున నారిగూర్చి రం
జిలు చెఱనల్లగల్వ విరిచేకొనితూపుఁగదార్చి కూర్చు నె
చ్చెలులకుఁగంతు పువ్వువిలుచెల్వముఁ దెల్పుదురప్పురంబునన్.

మ. జిలుఁగుంజీఁకటి నీలకుట్టిమ రుచిశ్రీదొట్టి రెట్టింప జా
రలతాంగుల్కుహనారతిం బతుల నిద్రల్పుచ్చి ప్రాపింతురా
వల రాజాత్మసహాయుఁడున్ జరణముల్వ్రాల్గన్నులున్ రాగము
జ్జ్వలదీపంబును రేయినెచ్చెలియుఁగా సంకేతభూభాగముల్.

చ. అలహరియాననాంబుజమునందు జనించుటఁజేసి మేము ము
ఖ్యులము తదీయనాభికమలోద్భవుఁడౌవిధిమాకు నెవ్విధిన్
దెలిసిననీడుగాఁగలఁడె దిగ్గుఱుమాకని గ్రేణిసేయుచుం
బొలుతురు విప్రపుంగవులు ప్రోలునవేదరహస్యవేదులై.

క. అనయము నిజప్రచారం । బనయముగాకుండనచట నతిశౌర్యమునన్
మనసరియే కేసరియని । మనసరి రాకొమరుమూఁక మనుమనురీతిన్.

సీ. అరయ రాజానుగ్రహముగల్గుఁగాకేమి కలువలదళముల గెలువనోపు
మిత్రబలంబునమ్మిక గల్గుఁగాకేమి తమ్మితావులెదిర్చి క్రమ్మనోపు
ఘనపరిగ్రహసమగ్రతగల్గుఁగాకేమి యలకలాపికలావు లడఁపనోపుఁ
దనవారిప్రాపు దాపునుగల్గుఁగాకేమి యంచలగతిమాన్చి మించనోపు
నక్షిముఖగంధకచబంధయానవిభవ । గరిమలౌరౌరయని విటాగ్రణులుసారెఁ
బొగడఁబొగడొందునెందు నప్పురమునందు । నంగజునిదండునా వెలయాండ్రపిండు.

క. అన్నగరిబాలనవలా । చన్నుఁగవల్ సదృశవస్తుసంఘములిలలో
నెన్నికలవెన్నిచూడఁగ । నన్నిటికిని మేలిబంతులై చూపట్టున్.

చ. ధనులగుకోడెకాండ్రకును దంగెటిజున్నులు కోరినిండు జ
వ్వనమునఁజేరు పేదతెరువర్లకు నందనిమ్రానిపండ్లు డా
సినగతిదక్కియేరికిని జిక్కనిచక్కనిమాయలేళ్లు మో
హనమధురాధర స్తనదృగంచల భాసినులవ్విలాసినుల్.

క. దళపత్రంబులుగలవని । యలరుచుఁ దమకన్నఁబెద్దలాయన్నుల క
న్నులనక పగలూనెంద । మ్ములమొకడపటఁ బ్రదోషములఁ గుందవొకో.

గీ. విరహిణీజనంబు వీఁడెపో నొప్పించు । వసులమాటునిట్టివానిఁబట్టి
పగలుతీర్తమంచుఁ దొంగజేనిఁబొంతురు । నగరిసౌధశృంగ నలినముఖులు.

 (సశేషము.)

ధర్మవతీవిలాసము. (౪౬౪-పుట శేషము.)

సర్ప్యా- హుం-యీాపని వకజో తంత్రొం సేసినాడు. హుం జంత్రొం సేసినాడు. హుం-

పరిచా — ఎవరు. ఎవరుచేసినారు.

సర్ప్యా— దివానుచేసినాడు హుం- దివానుచేసినాడు హుం-

రాజుగారు— దివానేచేసినాడా-

స— హుం- ఆల్ల బైరాగిసేత సేయించాడు హుం-

రా— మాకు దాఖలాయేమిటి?

స— హుం దాఖలాచూస్తావు. (కన్నుశెల్లజేసి) రా రా రా- (అనుచు లేచి పరుగెత్తి నగరుద్వారమువద్దకుబోయి యొక యిరుకు జాగాలో చతికిలబడి) తవ్వు తవ్వు- యికడతవ్వు.

రాజుగారి నౌఖరులు కొందరు పారలు చేతబట్టుకొని తవ్వగా నలువెడులోతు తవ్వినను ఏమియు గానరాలేదు.

సర్ప— హుం హుం- ఇక్కడనుంచి ఎల్లిపోయింది అదుగదుగదుగో (అనిలేచి మరియొకచోటగూర్చుండి) తవ్వుతవ్వు.

అనగా వారు తవ్విచూచిరి. ఇట్లు రెండుమూడుచోట్ల త్రవ్వించగా తుదకు ఒకగోతిలో నాకకుండయు ఆదొక చచ్చినకప్పయు తలవెంట్రుకలును మసిబొగ్గులును మొదలగు కొన్నివస్తువులును గనపడెను.

సర్ప— (ఆదొరికినకుండ బట్టుకొని తన యావేశము వదలిపోయినట్లు నటించుచు రాజుగారితో) మహాప్రభో! యిది యేలినవారి దివాను చేయించినకార్యం. ఈకప్పకుళ్లితే మీపిల్ల మళిజీవించడంకష్టం అవును. కుళ్లకమునుపే మీరు కనుక్కున్నారుగనుక యిక మీపిల్లకు భయంలేదు.

రాజు నమ్మకపోయినను నిజముమాత్రము తెలియక త్రొక్కుడుపడుచు నగరుకు వెళ్లిపోయెను. ఇకను దివానుకేదో ప్రాణాంతమున్నదనుకొనుచు నందరును వెళ్లిపోయిరి. భూమిలో దొరికిన కుండమొదలగు వస్తువులు గ్రామమునకు దూరమున గాల్పబడెను— ఇంతకుముందుగానే మంత్రికొమార్తెవచ్చి యొప్పటివృత్తాంతమప్పటికు ధర్మవతితో జెప్పుచుండెను. ధర్మవతి యాచిన్నదానిద్వారా మంత్రికి కొన్నిసంగతులు చెప్పిపంపెను. ఆమెవెళ్ళి తనతండ్రిగారితో "నాయనగారూ- ఇది మీమీదకివచ్చినది. మనగ్రామములో ధర్మారాయుడుగారని యొక భూతవైద్యుడు వచ్చియున్నారు. ఆయన మంచితెలిసినవారు. ఆయనను మీరు కలుసుకున్నయెడల మీయాపత్తి తప్పించును. తప్పకుండా ఆయనదగ్గిరకువెళ్ళండి" అనిచెప్పెను. మంత్రి కొంతయోచించి యా ధర్మారావుగారివద్దకుబోయి తన యాపత్తినంతయు జెప్పుకొనెను.

ధర్మారావు— మీరు ఏమోచేసియున్న ప్రయోగము తీసివేసినాము అనిగదా వారి యుద్దేశము. యిందువల్ల ఆచిన్న దానికి నిమ్మళించదు. అదియొక గ్రహబాధ- నాకు తెలుసును. వాళ్లు నన్ను కోరినయెడల యిదివరలోనే బాగుచేసియుందును.

మం— అయితే యిప్పుడు మీరువచ్చి దయచేసి కుదుర్చవలెను.

ధ— ఇప్పుడు కుదిర్చినయెడల, వారుచేసిన సాధనము మీద కుదిరిపోయెనని యెగురుదురు. నాలుగురోజులూరుకోండి.

దివాను పరిపరివిధముల జింతించుచు నింటికిపోయెను. రాజుగారుమాత్రము మునుపటివలె దివానుతో మాటలాడుటమానెను. "దివానుచెప్పిన వారి కీచిన్నదాని నియ్యకపోతిమని దుఃఖముచేత నింతపని చేసియుండుననీ యూహించెను. రాజుగారి కుమార్తె కంతకంతకు వెఱ్ఱి యధికమగుచుండెను. రాజుగారికి విచారము నధిక మయ్యెను. మరియు రాజు "మంత్రి యీఘోరముచేసియున్నయెడల ఆకీడు తీయించి వేయడమయినదిగదా యీపాటి నిమ్మళముగా నుండవలసినది. యీమాట అంతయు నబద్ధము. యీవెఱ్ఱిమాటలు పనులుచూడగా నేదో గొప్పభూతమువలె తోచు చున్నది." అని యూహించి తుదకు విసిగి మంత్రి యీవిషయమై యమాయకుడనియు ఆయనచేయు దౌర్జన్యములకు విసిగి కిట్టనివాగీతంత్రము జేసిరనియు గ్రహించి మంత్రిని బిలిపించి యిట్లని యాలోచించెను.

రా— పంతులూ- మీమీద దుర్మార్గులుచేసిన పన్నాగమునకు మీరు భయపడ వద్దు. మాకు నిజము తెలిసినది.

మం— చిత్తము. మహాప్రభూ- నిజము నిలుకడమీద దెలియును.

రా— అవునుగాని యీచిన్నదానికి బాగుఅయ్యే యుపాయంచూతూ.

మం— మన గ్రామమునకు క్రొత్తగావచ్చిన కుఱ్ఱవాడు మంచిమంత్రవేత్త. అతను బాగుచేయగలడు.

రా— పిలిపించండి యీరోజున.

అప్పుడే కబురుసంపబడెనుగాని ధర్మారావు తాను ఇల్లుదాటిరాననియును,ఆపిల్ల నిచ్చటికి పంపించినయెడల బాగుచేయుదుననియును జవాబుచెప్పెను. ధర్మారావు బస దేవిడీకి సమీపమేగనుక రాజకొమార్తెను వారింటికిపంపెను. ఆరోజునుండియు వెఱ్ఱి కుదురుటకారంభమయ్యెను. ఈతంత్రము నెవ్వరును దెలిసికొననేరరైరి. రాజమంత్రు లిద్దరకును ధర్మారావుమీదమిక్కిలివిశ్వాసముకుదురుటచేత రోజునొక్కొక్కమారువచ్చి కొంతసేపుగూర్చుండి మాటలాడివెళ్లుచుందురు. కొన్నిరోజులకు ధర్మారావుప్రభ హెచ్చ య్యెను. రాజకార్యములయందలి యాలోచనలుగూడ వారుచెప్పుదురు. అతడు మంత్రి

యొక్క దౌర్జన్యమును కొంతమట్టుకణపనారంభించెను. రాజుగారి కొమార్తెకుపట్టిన భూతము విడిచెనుగాని యీరోజున కొంచెము భయము భయముగానున్నదనియును, ఈరోజున పీడకలగంటిననియును, అప్పుడప్పుడా మెవచ్చి దర్శనము చేసివెళ్లుచుండును.

పదునాల్గవ ప్రకరణము.

ఒకరోజున నెల్లూరునుండి యొక నాటకపుమేళమువచ్చెను. దివానుగారి సెలవు ప్రకారము దేవిడీకి నెదురుగానుండు దివాణపు పూలతోటలోని యొక సొగసైన యింటవారు దిగిరి. నాలుగైదురోజులయినతరువాతనొకనాడు రాజగారు ఆమేళముచే నాటకముచేయించిరి. సత్యభామ వేషమువేసిన సానిది మిక్కిలి శృంగారవతియనియు మంచివేషకత్తెయనియు నెల్లూరి నెరజాణయనియు నూహించి దాని యాటపాటలకును టక్కులకు నెక్కువమక్కువగలవాడై యొక్కనాటకుని బిలిచి యడిగి యిది నెల్లూరుమొదలుకొని యీగ్రామమువరకునున్న దేశమునంతను మోహింపజేసియున్నదనియు దెలిసికొని తానును మోహించి నాటకమునకు మెచ్చి నూటపదారులిచ్చి మరునాడురాత్రి కాసానియింటికి వచ్చెదమని సెలవిచ్చిరి. ఆ భోగముది నేటికి నా కోర్కె సమకూరెనని మిక్కిలి యుల్లాసముతో తెల్లవారినతరువాత నాటకము సాంతముజేసి తనబసకు జనెను. ఇంటికివెళ్లినప్పటికి పాపము దానికొక యాపద సమీపించెను. ఈ వేషములతో నీగ్రామము రాకపోయెనేని పాపము సుఖపడును. అదివరకు వారమురోజులనుండియు వెట్టెత్తినదానితమ్ముడారోజున మరింత యెక్కువ అల్లరిచేయుచు నాలుగైదుబట్టలు చింపెను. వంటకుండలు పగులగొట్టెను. ఇంటనున్న వారినిగొట్ట నారంభించెను. ఇదియంతయుజూచి యా నెల్లూరిజాణ చింతించుచు, ఆ పొరుగుననున్న ధర్మారావుగారు భూతవైద్యులని వినియున్నదిగాన వారింటికివెళ్లి ఎక్కులు టక్కుచు, చిరునగవులు నగుచు "పంతులుగారూ! మీవైద్యం మాకు ంచెము వినియోగపరుస్తారా" అని యడిగెను.

ధ— (ముఖము చక్కగా పరికించుచు) ఏమివైద్యము కావలయును.

నె- సా- (చిరునగవుతో) తమరేమివైద్యము చేయగలరో అదే.

ధ— నీకున్నరోగమేమిటి- నేనేమి కుదర్చవలెను.

నె- సా- మీదయ నాయందున్నదంటే మనవిచేస్తాను.

ధ— ఏమిటో చెప్పరాదూ- బాధపెట్టక.

నె- సా- మాతమ్ముడుకి దెయ్యమో యేదో పట్టినదండీ నానా బాధలుపడు తున్నాం- రాత్రినాటకంలోగూడా వాడు లేకపోవడంచేత నామనసుకి సమాధాన

మయిందికాదు. యెక్కడమేళంగట్టినా అన్నదమ్ములం—అం. కాదు. అప్పతమ్ముడు యిద్దరంపున్నామంటే యెంతోశక్తిగావుండేది.

ధ— (తానుపడ్డ అనుమానము స్థిరమనుచేసికొని ముఖవిలాసములు బాగుగా పరికించుచు) మంచిది. యీభోజనసే సిధయ్యాం వడల్తు దిపో. వెళ్లు.

నా- సా- (కొంచెము భయమునొందినట్లుగుపడుచు) ఏమి ఆలాగు శలవిస్తారు.

ధ— మీకు భూతవైద్యముకదా కావలెను. యీరాత్రికుదురుస్తాను.

నా- సా- యీరాత్రి రాజుగారు నాయింటికివస్తారు. వారివద్ద శలవు పుచ్చుకొని రేపుపుదయాన్నే బయలుదేరుతాం- అందుచేత రాత్రిగాని రేపుగాని మీరు పని చేయడంకంటె యీ సమయమంటే యేమైనా కుంకుమగాని భస్మంగాని యిప్పిస్తే చాలా సంతోషిస్తాను.

ధ—మంచిదే అలాగేయిస్తాను. నేను స్నానం జపం ఆయినతరుహాతకుంకుము తీసియుంచుతాను. నాభోజనం అయ్యేసరికియెవరినైనాపంపించు. వానిచేతికియిస్తాను.

ధ— మీనాటకంలో భామవేషగాళ్లు యెందరున్నారు-

సా- చిత్తం. నేను శలవుపుచ్చుకుంటాను. (అని వెళ్లిపోయెను.)

భోజనమయినతరువాత ధర్మవతి సావిడియందుగూర్చుండి యుండగా నొకడు వచ్చి తలుపుతట్టెను.

ధ— యెవరువారు.

నా— నేను నాటకుడ్ని- ఒక్కసారి తలుపుతీయించండి.

ధ— (తలుపుతీసి) ఏమిపని మీదవచ్చినావు.

నా—మా మామకుపీబూతో కుంక నోయిస్తాంఅన్నారట. నా చేతికిమ్మన్నారు.

ధ— భామవేషం వేసేవాడు మీమామకాదూ-

నా— అవును. కాడు. ఒకసాని.

ధ— మీదేవూరుకాపురం-

నా— మాది- పడమట. కూచిపూడి-

ధ— మీదేశం బయలుదేరి యెన్నాళ్ళయింది.

నా— నాలుగునెల లయింది-

ధ— యీనాలుగునెలలనుంచీ నీకేపాటి దొరికింది డబ్బు-

నా—బాబూ-ఏమిడబ్బునాయినా? యీశండాల్లుతిన్నగావంతియ్యరుబాబూ-

ధ— మేళనాయకుడు మీ మేనమామే నే.

నా— అందుచేతేనండి- పైవోడైతే యివ్వనే యిచ్చును-

ధ— మీనాటకంలో భామవేషగాళ్లు యెందరున్నారు.

నా— ఒక్కడేబాబూ- పొద్దున్న మీయక్కడికొచ్చినోడు- ఆడే-

ధ— మరిసానిచేసేవేషం వేస్తుంది-

నా— ఆఁ. అదేబాంవేషం యేస్తాడు-యేస్తాది- ఈమస్త్రీయేసమేయేస్తాము.

ధ— మీరు యీవూరురావడం యేవూరునుంచి-

నా— శ్రీకాకోళంనుంచి-

ధ— అక్కడ నబాబువారివద్ద భాగోతమాడేరా-

నా—ఆడినాము. అయిదొందలరూపాయలిచ్చారు. యీవూరినుంచి మళ్లావోస్తే వెయ్యిరోపాలిస్తారట. బాబూ జేగిచ్చేతురూ- యింతసేపేలకూకున్నావని కేకలేస్తాడు-

ధ— ఆభూతంవున్నవాణ్ని న్నీ మీయజమానుణ్ని న్నీ యిక్కడికిరమ్మను-

వాడు వెళ్లి యట్లుచెప్పెను. ఆపైని నెల్లూరుసాని తనతమ్ముని దీసికొనివచ్చి కూర్చుండఁబెట్టెను. రోగినిమాత్ర మిద్దరు పట్టుకొనిరి.

ధ— వీడికెన్నాళ్లనుంచి యీరోగం?

సా— అయ్యా వారంరోజులవుతుందండి-

రోగి— అన్నా యిప్పుడుకూడా వేషంతోనేవచ్చావేంరా?

సా— (చిరునగవునగుచు లజ్జనభినయించుచు) సూశారా యెత్తి?

ధ— (నవ్వి తలయూచి) కుంకుమయిస్తాను. నాలుగురోజులు ముఖాన్ని పెట్టు.

సా— చిత్తం. యేనాటికైనా కుదిరీనా-

ధ— కుదరదా- మీరు శ్రీకాకుళం వెళ్లేసరికి కుదురుతుంది- నామంత్రం తగులుతే యీరాత్రే చాలామట్టుకు కుదురుతుంది.

సా— బాబూ తమచిత్తం. మీవాడుగా మావాడుగాదు.

ధ— ఫర్వాలేదు. (ఇంతకుమునుపు వచ్చినవాడున్నాడేమో యనిచూచి) కోయితే- మీదేవూరు-

సా— మాది నెల్లూరు.

ధ— మీమేళంలో యెందరు భాంవేషగాళ్లున్నారు.

సా— మరియెవ్వళ్లూ లేరండి నేనొక్కర్తె నే-

ధ— మీకందరికీ దొరికినడబ్బు యేగానీ పంచిపెట్టడం మొదలయిన యీ అధికారం అంతా యెవరిది-

సా— నాదే- నేనే పంచిపెడతాను.

ధ— మీదేశంనుంచి బయలుదేరి యెన్నాళ్లయింది-

సా— నాలుగు నెలలవుతుందండి-

ధ— శ్రీగాకుళంనుంచి యెప్పుడు బయలుదేరినారు.

సా— అయిదారురోజులు— ఎక్కడినుంచండీ- శ్రీగాకుళంనుంచా- అయ్యో మేమింకా వెళ్ళడంలేదండి- యెప్పుడువెళ్ళి నాబాబూ-

ధ— (చిరునవ్వుతో) అబద్ధమాడుతావా-

సా- లేదుబాబూ- లింగంతోడు- బాబూ-

ధర్మవతి వీడు మగవాడుగాని ఆడుదికాదనియు, వీడు జంగమో కంసాలవాడో అయియుండుననియు నూహించి, "పోనీ యేమైతే మాకెందుకు- ఇదిగో కుంకుమ" అనియిచ్చి వానిబుజ్జగించుకొని యేమోమంత్రించి పొమ్మనెను. అందరును వెళ్ళిపోయినతరువాత ధర్మవతి తనమనమున నిట్లనియోచించెను. "నిజముచేత వీడు ఆడుదికాదు. శ్రీకాకుళము వెళ్ళినట్లును చాలసొమ్ము దొరికినట్లును మరల వెళ్ళిన యెడల అధికము దొరుకునట్లును వాడు చెప్పుచున్నాడు. వీడు వెళ్ళనేలేదనుచున్నాడు. ఇదంతయుచూడగా నొక దురుద్దేశమున్నట్లు కనబడుచున్నది. ఈరాత్రి పాపము రాజగారు ఈ కృత్రిమపుసానియింటికి వెళ్లుదురట. ఆయనవత్తురని వీరు మహోత్సాహముతోనున్నారు." అని యాలోచించుచు రాజమంత్రులు మామూలు ప్రకారము సాయంకాలము తనయింటికి వత్తురుగదాయని యెదురుచూచుచుండెను. ఆప్రకారము సాయంకాలముభయయులునువచ్చిరి.

ధ— యీరోజు యేమో క్రొత్తవింతవున్నట్లున్నది.

మ— యేమివున్నా మీరిల్లు కదిలిరారుగదా-

రా— యేమివింతలున్నవి రాత్రి నాటకమయినది- బాగావున్నది-

ధ— బాగా వినికిరిచేసినదా యూసానిది-

మ— యేలాగు వినికిరిచేసినా ప్రభువువారికన్నుపడ్డదిగనుక బాగే అది-

ధ— నేనంతావిన్నాను- ఈవిషయమై కొన్నిసంగతులు మనవిచేయవలెను.

రా— యేమిటి చెప్పండి-

ధ— పరస్త్రీసంగమము మిక్కిలి వుపద్రవకరమున్ను నైచ్యమున్ను అయినది- మీవంటి బుద్ధిమంతులట్టికార్యములకియ్యకొనరాదు. రాజ్యమందలి యక్రమములను రాజు తప్పించవలెను. తన్నుజూచి ప్రజలు తమ సత్ప్రవర్తనము నేర్చుకొనుటకు తగియుండవలెను. రాజ్యాధిపతులే అక్రమములకు జొచ్చినయెడల ప్రజలను పట్టుండునా-

రా— అవును పరస్త్రీసంగమము దూష్యమే- పరులయొక్కస్త్రీలు పరస్త్రీలు- అట్టివారిపేరైనా వుచ్చరింపరాదు- కాని- వెలయాండ్రని పేరుపెట్టుకొని బహిరంగ

ముగా॰ సర్వజనులకున్న సమానహక్కుగల భార్యలై తిరుగే బోగనువాళ్ళవిషయమై మీరు చెప్పినదక్కరలేదు- అదికూడా దూష్యమయినయెడల ఆజాతియొక్క వుత్పత్తికి కారణమేమి-

ధ— మీవంటి మహానుభావులను మరలుకొలిపి ధనధాన్యములను కొల్లగొని తుదకు ప్రాణహానిచేయుటకే యీజాతివుత్పత్తికి కారణము అని నేను నిజముగా చెప్పగలను-

రా— ఎంతుకొచ్చినమాటలివి- ఇన్నాళ్ళనుంచి నేను అనేక వెలయాండ్రతో పొత్తుచేస్తున్నాను. వీళ్ళందరూ నన్ను చంపివేసినారా?

ధ— మీకీవ్యసనమెక్కువగుటచేతనే యిదివరకు అధికవ్యయమయివుండును. అది తమచిత్తమునకు విశదమేగదా- యిప్పుడు ప్రాణభయముకూడా సంభవించనున్నది కాచుకోండిచూతము-

రా— హా- ఏమిటిది. సానిముండ ప్రాణంపుచ్చుకుంటుందా- యీరోజు చేసనిబట్టి మీరామాటన్నారు చెప్పండి-

ధ— ఆలాగుచెప్పను- యీరోజున తగిన నిదర్శనమయినయెడల యింతటినుంచి యీవృత్తి బొత్తుగా మానివేతునని నాయెదుట ప్రమాణముచేయండి- నిదర్శనము చూపుతాను.

రా— ఆలాగే (అని తన మొలనున్న కైజారుపట్టుకొని ప్రమాణముచేసి) చెప్పండి యేమిటి నిదర్శనము.

ధ— మీరీరోజున వెళ్ళదలచివున్నసాని-సాని-కాదు. పురుషుడు-

రా— (వింతపడి) ఇదేమిటయ్యా- నాయెదుటికివచ్చినది- నేను మెచ్చినాను- కంఠస్వరంకూడా స్త్రీకంఠం- ప్రత్యక్షముగా చూస్తూవున్న స్త్రీని పురుషుడని వాదించడం మీదగ్గిరే చూచినానుగాని మరియెక్కడాలేదు.

మం— నేనునమ్మను- మొగవాడువేసినవేషం తెలియదయ్యా ఖర్మం-

ధ— మీరిద్దరూ నమ్మరుగదా- (నవ్వుచు) వాడు పురుషుడే అయినయెడల నాకేమిస్తారు?

రా— నారాజ్యము మీకప్పగించి మీసంరక్షణలో పేరుకుమాత్రము రాజునని పించుకుంటూవుంటాను- స్త్రీ అయితేనో-

ధ— వాడు పురుషుడై మిమ్ము భంగపరిచి ప్రాణహాని జేయ దలచి నందుకేమి శిక్షచేస్తారో ఆశిక్షకు వాడు స్త్రీ అయినయెడల నే నర్హుడనవుతాను.

ఇట్లు ముగ్గురును స్థిరప్రతిజ్ఞులయినతరువాత, ఆరాత్రి నడవవలసిన రీతియంతయు

ధర్మవతివారికుపదేశించెను. రాత్రిభోజనమయినతరువాత రాజుగారు శృంగారించుకొని తాంబూలము వేయుచు తన పూలతోటవాకిటికిబోయి కొంచెమిటునటుజూచి లోపలికి బోయి యాయింటిమాత్రము ప్రవేశింపక గుమ్మములో నిలువబడెను. ఒకడులోనికిబోయి చెప్పగా సానివచ్చి యెదురొక్కని చేతులుజోడించి 'దయచేయుడు' అనెను. రాజుగారు లోపలికిపోక "పైకిరమ్ము హాయిగా వెన్నెలకాయుచున్నది. ఈ రమ్యములయిన పూలచెట్లనడుమ కొంత విహరింతము రమ్ము"—అనెను. సాని కొంచెమయినను సందేహింపక రాజుగారితో విహారమునకు బయలుదేరెను. రమ్యములగు పూలుగోయుచు వాసనలుచూచుచు, చల్లని తెమ్మెరకలరుచు నొకొక్కయడుగిడుచు నాతోటలోని యొకమారుమూలనున్న సంపెంగపొదవద్దకువచ్చిరి. వెంటనే నలుగురు సిపాయీలు తోట అవతలినుండి కంచెదాటి లోపలప్రవేశించి యాసానినిబట్టుకొనిరి. మరియేమియు గొట్టలేదుగాని పైన వస్త్రములనుమాత్రము తొలగింప లోపలలాగును కాసెయు బిగింపబడియుండుటయేగాక కొన్ని యాయుధములుగూడ నడుమున నిముడ్చబడియుండెను. ఆకపటి "మహాప్రభూ! రక్షింపుడు, నేరముచేసితిమి. దుర్మార్గుడైన శ్రీకాకుళపు నవాబుపంపగా వచ్చినాము" అని మొఱ్ఱపెట్టుచుండ తోటలోని యింటియందుగూడ గొల్లున రోదనములు వినవచ్చెను. రాజుగారిమనుష్యులచేత దీనిని పట్టించుకొనివచ్చునంతలో, ఆయింటియందున్న యామేళములో చేరియున్నవారినందరి నొకొక్కనికిద్దరేసి సిపాయీలవంతున బట్టుకొని విరిచికట్టి పైకితెచ్చిరి. ఇట్లందరినివిరిచి కట్లతో నగరుకు గొనిపోయి కారాగారమునకు పంపించిరి. ఆరోజున రాజమంత్రులును గ్రామము వారందరును పరమాశ్చర్యమునొందిరి. "ఆహా! రాజుగారికి ప్రాణములను ధర్మారావుగారు తిరిగియిచ్చినారు" అను ధ్వని ప్రతిస్థలమునందునుబుట్టి గ్రామమునిండిపోయెను.

మరునాడుదయమున రాజుగారు పైకివచ్చి దివానును బిలిపించి ధర్మారావుగారి యింటికివచ్చిరి.

రా — ధర్మారావుగారూ! ఈరోజునుంచీ యీరాజ్యమునకు ప్రభువులు మీరు వచ్చి తఖ్తుమీదగూర్చోండి- మీరే పరిపాలనచేసికోండి-

ధ — అది సరికాదు- మీరాజ్యము మీరేపాలించండి. నాయందు మీకంతదయ వున్నయెడల రాచకార్యములలో నన్నాలోచనచేయనిదే యేకార్యము చేయకండి- నన్ను ప్రధానమంత్రిగా గైకొనండి-

రా — అలాగే. దయచేయండి సభకు-

ధ — సభకురాను- నేను కొంచెము నియమములోనున్నాను. కొంతకాలమిట్లు జరగవలెను.

రాజును దివానును సమ్మతించిరి. ఇల్లుదాటకయే రాజకార్యములన్నియు ధర్మారావుగారే తమ యిష్టప్రకారము చేయుచుండిరి. కాశినుండి వచ్చువారును కాశికి బోవువారును సన్యాసులును బైరాగులును పండితులు మొదలగువారందరు నత్యంతాదరముతో బహుమానింపబడుచుండిరి. ధర్మవతీనామము సార్థకమగునట్లు ప్రతివీధియందును ప్రతిగ్రామమునందునుండు గ్రుడ్డివాండ్రు కుంటివాండ్రు రోగులు మొదలగు బీదబికారీలు నిత్యమును పరితృప్తిగా నింతయన్నము దినుచు ఆరాజ్యమునందేనాడును లేని సుఖమనుభవించుచు ధర్మారావుగారిని స్తోత్రములు చేయుచుండిరి. ఏతగవయినను మిక్కిలి న్యాయముగా తీర్మానింపబడుచుండెను. ధర్మారావుగారికీర్తి యారాజ్యమందేగాక కాశినుండి రామేశ్వరమువరకును ఏకధ్వనితో నిండిపోయియుండెను. ఇంతయైశ్వర్యమీయనకు గలుగుటకును పూర్వమీయన చెప్పినమాటకును సరిగా నిదర్శనమయినందున ఇందువదనకు మోహమెక్కువయై మరింత మక్కువజూపుచు పరిచర్యలు చేయుచు వేగముగా నీమము చాలింపుడని ప్రార్థనజేయుచుండెను. ఈసంగతిమాత్రము రెండవకంటికిని తెలియకయే జరుగుచుండెను.

పదునేనవ ప్రకరణము.

ధర్మారావుగారుగ్రామమున నిట్టి మహాకార్యములు చేయుచుండుటయు రాజమంత్రులిద్దరునాయన యెట్లుచెప్పిన నట్లు నడుచుచుండుటయుజూచి దివానుగారి పెద్దభార్య తనయందు తనభర్త దయగలిగియుండునట్లును పరదారగమనము మానునట్లును గూడ ఏదోయొక యెత్తుమీద నీపాటికార్యము చేసి పుణ్యముగట్టుకొండని ప్రార్థించుచు తనకొమార్తెచేత ధర్మారావుగారికి వర్తమానములు పంపుచుండెను. సమయముచూచి చేసెదనని యీయన జవాబిచ్చుచుండెను.

ఒకనాడాదివానుకూతురు ధర్మరావుగారి వీధిసావిడియందు గూర్చుండి యేమో పుస్తకమును జూచుచుండెను. ధర్మారావుగారు "జాముప్రొద్దెక్కినది స్నానమునకు వేళయయినది" అనిలేచి పెరటియింటిలోనికిబోయెను. నుందింటివెనుక తలుపుచేరగిలబడియుండెను, అప్పుడు దివానింటిదాసి యొకతెవచ్చి దివానుకూతుతో నిట్లనెను.

దా— అమ్మ- మీ అమ్మగారు భోజనమునకు బిలుచుచున్నారు.

మం- కు- నేనిక్కడనున్నానని యెవరుచెప్పినారు-

దా— అమ్మగారుచెప్పినారు ధర్మారావుగారింట్లోవున్నారని- ఆయనయింట్లోవున్నారా-

మం- క- వున్నారు. పెరట్లో స్నానంచేస్తున్నారు- ఆయన యెక్కడికీవెళ్లరు.

దా— ఎలాగుంతారమ్మా ఆయన- నేను యున్నానుగాని చూడేలేదు-

మం- క- పెరటిలోకి వెళ్లేవు సుమా- శక్తిపట్టుకోగలదు-

దా— ఇదేంటమ్మా- పెరట్లోకెళ్తే నే సత్తిపట్టుకుంటుందమ్మా

మం- కు- నీవెప్పుడూ చూడేలేదా ఆయన్ని-

దా— ఎప్పుడు చూసినాను- నేను నిన్ననే దామళ్లీ నాఖరీలోకొచ్చాను- నేను సెలవుపుచ్చుకుని మాపూరెళ్లేటప్పటికి యీయన రానేలేదు-

అని మాటలాడుచు దాసిబుద్ధిగనుక వాకటితలుపు కొంచెముతీసితొంగిచూచెను- వెనుకయింటి నడవతలుపుగూడ కొంచెము తెరిచియున్నందున పెరటియందలి నూతివద్ద స్నానముచేయుచున్న యొక సొగసైనస్త్రీ కనిపించెను.

దాసి— (ఆశ్చర్యముతో-) అమ్మా ధర్మారావుగారికి భార్యావున్నదా-

మం- కు- అదియేమో నేనుచూడలేదు- గ్రామంలో వాడుకమాత్రం ఈయనకు భార్యావున్నదనిన్నీ ఆమెమీద మోహంచేతనూ మరియెందుచేతనూ యీయన గుమ్మం దాటిరాడనిన్నీ అందరూ అంటారు- నిజంతెలియదు-

దాసి— (మెల్లగా) ఉన్నాదమ్మా- అదుగో పెరట్లో తానమాడుతూంది- ఎంత సక్కనిమనిసమ్మా- సూతురూ సూతురూ-

ఇట్లిద్దరును జూచుటకై పెరటియింటి నడవలోనికి మెల్లన వెళ్లబోయిరిగాని యింతలో నాయింటితలుపు మూయబడెను- ఇద్దరును నవ్వుకొనుచు వీధితలుపు చేర వేసికొని వెళ్లిపోయిరి- ధర్మవతి తనమనమున నిట్లని వితర్కింపజొచ్చెను- “నన్ను జూచిన యీదాసిమంత్రిగారి కుమార్తెను బిలువవచ్చినదైయుండును- ఇక దివానుతో చెప్పును- ఆదుర్మార్గుడు విన్నతరువాత నూరకుండడు- ఏమియుపద్రవము రానున్నదో ఇట్టిసమయముననె నా బుద్ధిచాతుర్యము చూపవలెను”

ధర్మవతి యనుమానపడుటకు తగినట్లు నాటిసాయంకాలమందే దాసిది సమయముచూచి దివానుకిట్లనియెను-

దా— మారైబూ- ఇంతకాలంనుంచి యెందరినో మీకప్పగించినాను గాని ధర్మారావుగారి బారియావంటి సక్కనిమనిసిని యెక్కడా లేదు- ఆహాహా! సక్కని సుక్కలాగుందిబాబూ-

మం— అలాగా- ప్రయత్నంచెయ్యగలవా- చెప్పు-

దా— లోపలికెవ్వళ్లూ యెల్లరాదంట- ఆయన యెక్కడికీ యెల్లరంట. యీధి దోరంతప్ప మరి తోవలేదు- యెలాగొతాది-

మం— (కొంత దడదప్రూహించి) నీవు యీపని చెయ్యలేవు- చూడు నేనాయెత్తు చేస్తాను- అన్నికట్లలోవున్నదాని నంటుకోవడమే మగవాడితనం- ఇన్నాళ్లనుంచీ ఆయనకు భాగ్యావుందో లేదో నిజంతెలియలేదు- నీవుపో.

అంత దాని వెళ్లిపోయెను. ఆ రోజు సాయంకాలముననే మంత్రి కొమార్తె తన యింటికిరాగా ధర్మారావు "అమ్మాయీ! సమయమువచ్చినది కొద్దికాలములోనే మీ కోర్కె నెరవేరుతుందనిచెప్పి రాజుగారికుమార్తెవలెనే నటించవలసినదని మీ అమ్మ గారితో నేను చెప్పినట్లుచెప్పు" అని నియమించెను.

మంత్రికూతురట్లుచేసెను. ఆరాత్రినుండియే దివానుగారి పెద్దభార్యకు దయ్యము పట్టెను- వెఱ్ఱివెఱ్ఱిమాటలాడుచుండుటయు వెఱ్ఱిపనులు చేయుచుండుటయు సధిక మయ్యెను- తప్పెలలును చెంబులును సొట్టలుపోవుచుండెను. కొన్ని చితికిపాడయ్యెను. చీరలు చీకికలయ్యెను. దాసి వాండ్రకు తిట్లెక్కువయ్యెను- ముఖ్యముగా దివానుగారితో చనువుగా తిరుగుచుండు పైని వివరింపబడిన దానికి దెబ్బలు మెండయి కొంత సోతరమడంగెను.

ఎల్లవారును జూచి రాజుగారి పిల్లనుబట్టిన దయ్యమే యీమెకును బట్టెననియు నునుపటివలెనే ధర్మారావుగారి చికిత్సే చేయవలయుననియు ననుకొనుచుండిరి- ఈమె కును పెనిమిటికిని సమాధానమయినయెడల వెఱ్ఱికుదురుననియు భూతమువదలుననియు మరికొందరనుచుండిరి-

మంత్రి కొంత యాలోచించి తన ప్రయత్నము నెరవేరుటకుపాయము దొరికె ననియెంచి దిగ్గునలేచి ధర్మారావుగారియింటికిజని యాయనతో నిట్లనియె-

మం— అయ్యా రాజుగారికొమార్తెకు పట్టినదయ్యమే మాయింటకూడా దాప రించినది. మీరేలాగైనా చికిత్సచేయవలెను.

ధ— ఓ- చేస్తాను- ఈ రాత్రి యిక్కడకి తెప్పించండి-

మం— అయ్యా మీరెరిగివుండి యీలాగందురా రాజుగారిపిల్ల చిన్నపిల్లగనుక ఏలాగో పంపించారు గాని యీమనిషినెలాగు పంపించడం-

ధ— నేనుమాత్రము స్త్రీలున్నయింటిలో నెట్లు ప్రవేశిస్తాను- మీయింటి కెలాగురావడము-

మ— మీరు మహాయోగ్యులు- మనబ్రాహ్మలు- మీయెడల యెవ్వరికీ యేవిధమైన సందేహమూవుండదు- నాకు నమ్మకంవుంది- గనుక దయచేసి తమరక్కడికిరావలెను.

ధ— ఆలాగే (కొంతయోచించి) యీరోజున రాత్రి నాపూజానమస్కార ములూ భోజనమూఅయినతరువాతవస్తాను. మీరక్కడకావలసినవిసిద్ధముచేయించండి.

మంత్రి సంతోషించుచు నీరోజున నాకార్యము చేకూరునని యుత్సాహముతో బయలుదేరి తనయింటికేగెను. ధర్మవతి కొంతరాత్రియయినతరువాత మామూలు ప్రకారము తనకడకువచ్చిన యిందువదనను జూచి కొన్నివాక్యము లుపదేశించి తన యింటనేయుంచి తాను దివానుగారియింటికి జని యొకరహస్యపుగదిలోని కాదివాను పెద్దభార్యను బిలుచుకొనిపోయి యాగదితలుపుమూసెను- అంతకుమునుపే మంత్రి బయలుదేరి ధర్మారావుగారియింటికిబోయి తలుపుతట్టెను- "ఎవరువారు" అని లోపలి నుండి స్త్రీకంఠము వినరాగా మిక్కిలి యుప్పొంగి "నేను ధర్మారావును" అని మెల్లగా తలుపుతీయగానే లోపల బ్రవేశించెను- దీపము మిక్కిలి తక్కువకాంతితో వెలుగుచుండెను. మంత్రి యాస్త్రీని జూచి నిజముగా ధర్మారావుగారి భార్యయని యూహించెను- ఆ స్త్రీ యిట్లని బుద్ధిచెప్ప మొదలుపెట్టెను. "ఏమయ్యా! మీలాగంటి వాళ్లే యిట్టికార్యములు చేయజొచ్చినయెడల రాజ్యమంతయు పాడుగాదా? మీకు యీ దివాన్గిరీయిచ్చిన వారినననవలెను. పశువులకంటె మనుష్యులధికులనుట జారత్వము లేకుండా భార్యాభర్తలను నియమముగలిగి భగవద్విషయములందు మనస్సు చొప్పించు చుండుటను బట్టియేసుమా- పశువునకును నీకును మరిభేదము లేదనవచ్చునుగదా- మనుష్యులన్యాయాన్యాయములను విధించువాడే యకార్యకరణములుచేసినయెడల లోకు లందరు మానుదురా- మానరు- ఈకార్యము సర్వజనులందు సామాన్యగుణమగును- అందుచేత భార్యభర్తయను నియమముచెడును- ఇక పశువులకును వీరికిని భేదమేమి- అదిగాక యొరులు మనయెడల నెట్లు ప్రవర్తింపవలయునని మనముకోరుదుమో మనము కూడ నొరులవిషయమై యట్లే నడువవలెను. మంచిది నాభర్త యింటలేని సమయ మున మీరు ఇల్లుజొచ్చినారు- మీరిప్పుడిక్కడనున్నారుగనుక మీయింటగూడనిట్లే మరి యొకపురుషుడు ప్రవేశించినయెడల మీమనస్సేలాగుండును- ఆలోచించండి-"

మంత్రి మనస్సులో "అట్టికార్యము ధర్మారావు చేయగలడా- యెంతమాట- అతడట్టివాడుగాడు" అనుకొని బిగ్గరగా "నాయిల్లేమయిననుసరె- నీయందు నాకున్నప్రేమ మళ్లింపజాలను- యీరోజున నన్ను రక్షింపవలెను" అని పలికెను.

స్త్రీ— మీకు ఇద్దరుభార్యలున్నారు- ఉండియు మీరిట్టి నీచపుపనులకొడబడుట తనయింటనున్న యమృతముమాని యెదుటనున్న దొమ్మరివాని కుండలోని గంజినడు కొనునట్లున్నది- అని యెన్నె నీతివాక్యములను చెప్పినను వినక అనేకవిధముల బతి మాలుచున్న దివానుగారినివారించలేక యా స్త్రీ "నేను పతివ్రతను- నన్నిన్నివిధముల దుఃఖపెట్టుచున్న యీ దుర్మార్గుని శపించెదను. ఓ మహాదేవీ- ఆదిశక్తీ- లోకమాతా నాపెనిమిటి నీకు నిజమయిన భక్తుడయినయెడలను నేను పతిని దైవముగా జూచుదాన

నైనను నేను నాడు సంభవించినట్లు ఈ దుర్మార్గుని భార్యకీవయసునందే సంభవించుగాక” అని శపించుచుండగా నింతలో కోడికూత “కొక్కొరోకో” యని వినవచ్చెను- మంత్రి కీమాటలు చెవులకు ములుకులై నాటినందున మనస్సునందు గూడ నేదోయొక బెంగ సంభవించెను- గుండెలదరెను- ఇంటిసంగతి జ్ఞాపకమువచ్చెను. ఈస్థితిలో నుండగా వీధితలుపు తట్టినట్టు వినబడెను.

మం— ఎవరోవారు; ధర్మారావుగారేమో! భగవంతుడా మేమిదారి. అతడు కాడు. ఎవ్వతో మెల్లగా “బాబూ బాబూ” అని పిలుచుచున్నది. ఇది మన పెద్దదాసీ- భయములేదు. తలుపుతీసెదను.

వా— బాబూ యిలాగురండి- యిలాగురండి- (మంత్రి అవతలికి వెళ్లగా) అమ్మగారు యీరోజున జరిగించినదాని యేమనిచెప్పను- ధర్మారావు మాబాగా దెయ్యం వొదలగొట్టినాడు- యిద్దరూ వకగదిలోకిబోయి తలుపుగడియబెట్టుకున్నారు. అంతటితోనే యీవిడెగారి దెయ్యంగియ్యం వొదిలిపోయింది- యిప్పటికీ అలాగేవున్నారు- యెంతలేసి శ్లోకలువేసినా, అమ్మ యిప్పుడు కిక్కురుమనదు- దెయ్యం యిడగొట్టడం నిజమయితే కొంచెం కోత్రైనా వినిపించవా.

అని యాదాసీ తానుదయమున దిన్నదెబ్బల దుఃఖముదీరునట్లును, దివాను చిన్నభార్య కరపినరీతిగానును ఉన్నవి లేనివికూడ నేకరువుపెట్టెను- మంత్రికాలాగ్ని రుద్రుడై మండిపడుచు కాళ్లెత్తెత్తికొట్టుచు నతివేగమున నింటికి బరుగెత్తి యొకకత్తిని చేతబట్టి యాగదివద్దకుబోయెను- తలుపువద్దనిలిచి చిన్నసందుంగుండజూచుచుకొంచెము పరికించి మరిచంపుదమని, వారనుకొనుచుండు మాటలువినుచుండెను. అదివరకు ధర్మారావు- ఆమెకు పతిభక్తియు పతియొక్కదయ సంపాదించుటకై ప్రయత్నములు మొదలగు హితోపదేశము జేయుచుండెను. ఆసమయమున నిట్లనుచుండెను.

“కాబట్టి నేనుజెప్పవలసినమాటయేమనగా, పతిచిత్తము ననుసరించి ప్రవర్తించు వనితయందు పతి యెప్పుడును విరోధించడు- అట్లే పురుషుడుగూడ ప్రవర్తింపవలెను సుమా-” దివానుపొంచుండి యీవాక్యములువిని తన మనమున నిట్లని వితర్కించెను- వీడింతలేసి నీతులిప్పుడు బోధించుటకు కారణమేమి? ఏమయినను దీనికి ఘాతము పట్టుట యబద్ధము. ఇట్లు వీరిద్దరు నొక యింటియందుండుట చాలదా- అనుకొనుచుండగా దాసివచ్చి మెల్లగా బాబూ- యెందుకాలోసిస్తారు- నేను నాపాపిష్టికళ్లతో యిందాకా పత్తెచ్చెంగా సూశాను” అనిచెప్పెను. మంత్రి “ఛీ! యెట్టి నిష్ఠావంతులను నమ్మరాదు” అని యాయింటికి పైని తాళమువేసి పైకివచ్చి తనశయ్యపై శయనించి యిట్లని చింతించుచుండెను.

"ఛీ- నేనేమి ద్రోహముజేసితిని- ధర్మారావుభార్య యొకటియు నాభార్య యొకటియునా- నాందౌర్జన్యమునకుతగిన శిక్షయతనినది. అయినను నేనీయిద్దరినీ చంపించి యింతటినుండి యెప్పుడూ యిట్టి వృత్తులకుబోక చిన్నభార్యతో సుఖించుచు నుందును- అయినను నాకు దరిలేని యపకీర్తివచ్చెగదా." అని యిట్లనేకవిధముల పశ్చాత్తాము జెందుచుండగా తెల్లవారెను. రాత్రియెల్లను నిద్రలేకపోవుటచే కొంచెము నిద్రవచ్చుటయు జరిగిన ఘోరమునకై విచారముచేత ఉండియుండి యొక్కొక్క మారు గుండె గుభీమనుచుండుటచే నిద్ర తొలగుచుండుటయు నిట్లు కలతనిద్రలో నుండు సమయమున నొకభటుడు పట్టణముబయట శత్రురాజులు విడిసియున్నారని కబురుతెచ్చి గదితలుపుతట్టుచు "మాప్రబూ! బేగి తలుపుతియ్యండి' అని పిలిచెను.

మం—— యికనెప్పుడూ యిట్టిపనులుచేయను- బుద్ధివచ్చినది. అని కలవరించుచు లేచివచ్చి మంత్రి తలుపుతీసెను.

భటు—— బాబూ గొప్ప వుపద్రం వొచ్చింది-

మం—— ఉపద్రంలేదు- గిపద్రంలేదు- ఇప్పుడు చంపించివేస్తాను-

భ—— అయ్యో బాబూ చుట్టుకోబోతూవున్నారు-

మం—— చుట్టుకొనబొయ్యేది- కాళ్లుపట్టుకొనబొయ్యేది-

భ—— మహాప్రభో యింత అజాగర్తాగావుంటే కార్యం యెలాగౌతుంది-

మం—— అజాగర్తాకేమంది- నేనిక్కడనుంచి రావడమైనా యెందుకు- ఒక్క నిముషంచూతూ-

భ—— మహాప్రభూ ఒక్కనిముషములోనే యింతపని చేయగలరా.

మం——ఎంతసేపు. నా తెలివితక్కువచేతే యింతవచ్చినది. యెందుకువిచారము-

భ—— బాబూ- రాజుగారు సభకువచ్చినారు. మిమ్మల్నను రమ్మంటున్నారు.

మ—— (మిక్కిలి విచారముతో) రాజుగారికప్పిడే తెలిసిందా- యెవరు చెప్పినారు? ఇంతలో—— ఏమీలేదు వొట్టిదే అని చెప్పవోయివెళ్లి-

భ—— వొట్టిదికాదండి నేనుచూశాను-

మం—— (ఒక్క లెంపకాయగొట్టి) యేమిటిరా చూశావు? నీపిండం.

భ—— (మంత్రికి వెర్రెత్తినది- ఈయనభార్యను బట్టుకొన్నదయ్యమే యీయననూ బట్టుకొన్నదనియెంచి) అయితే ధర్మారావుగారిని పిలుతునా-

మం—— ఆ ఛండాలుని పేరెందుకురా లుచ్ఛా (అని మరియొకదెబ్బగొట్టెను.)

భటుడు—— "దయ్యాలు భూతవైద్యుణ్ణి తిడతవి. ఇది దెయ్యమే" అని నిశ్చయించి రాజుగారి వద్దకుపోయి "మహాప్రభో మంత్రిగారినిగూడా దయ్యంపట్టినది-"

అని చెప్పెను. అప్పటికి రాజుగారు సభామధ్యమున నుండిరి- విజయనగరము మహారాజులుంగారీ పాలకొండమీదికి దండెత్తివచ్చి పట్టణము బైటవిడిసి యొకదూతను బంపిరి. ఆదూత వచ్చి రాజుగారిని జూచి సభ చేయించిన యెడల కొన్ని వాక్యములు చెప్పవలెనన్నందున రాజుగారు సభ చేయించిరి. ఆసభకందరును వచ్చిరిగాని మంత్రిమాత్రము రాలేదు. రాజుగారా మంత్రికి దయ్యము పట్టెననుమాట విని- "ఆయనను పట్టుకొని ధర్మారావుగారి యింటికి గొనిపొండు- ఆయన వదల్చును" అనెను- ఆమాట విని యెనమండ్రు నౌఖరులుపోయి మంత్రిని జూచి "రండి ధర్మారావుగారి యింటికి రండి" అనిరి- ఆ మాటకు మంత్రి కోపగించుకొని యందరిని గొట్టుట కారంభించెను. వారందరును బలవంతముగా బట్టి విరిచికట్టికొనిపోయి ధర్మారావుగారి వీధియరుగుమీద పెట్టి తలుపుతట్టిరి. మంత్రి "నాకు దయ్యము పట్టలేదప్పా- అఘండాలు డింటలేడప్పా" యనుచుండెను- భటులు "నిన్నరాత్రి యెంతోరాత్రిదాకా ఎంతో బాగా మాట్లాడుతూవున్నవారికి విరోధం యెక్కడవచ్చింది- విరోధంలేనిది ధర్మారావుగారి నెందుకు తిడతారు- మనల నెందుకు కొడతారు- గనుక నిజముగా దెయ్యము పట్టినది. ధర్మారావుగారు ఎంతపిలిచినా తలుపుతియ్యకుండావున్నారు- పూజచేస్తూన్నారు కాబోలు" అనుకొనుచుండిరి.

అక్కడ సభలో దూతగావచ్చిన సూర్యప్రకాశరావు పంతులుగారు తొందరపెట్టుచూ "రాజుగారూ- మీమంత్రి యింకారాలేదు- మామహారాజులుంగారు నెలవిచ్చినసంగతులు వినండి- మీరు మామూలుగా మాకు చెల్లించవలసిన కప్పమునకంటె రెండంతలు యింతటినుంచి చెల్లించుట కొప్పుకుందురా సరే- లేనియెడల రేపే యుద్ధమునకు బయలుదేరండి అని చెప్పమన్నారు- ఇందుకేమి జవాబిచ్చెదరు-" అనెను-

రాజు "అయ్యా మా దివానున్ను కొత్తగావచ్చిన మంత్రిగారున్ను ఆలోచన చెప్పవలసియున్నది- ఈసమయమందే దివానుకు దయ్యముపట్టెనట- పోనిండు. మా ధర్మారావుగారు మంచిబుద్ధిమంతులు- ఆయన సలహా ముఖ్యముగా కావలెను. ఆయన సభకురారు- నేనే వెళ్లివచ్చెదను- అందరును గూర్చుండండి-"

అనిలేచి బయలుదేరి ధర్మారావుగారి యింటికి వచ్చెను- మంత్రి రాజుగారిని గూడ జూచి తనమనమున "అదుగో రాజుగారు కూడా వచ్చారు- ఇక నిజం తప్పకుండా చెప్పవలెను- మనము దాచినా దాగదు" అని బిగ్గరగా "మహాప్రభూ! నేను చేసిన ఘోరమే నన్నింతకు దెచ్చినది." అని రాత్రిసంభవించిన వృత్తాంతమంతయు సవిస్తరముగా జెప్పి యిక మీచిత్తమనెను- అప్పుడు రాజుగారా మంత్రి కట్లువిప్పించి ధర్మారావుగారున్న గదికి బోయిరి.

రా--ధర్మారావుగారూ తలుపుతీయండి-మీకేమియు భయములేదు-మేమున్నాము.

ధ — నేను ధర్మారావునుగాను- ధర్మవతిని- మీరు ఒకసభ జేయుంచి యాసభతో చేరియున్న గదిలో నన్ను బ్రవేశపెట్టండి. అంతయు వివరించెదను.

రాజుమిక్కిలి యాశ్చర్యపడి యిదియేమో వినవలెనని యాసభనుచేరియున్న యొకగదియందా ధర్మవతిని ప్రవేశపెట్టెను-

ధ—(ఆగదిలోనుండి) నేనొకకథచెప్పుచున్నాను-అందరు సావధానులై వినుండు.

అని ధర్మవతి తన వృత్తాంతమంతయు పుట్టుక మొదలు నేటివరకు తనకు దెలిసినంతయు బూసగ్రుచ్చినట్లు చెప్పెను-

అప్పుడు విజయనగరమువారి యుద్యోగస్థులగు సూర్యప్రకాశరావుపంతులుగారు "ఆహా చెల్లెలా" యనియొక్క కేకవేసి లేచి యాగది గుమ్మమునకుబోయి లోపలికి బోవకమునుపే అక్కడనే చతికిలబడి నిశ్చేష్టులై యూరకుండిరి.

ఆరోజున వారిసంకల్పప్రకారము సదావృత్తులకొరకువచ్చి పూర్వమునుండి ధర్మారావుగారిని బ్రశంసించుచున్న బైరాగులలో నొకడు పరుగెత్తివచ్చి "యోహో ప్రాణేశ్వరీయని యేడ్చుచు" ఆగుమ్మముమీదబడెను- అట్లే ధర్మారావుగారి ఖ్యాతిని విని కాశీరామేశ్వరయాత్రలకు బోవుచును పోయివచ్చుచును సంభావనలకై వచ్చియున్నవారిలోనున్న యొకపండితుడు లేచివచ్చి "నేటికి నా సంతానమును జూపితివీ భగవంతుడా" యని యేడ్చుచు మనుపేద్చుచున్నవారిలో బడెను.

యుద్ధమునకు సిద్ధముగావలెనని కందకముమీద గట్టియున్న వంతెనదీయించి వేయుటకై కారాగారమునుండి దేవిడీయెదుటికి దెచ్చియున్న యపరాధులలోనొకడు వీరివైపు జూచుచు వెక్కివెక్కి యేడువసాగినందున, ఆ రాజభటులలో నొకడు దయతలచి వానినిచ్చటికి గొనితెచ్చెను-

ఈ యందరి యేడ్పులతోను లోపలినుండి ధర్మవతి యేడ్పుచేరి గొప్పన నొక ధ్వనిపుట్టెను. ఈధ్వని విని సభవారందరు నిది యొక యింద్రజాలమా యని భ్రమపడి చూచుచుండిరి-

ఆతొలినాటి సాయంకాలమున వెనుకబస గ్రామములో సూర్యప్రకాశరావుగారి వంటలవానికి ఆకస్మికముగా వ్యాధివచ్చినందున క్రొత్తగా వంటకు కుదిరిన యొక ముసలి ముత్తైదువ ఆ సమీపమున నెదురుగానున్న యొకయింట సూర్యప్రకాశరావుగారిచేత నేచేయబడిన బసలోనుండి చూచుచు రాత్రినుండియు తన పెద్దకొమారుడేమోయని యనుమానించుచున్నందున నిప్పుడు బాగుగ పరికించి యందరి వృత్తాంతములను గ్రహించి మోదుకొనుచువచ్చి ధర్మవతియున్న గదిలోనికిబోయి కూతురాయని యేడువసాగెను- ఇట్లు కొంతవరకీయేడ్పులు జరిగెను, రాజుగారికేమియు దెలియనందున విస్మితులై యందరి నూరడించి కారణమడిగిరి-

520 (సశేషము.) ఖండవిల్లి-రామచంద్రుడు.

మృచ్ఛకటికము. ౪౩౭-పుట శేషము.)

చారు— (నికరుణముగా సువిమలచాంద్రమో॥ ది చదువుచున్నాఁడు)
చాం— ౨- ఓరే! మళ్లీ చాటింపురా!
చాం— ౧- (అట్లు చేయుచున్నాఁడు)
చారు— క. వ్యసనకృతానార్యమ్మగు
దెసనాపాలఁబడె నేనె తెగనోచితి న
ద్దిసరే నాచేనాయ
న్మసంపఁబడెన నేఁడు ఘోషమదివెతకుఁడుపుర౯.

(ఇంతట మేడమీఁదఁగట్టివేయఁబడిన స్థావరకుఁడను చేటుఁడు. ప్రవేశించుచున్నాఁడు)

స్థా— (ఘోషణమునువిని భయవివశుఁడై) ఏమీ! ఏపాపము నెఱుంగని చారుదత్తునా చంపుచున్నారు! అయ్యో! నన్ను నాసామి గొలుసుతోఁ గట్టిపెట్టినాఁడే! కానీ! బిగ్గఱగా నఱచెదను- అయ్యా- అయ్యా- వినుండి- వినుండి- ఇప్పుడింటిలోఁ బాపాత్ముఁడనగు నాచేతఁ బ్రవహణ పరివర్తనముచేతఁ బుష్పకరండక జీర్ణోద్యానమునకు వసంతసేన గొంపోఁబడినది. పిమ్మట మాయెకిమీఁడు తనకై యామె మవలుగొనమిని బాహుపాశ బలాత్కారముచే నామెను జావబాదినాఁడు. కాని- పుణ్యాత్ముఁడీయన యేమి యెఱుఁగఁడు సుండీ— అయ్యో- మిగులదవ్వౌట నామాటలెవ్వరికిని జెవుల కెక్కకున్నవి- ఇందులకేమిచేయుదును? నేనే క్రిందికిదుమికిపడెదను. నేనట్లుచేసితినా చారుదత్తునిగారికిఁ జావుదప్పును. కానీ- ఈ ప్రాసాదబాలాగ్ర ప్రతోళికనుండి జీర్ణ గవాక్షముగుండ గుభాలుననుఱికెదను. నేను జచ్చినామేలే, కులపుత్ర విహగములకెల్ల వాసపాదపమగు నీచారుదత్తుఁడుగారు చావకున్నఁ జాలదే? ఇదెకాక, యిందుచే నేను మ్రందితినా నాకుఁ బరలోకమరచేతిలోనిదే కాదే? (అనుకొంచు నెమ్మను గ్రింది కొఱఁగించె) ఆశ్చర్యము- నేను జావలేదే? నాదండనిగ్గడము భగ్నమయ్యెఁబోనీ. ఆ చాండాల ఘోషముకై పరుగువాఱెద (చూచిచేరి) ఓసీ- ఓసీ- చాండాలురారా- నాకు దారియీయండి- దారి- దారి-

చాం— ౨- ఓరె- ఎవఁడురా దారి యీయుమని వేడుకొంచున్నాఁడు-
చేటు— వినుండి- (అనుచు వెనుకటిదే తిరిగి యఱచుచున్నాఁడు)
చారు— అహో- ఏమి నాపుణ్యము-

మృత్యుచేఁబాశమునలాగి యీడ్వఁబడుచు,
డీలువడి నేను మిడికెడు కాలమందు
వానవఱపున కెండినపైరుమీఁద
ద్రోణమేఘముదిగినట్లుతోఁచె నెవరో.

ఓయీ- అయ్యా- మీరందఱును విన్నారా?

క. వెలవను మరణము వలనను
గోలతపడియె యశమటంచుఁ గుందెదమదిలో
మలిచావు పుత్రజన్మము
తెలఁగున ననుసౌఖ్యమెట్టిదే శద్ధతమై.

ఇంకొకఁడు—

క. తనకేమిపగలుపూనని
ననుతృణద్రాత్యల్పబుద్ధి నారీవధదూ
షణయుక్తుఁడు తెగి దూషిం
చెను విషదిగ్ధాస్త్రమునను జేద్వేలు చక్రియన్.

చాం— స్థావరకా- నీవుసత్యమే యాడుచున్నావా?

చేట— సత్యము- ఎవ్వరికైన నిది చెప్పిపోయెదనని ప్రాసాదబాలాగ్రప్రతోళికయందు నన్నుఁ గట్టిగొలుసులతోఁ గట్టిపెట్టఁగా నిదె త్రెంచుకొని దుమికి పఱతెంచితిని

[శకారుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

శకా— (సహర్షముగా)

తురగవల్గనరగడ. మీనుపొగుపులెత్తుపప్పు మెదిపికూరదింటిగాదె
పూనివగరుపులుసులెక్క పాలసున్నూరగూర లేదె
పేరుగల్గినవరికూడు జెల్లపచ్చుపానకానఁ
గోరినంతయారగించు కొంటిఁగాదె నాగిరాన.

(చెవియొగ్గి) అచ్చా- చండాలవాక్కుల స్వరసంయోగము కంచువాయించినట్లే ఖంగు ఖంగుమంచున్నదిగదా- ఆతీరుననే యివిగో వధ్యడిండిమశబ్దము లేమి పటహానుల చప్పుళ్లేమి చెవులుచిల్లులు వుచ్చుచున్నవి- ఇదియంతయు నెందులకో- ఆలోచింపఁగాఁ దెలిసినది- దరిద్రుఁడగు నా చారుదత్తకుని వధ్యస్థానమునకుఁ దోడుకొని పోవుచున్నారు కాఁబోలును- కనుకఁ జూచెదంగాక- శత్రువినాశము నందు నాహృదయమునకు మహాపరితోషము కలుగుచున్నదిగదా- ఇదిగాక మరొక్కటి విన్నానుగూడ- శత్రువు చంపఁబడుచుండఁగాఁ గన్నులారఁ జూడనోచినవానికి నింకొక జన్మాంతరమందుఁగంటిరోగము రాదఁటా- విషగ్రంధి గర్భముంబ్రవేశించి వెలికిరాఁగొట్టుకొను కీటకమువలె నంతరము వెదుకుచు వెదుకుచున్న నాకు నేఁటికి దరిద్రగొట్టు చారుదత్తుని వినాశము దొరకినదిగదా- ఇప్పుడె నాదగు ప్రాసాదబాలాగ్రప్రతోళిక పైకెక్కి నా పరాక్రమమును గన్నులపండువుగాఁ జూచుకొందును- అయ్యో-

ఏమియిది- దరిద్రగొట్టైన యీ చారుదత్తుఁడు వధ్యమానుఁడుగాఁగా నింత జన సమ్మర్దమ్మెట్లైనే- ఇంక మావంటి ప్రవరులు వరమానుషులు తలగొట్టి వధింపఁ బడఁగలరేని యప్పటిలో నెట్లుండునోగదా- (చూపునిగుడించి) ఏడీ- ఇఁడుగో వాఁడు- మత్తగిల్లన క్రొత్తగిత్త సత్తువరొత్తుకొన హత్తుకొంచు దక్షిణంపుదిక్కు నకుంగొంపోవఁబడుచున్నాఁడు- సరెగాని- ఇదియేల మాసొత్తైన ప్రాసాదబాలా గ్రప్రతోళికకుఁ గుఱుంగటు నీఘోషణమాగినది- ఆపఁబడినదిగూడ- (విలోకించి) ఏమిటీ- మా చేటుఁడు స్థావరకుఁడు నిటలేఁడే? వీఁడంజేగి మంత్రభేదమేమియుఁ జేయఁడుగదా- కనుక మునుముందుగా వీనిని వెదకెదనుజూడు- (అనుచు దిగి చేరఁబోవుచున్నాఁడు.)

చేటు—— (చూచి) భట్టారకులారా- ఇఁదుగో- ఆయనే వచ్చినాఁడు-

చాం—— క. జరుగుండియవల- నూకుం
డెరువిండీ- నాకిటులను డెఱవకమాయుం
డరుగుఁడీతూష్ణీకత
నరుదెంచెడు నెద్దిదయిన యవిసాణంబై.

శకా—— ఓరీ- ఓరీ- తావిండి- తావిండి- (చేరఁజని) పుత్రకా- స్థావరకా- చేటకా- పోవుదమురారా-

చేటు—— ఛీ- పో- అనార్యా- వసంతసేనను జంపినతరువాతఁగూడ నీకుఁ బరితోషము గల్గలేదా? అంతకుఁబోక యిపుడు ప్రణయి జనకల్పపాదపమగు నీయార్యచారు దత్తునిని సైతముద్రోహింపఁ బాల్పడితివిగా-

శకా—— లేదు- రత్నకుంభ సదృశుఁడనగు నేనేమి స్త్రీని జంపుటేమి?

అందఱును—— అయ్యయ్యో! నీవేచంపినావు- చారుదత్తుఁడుగాదు-

శకా—— ఇట్లు వాదించువాఁడెవ్వఁడు?

అంద—— (చేటుంజూపి) ఇఁడుగో- ఈపుణ్యాత్ముఁడు-

శకా—— (భయముప్పతిల్ల నపవారితముగా) అకటా- నా చేటుఁడు స్థావరకుఁడేనా? వీనిని గట్టిగాగట్టి పెట్టనైతినా? వీఁడేగదా నాచేసిన యకార్యమును గన్నులారఁ జూచిన సాక్షి- (ఆలోచించి) అయితే ఈపనిచేసెదను (ప్రకాశముగా) ఉళక్కి- ఉళక్కి- భట్టారకులారా- యీ మాచేటుఁడయ్యో- సువర్ణచోరికచేయఁగా బట్టు కొని తన్నిచావబాది కట్టిపెట్టితిని దానికై పగబట్టి యేమేమో వాఁగిననదియెల్ల సత్యమెట్లగు? (చాటుగాఁ జేటునికిమురుగిచ్చి స్వైరకముగా) పుత్రకా- స్థావరకా- ఇది కైకొని యింకొకరీతిం బలుకుము రా-

చేటు— (పుచ్చుకొని) చూడుఁడండి- అయ్యలారా- ఇదిచూడుఁడండి- ఆహా- సువర్ణముచే నన్నుబ్రలోభింపఁజేయఁజూచుచున్నాఁడు-

శకా— (మురుగులాగుకొని) ఇదిగో ఆ సువర్ణము- ఇది ముచ్చిలించిన కారణముననే వీనింగట్టిపెట్టితిని- ఏమిరా- చాండాలురారా- ఇఁడుగో- వీనిని సువర్ణభాండారమున నియోగింపఁగా నాసొమ్ము దొంగిలించినాఁడు గనుకఁ జంపికొట్టితిని. నా మాటలు నమ్మరేని వీనివీపు చూడుండిరా-

చాం— ౨- (చూచి) లగ్గే చెప్పుచున్నది- చేటుపృష్ఠము బాడెలువడ్డది- ఇంతటి పని జరిగినపుడు వీఁడు పగపట్టి యెంతలెంతలు చేయఁడు-

చేటు— అయ్యయ్యో- నేనేమిచేసెదను- నాదాసభావముచే నామాటలునమ్మికకెక్కకుండనున్నవిగదా- (జాలిపడి) ఆర్యా- చారుదత్తుఁడుగారూ- నావిభవమింతటిదే-
(అని పాదములమీఁదఁబడుచున్నాఁడు.)

చారు— (సకరుణముగా)

ఉ. శీలసుధర్మబాంధవముచే గతముండరయంగఁబోవకే
చాలునులేవయా యెప్పుడుసాధులుగూలిన నొచ్చువాఁడ- నన్
లీలనుమిత్తినుండి వదిలింపఁగఁ జెన్నతనంబుచేసితౌ
చాలమనాకు దైవమిటుఁజాలిన చేదియుఁజేయకుంటివే?

చాం- ౨— భట్టకా- ఈచేటుని నొక్కుతన్నుదన్ని యవతలకుఁ గొట్టుమురా-

శకా— ఓరే- వెడలిపో- (అని వెడలనడిచినాఁడు) ఓరీ- చండాలురారా-ఎందుకురా తడయుచున్నారు- వీనింజంపివేయుండిరా-

చాం- ౨- ఇంతకంటెఁదొందఱగాఁగావలసెనేని మీరుచేతిమీఁదుగానె చంపుండయ్యా-

పిల్లవాఁడు (రోహసేనుఁడు) — ఓరీ- చాండాలురారా- నన్నుఁ జంపుండీ- మా నాయనగారిని విడువుండీ-

శకా— కొడుకుతోఁగూడ వీనింజంపుండిరా-

చారు— ఈమూర్ఖుని చూడక్కకంతయును జెల్లుబడియగుచున్నది- కనుకఁ బోరా అబ్బాయీ- తల్లియొద్దకుఁబోరా-

రోహ— నేనుబోయి యేమిచేయుదును?

చారు— క. తల్లినిదోఁకొని యిపుడే
వెళ్లుమి యాశ్రమమునకును- బితృదోషమునం
బిల్లఁడయిఁకమీఁదట వా
టిల్లంగానీకు నీకు దెప్పరపుగతుల్.

కనుక వయస్యా- వీనిఁగొనిచనుమా-

విదూ— ఓయీ- వయస్యా- నీవు లేనిది నాకుఁబ్రాణాలు నిలుచునని యీ యింత కాలానకుఁ దెలిసికొన్నావు?

చారు— వయస్యా- స్వాధీనజీవితుఁడవగు నీకుఁ బ్రాణపరిత్యాగము యోగ్యము గాదసుమీ-

విదూ— (తనలో) ఔను- ఇది యుక్తముగాదు- అయినను బ్రియవయస్య విరహితుఁడనై ప్రాణములు ధరియింప శక్తుండఁగాను గావునఁ బిల్లని దల్లియగు పొయిత చెంతఁజేర్చి మేనువోకార్చుకొని నాగాదిలిచెలినివెనువెంటనె యరిగెదనుజూడు- (ప్రకాశముగా) ఓయీ-వయస్యా- వీనిని శీఘ్రముగానింటికింగొంపోయెదను-(అని గొంతుపట్టుకొని కాళ్ళపైఁబడెను. పిల్లఁడు నేడ్చుచుంబడియెను)

శకా— ఓరీ- ఇదే నేనుజెప్పుచున్నానే- 'చారుదత్తుని సపుత్రకముగాఁ జంపివేయుండిరా' అని-

చారు— (భయపడునట్లు గాన్పించుచున్నాఁడు)

చాం— ౧- చారుదత్తునిని సపుత్రకముగాఁ జంపుండియని మాకు రాజ్ఞ గాలేదు- కనుక- పొటిపో- ఓరి- అబ్బాయీ- పొటిపో- (అని వెడలఁబంపిరి)

చాం— ౨- ఇదె మూఁడవ ఘోషణాస్థానమునకుఁ జేరుకొన్నాము- డిండిమము గొట్టుండిరా- (తిరిగి ఘోషణము చాటుచున్నారు)

శకా— (తనలో) ఏమి- చూచితివా- ఇవియెల్లఁ బౌరులునమ్ముచున్నారుగారా? (ప్రకాశముగా-) ఓరె-చారుదత్తా- ఓరీ-వటుకా- ఇంతమంది పురజనమును నమ్ముచుండలేదా- కనుక నీ నాలుకతోనే యొక్కసారి 'నేనేవసంతసేనను జంపినవాఁడ' నని చెప్పుడు-

చారు— (మిన్నకుండెను-)

శకా— ఓరీ- చండాలా- మనుష్యా- ఈ చారుదత్తవటుకుండు మాటాడఁడు. కావున జర్జర రవముతోడి వెదురుశంఖలముతో బాదిబాది యనిపింపుండిరా-

చాం— (ప్రహరింపఁబోడఁగి) ఓ- ఓ- చారుదత్తా- చెప్పు- పలుకు-

చారు— (సకరుణముగా)

మత్తకోకిల. ఇంతదుఃఖమహార్ణవంబున నిట్లుగూలిననాకుఁ గా
సంతత్రాసము లేదు నెమ్మది కార్తి రాదు విషణ్ణతన్
బ్రంతమాడ్చు జనాపవాదపువహ్ని యొక్కటినన్నునే
నింతినాప్రియఁజంపినానని యెట్లుచెప్పెదఁదప్పుగా.

శకా— (వెనుకటట్లె)

చారు— ఓయీ- ఓయీ- పౌరులారా-

క. పరలోకంబిసుమంతయు
నరయంబోవని నృశంసుఁడగు నాచేతన్

శకా— పొరిగొనఁబడెనా?

చారు— ఇట్లగు-

చాం- ౧— ఓరీ- ఈదినమున వధ్యపాలిక నీవంతెగాదురా?

చాం- ౨— ఓరె- నీదిరా-

చాం- ౧— ఓరె- కమ్మవ్రాసి చూచుకొందమురారా-

(అని బహువిధములుగా లెక్కలువ్రాసి చూచుకొనిరి)

చాం- ౧— నేటివధ్యపాలికవంతు నాదయ్యేనేని, సరె-ఒక్కముహూర్తము సేఁపుఁగురా-

చాం- ౨— ఎందునిమిత్తము?

చాం- ౧— వెనుక మాయయ్య స్వర్గమేగువాఁడు నన్నుఁబిలిచి "ఓరీ- నాయనా- వీరకా- ఎప్పుడైన వధ్యపాళినీపాలఁబడెనా వధ్యునివెంటనే హఠాత్తుగాఁ జంపఁ బోకుమా" యనిచెప్పి మరెవెళ్లెను.

చాం— ౨- ఓరీ- ఎందునిమిత్తమట్లుచెప్పెనో-

చాం— ౧- ఎప్పుడైనను ఎవ్వరైనను సాధువు డబ్బిచ్చి వధ్యుని విడింపవచ్చును— ఎప్పుడైనను రాజునకుఁ బుత్రుఁడుకలిగిన నావృద్ధిమహోత్సవముచే సర్వవధ్యులకును మోక్షము దొరకఁదగును- ఒకానొకప్పుడు హస్తికట్లూడ్చుకొని విడివడఁగా నాసంభ్రమమందు వధ్యుఁడు విడుదలగాంచును- లేదా- ఎప్పుడో యొకప్పుడు రాజులే మారుదురు. అప్పటిలో వధ్యులెల్లరకును విడుపులే విడుపులు-

శకా— ఏమీ- ఏమిటీ. రాజు పరివర్తమే యగునుగా?

చాం— ఓరె- వధ్యపాలికకు లేఖవ్రాసికొందమురా-

శకా— ఓరీ- శీఘ్రముగాఁ జంపుండిరా చారుదత్తుని- (ఇట్లనుచుఁ జేటుఁజేతంబట్టుకొని యేకాంతమున నిలఁబడె)

చాం— ఆర్యా- చారుదత్తయ్యా- రాజనియోగముగదా యపరాధము చేయఁబోవుచున్నది- చండాలురమగు మేముగాదుగదా- కనుక స్మరించుకోఁదగ్గదే దేని స్మరింపుకోవయ్యా-

చారు— ఉ. భాగ్యవిహీనతంబ్రబలవాగ్యుత పూరుషవాణిబల్మిచే
యోగ్యతలేని నాదెసనిఁ గొక్కటిధర్మవుచిక్కెనాస్వరా

భోగ్యపదస్థయైని తరభూతిసమేతయు నైనయట్టి సా
భాగ్యవతీలలామ నిజభావముచేతఁగలంకదీర్చెదున్.

ఓయీ- ఎక్కడ నేనునిలఁబడవలసినతావు?

చాం—(ఏట్టయెదుటఁజూపి) ఓరీ- ఇదిగోఁగనఁబడుచుండలేదా దక్షిణపుమసనము దీనింగాంచి వధ్యులందఱును గుభాలునఁ బ్రాణాలువదలెదరే- చూడు- చూడు-

క. సగము కళేబరమదిగో
దిగలాగెడు జాడఁజూడు దీర్ఘపునక్కల్
సగమదిగో శూలలగ్నం
బగుదెంచెఁ బండ్లుదెఱచి యట్లైనగుచున్.

చారు— అయ్యో- మందభాగ్యముకతనహతుండనైతింగదా- (అని సావేగముగాఁ గొట్టుపైగూరుచుండెను)

శకా—నేనెందుకుఁ బోయెదను? చారుదత్తుంజంపుచుండఁగాఁ జూచుచుండెదంగాక ఏమీ- అక్కట! కూర్చుండఁబెట్టినారూ-

చాం— చారుదత్తయ్యా- ఏమి? భీతిల్లెదవయ్యా-

చారు— (దభాలునలేచి) మూర్ఖా-

క. వెఱవను మరణమువలనను .... (అని తిరిగిచదివెను.)

చాం— అయ్యా- చారుదత్తయ్యా- గగనతలమునఁ బ్రతివసించెడు సూర్యచంద్రమసులుగూడ విపత్తిఁబొందుచున్నారు. ఇట్టిన మరణభీరుకులగు మానవజనులమాట యేమిచెప్పవలెను? లోకములో నొక్కడు లేచువాఁడు పడిపోవును- పడిపోవువాఁడె లేచును. మరి- బట్టనేలరాలి యెగిరినట్లె పీనుంగునకునుబడి లేచుట ధర్మమయియున్నది. ఇదియెల్లమదిలోఁగుదుర్చుకొని మనసును నిబ్బరపఱ్ఱుకోవయ్యా- (ఒఱడోరులతో) ఇదె నాలవచాటింపుఁజోటు- కావున బిగ్గఱఘోషింతముపట్టురా-

(వెనుకటట్లు వెల్లునజాటించిరి)

చారు— ఓసీ- ప్రియురాలా- వసంతసేనా-

చ. సువిమలచాంద్రదీధితుల .... (మొ॥ తిరిగిచదువుచున్నాఁడు)

[అంతట ససంభ్రమురాలయి వసంతసేనయును భిక్షువును బ్రవేశించుచున్నారు.]

భి— ఆశ్చర్యము- అస్థానపరిశ్రాంతయగు వసంతసేనికంగొని తెచ్చుటలో నాకుఁ బ్రవ్రజ్య యెంత యనుకూలించెను- ఉపాసికా- నిన్నెచ్చటకుంగొంపోవవలెను?

వసం— ఆర్య చారుదత్తునిలోఁగిటికే- మృగలాంఛనుని యెదుటఁగుముదినిరాత్రిల్లున ట్లాయన దర్శనమువలననే నేనానందపడునట్లు గూర్పఁదగును-

భి— (తనలో) ఏమార్గముచేతఁ బ్రవేశించెదను? (ఆలోచించి) రాజమార్గముచేతనే ప్రవేశించెదను- (ప్రకాశముగా) ఉపాసికా- వమ్మి- ఇదె రాజమార్గము- (విని) ఏమియిది? రాజమార్గమందు మహాకలకలము వినఁబడుచున్నది.
వసం— (ఎదుటఁజూచి) ఏమీ- ముందుచూడు- ఎంతెంతో జనసమూహము- అయ్యా- ఇదియెల్ల నేటికో యెఱుంగుదువయ్యా- వసుంధరయెల్ల విషమభారాక్రాంతమయ్యె- ఉజయిని యేకవాసోన్నతయగుచుఁగానవచ్చెడు.
చాం— ఇదె పశ్చిమ ఘోషణాస్థానము- కనుకఁజిట్టచివరకు డిండిమము గొట్టుండిరా- ఘోషణముం బిగ్గఱగాఁ జాటింపుండిరా- (అట్లుచేసి) ఓ- ఓ- చారుదత్తయ్యా- మమ్ములోఁగొనియందుకో- వెఱవకుమీ- చెచ్చెఱనే పొరివుచ్చెదములే-
చారు- భగవతులగు దేవతలారా-
భిక్షు— (విని సంభ్రమముతో) ఓసీ- ఉపాసకురాలా- నీవేమొ చారుదత్తునిచేఁ జంపఁబడితివని చారుదత్తునింజంపఁ గొంపోవుచున్నారుసుమ్మా-
వసం— (ససంభ్రమముగా) ఆయ్యో? నాపాపము- అయ్యో- నాకర్మము- దురదృష్టవంతురాలనగు నామూలముగాఁ జారుదత్తుడుగారు చంపఁ బడుచున్నారా- అయ్యా- త్వరితముగాఁ ద్వరితముగా దారిదీయవయ్యా-
భి— ఆర్య చారుదత్తుఁడు జీవనములతో నుండగానే నూఱడింతువుగాని యుపాసికా- త్వరపడుమీ- త్వరపడుమీ- అయ్యా- అయ్యా- దారియిండి- సందిండి-
వసం— సందు- సందు-
చాం— ఓచారుదత్తయ్యా- స్వామినియోగముదిసమూతప్పిదము- కనుక స్మరింపఁ దగ్గదేదేని స్మరియించుకో-
చారు— వెక్కేల? "భాగ్యవిహీనతం........" (చదువుచున్నాఁడు)
చాం— (ఖడ్గముదొడిగి) అయ్యా- చారుదత్తయ్యా- ఉత్తానుఁడవై సమముగా నిల్వవయ్యా- ఒకేప్రహారముచే నిన్నుఁజలద్రెంచి చిటికలో స్వర్గానకుఁ బంపెదముగాని-

(చారుదత్తుఁడు నట్లె నిలుచుండెను)

చాం— (ప్రహరింపనెంచి కత్తినేలపై జారిపడుటచూచి) ఆహా- ఏమియిది-

క. పిడికిటఁ బిడికిటనాడియం
బడియుసహోషమ్ముగాను బడెనొండలకో
పుడమిపయిఁ గయిదువిదియా
పడుపున వెఱవుచ్చిపిడుగువలె దారుణమై.

ఇది యిట్లు వాటిల్లుట నిపుడు చారుదత్తయ్య చంపఁబడఁడని తలంచెద-భగవతీ- సహ్యవాసినీ- ప్రసాదింపు- ప్రసాదింపు- చారుదత్తయ్యకు మోక్షము కల్పించితివేని యపుడు చండాలకులమెల్ల నీవనుగ్రహించినట్లె-

చాం- ౨— మన కాజ్ఞయిచ్చినచొప్పున నడపింతమురా-

చాం- ౧— కానీ- అట్లె చేయుదమురా-

(అని యిరువురును జారుదత్తుని శూలమున నారోపింపఁజొచ్చిరి.)

భిక్షు- వసం— (చూచి) అయ్యా- అయ్యా- అట్లువలదు- అట్లుచేయకుండి- అయ్యా- ఏమందభాగినికారణమున నీయన యిట్లు చంపఁబడుచున్నాఁడో యది నేనే-

చాం— (చూచి)

క. వేనలిమూఁపున వ్రేలఁగ
చానయెవతొ చేతులెత్తి చాపకుఁడనుచున్
వీనులుబద్దలుగాఁగాఁ
దానిట నరుదెంచెనిదిగొ త్వరత్వరపడుచున్.

వసం— ఆర్య- చారుదత్త- ఏమియిదియెల్ల? (అనియురస్సునంబడియెను)

భిక్షు— ఆర్య- చారుదత్త- ఏమి యిది? (అని కాళ్లపైఁబడియె)

చాం— (సభయముగాసమీపించి) ఏమీ- వసంతసేనమ్మా- పోనీ- మేమును సాధువుం జంపక బ్రతికిపోయినాములే-

భిక్షు— (లేచి) బ్రతుకునా చారుదత్తుఁడు- ఓరీ?

చాం— నూరేండ్లు బ్రతుకఁగలఁడయ్యా-

వసం— (సహర్షముగా) చచ్చిబ్రతికినదాననైతిఁగదా-

చాం— కనుక నీ వృత్తాంతమును యజ్ఞవాటమందున్నరాజుగారికి నివేదింతమురారా- (అని నిష్క్రమింపఁబోగా)

శకా— (వసంతసేనంజూచి గుండెలదరి) ఎవ్వరయ్యో- ఈ గర్భదాసికి జీవనలెవ్వఁడిచ్చినాఁడురా- నాప్రాణాలు పైకి లేచిపోవుచున్నవే- కానీ- పాఱిపోయెదను- (అని యుఱుకఁజొచ్చె)

చాం— (చేరఁబోయి) ఓరె- విను- మనకురాజాజ్ఞయిది- ఎవ్వనిచే నీయమ చంపఁబడెనో వానిఁజంపుమని-సరెకదా- ఇప్పుడు రాష్ట్రియశ్యాలునే చంపుదము రారా- (అని నిష్క్రమించిరి.)

చారు— (సవిస్మయముగా)

క. మిత్తిపెనువాతనప్పుడ
మొత్తంగా గత్తిదూసి మొనసినవేళన్
బొత్తిగ వఱపగుపైరున
కెత్తిన బలుపంటవాన యీయమయెవతో

(చూచియు)

క. రెండవ వసంతసేనయొ
మెండుగ నాయమయె పుడమిఘఁటికిదివమం
దుండిడిగెనొ- మదిభ్రమనెనొ
శౌండయగు వసంతసేన చావేదిదిగో.

కాదేని— క. ననుబ్రదికింపఁగస్వర్గం
బున నుండియు నామెయిట్లు పుడమికిడిగెనో
పనివడి యప్పోలిక దా
ల్చిన యింకొక్కరితయొక్కొ చివరకుఁదలఁపన్.

వసం— (కాలఁకులూరఁబాదములపైఁబడి) ఆర్య చారుదత్తుఁడుగారు- దానసే నేను పాపాత్మురాలను- నా కారణముననే కాదా మీకిప్పుడీయసదృశావస్థపట్టినది-

తెఱలో— ఆశ్చర్యము- ఆశ్చర్యము- బ్రతికియేయున్నది వసంతసేన- (అని యందఱును బలుకుచున్నారు.)

చారు— విని హఠాత్తుగాలేచి నిమిరిసుఖానుభవమభినయించుచుఁ గన్నులుమూసికొని హర్షముపై మాటడగ్గుత్తవడ ప్రియురాలా- వసంతసేనవా నీవు-

వసం— ఆమె నేను మందభాగ్యురాలను-

చారు— (నిరూపించి సహర్షముగా) ఏమీ- వసంతసేనయే- (సానందముగా)

క. అత్యంతబాష్పధారల
నిత్యస్నపనంబొసంగి నిజకుచములకున్
బ్రత్యంత విద్యవలెనను
మృత్యువు పెనువాతఁదప్పి మిడుకఁగఁజేసెన్.

ప్రియురాలా- వసంతసేనా-

ఆ. వె. నీనిమిత్తమిట్లు నేఁడుగూలెడునాదు
మేని ముక్తిడేఁగనెచ్చెలీవ
చచ్చిగూడ వల్లివచ్చెదు నుసురుతోఁ
బ్రియసమాగమంబు విలువయెంతొ.

మఱియు, ప్రియా- చూడు-

తే. గీ. ఇదిగో- పెండిలికొడుకున కెఱ్ఱబొట్టు
కూర్చెనిదె దండ పెండిలికూఁతురాక
కొఱఁతబడువాని చాటింపుఘోషలెల్లఁ
బెండ్లిడోళ్ల యులివులతోఁ బెనఁగెనెనసి.

వసం— అతిదక్షిణతతో మీరిట్లు వ్యవసితము చేయుటేల?

చారు— ప్రియా- నీవు నాచేఁజంపఁబడ్డదానవని-

క. తొల్లిటిపగమదిఁ గూరుచుఁ
జెల్లుబడులుగల్గు దాయచే నరమునం
డొల్లఁగువానిచే నిటు
దొల్లింపఁగఁబడితిఁ గొంత మరదృష్టమునన్.

వసం— (రెండు చెవులును మూసికొని)
అయ్యో- ఎంతపాపము- వానిచేతనే చంపఁబడితినే- రాజశ్యాలునిచేతనే-

చారు— (భిక్షుం జూచి) వీరెవ్వరు?

వసం— ఆయనార్యునిచేఁ జంపఁబడి- యీయార్యునిచే జీవముంగంటిని-

చారు— అకారణబంధువులగు మీరెవ్వరండి-

భిక్షు— అయ్యా- నన్ను మీరానవాలుపట్టలేకుండనున్నారు- మీయొద్దఁ జరణసంవాహనము నిరంతరముచేయు చింతగల్గిన సంవాహకుఁడను పేరటిసేవకుండను. జూదగాండ్రు నన్నుఁబట్టుకోఁగా మీయాత్మీయుఁడనని యీయుపాసిక నన్నలంకార పణమిచ్చికొని విడిపించెను. ఆజూదపు నిర్వేదముచేత శాక్యశ్రమణకుండనైతిని. ఈయమ్మయు గూడుబండి పొరఁబాటునమాఱి పుష్పకరండక జీర్ణోద్యానమునకుం గొంపోఁబడి యాయనార్యునిచే 'నన్నొల్లవా' యని బాహుపాశ బలాత్కారముచేఁ జంపఁబడి నాకుఁగనంబడియెను.

తెఱలో— కలకలము-

తరల. వృషభకేతుఁడు దక్షుజన్మము వీటఁబుచ్చుచు గెల్చుతన్
విషధరాత్మజ షణ్ముఖుండును ప్రీల్చి క్రౌంచుని హెచ్చుతన్
విషమనేత్రుని కొండదాఁకను బృథ్వియెల్లవిశాలమున్
ముషితశత్రువరేణ్యుఁడార్యకముఖ్యుఁడింతట నేలుతన్.

(దభాలున బ్రవేశించి)

శర్విలకుఁడు—

ఉత్సాహ. కుచ్ఛితంపు జేనిఁ బాలుపడిఁ గూర్చి వానిరా
లచ్చియందు నార్యకుని విలాసమొప్పనిల్పి నేఁ
డచ్చుగాను శేషభూతమౌ తదాజ్ఞమోచుచున్
వచ్చితినిటఁ జారుదత్తు వ్యసనముం దొలంపఁగాన్

చ. రిపువును జంపి మంత్రిబలరిక్తునిఁ బౌరులనూఱడించి తీ
యపలుకులం బ్రకర్షమున నైంద్రపదంబును బోలునీ సమ
గ్రపు వసుధాధిరాజ్యమును బ్రాప్తముఁ జేసితి నార్యకప్రభున్
గపటజయంబు భూమిఁ జిరకాలము నిల్వదు సూ తలంచినన్.

(అగ్రభాగమున నిరూపించి) ఇందు జనపద సమవాయము గలదే- అతఁ డిందుండఁ జనుఁ. అవును గాని యార్యకక్షితిపతిగారి ప్రభుత్వారంభము చారుదత్తుని జీవితప్రాప్తివలన నెంతెంతో సఫలమయ్యెం గదా- (సత్వరముగా సమీపించి) అవతలఁ బొండి- పాఱి పొండిరా- జాల్ములారా- (చూచి సహర్షముగా) ఇరుగో- చారుదత్తుఁడుగారు వసంతసేనతోఁ గూడి సుఖమున్నారా? మాస్వామి మనోరథములు సంపూర్ణము లయినవిగదా!

శా. అమ్మా! యెంతటి భాగ్యమయ్యె! వ్యసనవ్యాకీర్ణమౌ లోఁతు సం
ద్రమ్మందుండి సుశీలతాగుణధృతిన్ బావన్ వలెం దేల్చెనీ
కొమ్మ గాదిలి మేలిబంతి కడుఁ బెక్కుల్ నాళ్లకుం గంటిఁ జం
ద్రు ముక్తుం గ్రహణంబునుండి వలెఁ దోడ్తో వెన్నెలల్ గాయఁగా.

సరే- మహాపాతకములు చేసియున్న నేనిట్టి పుణ్యాత్ము నెట్లు చేరఁబోవఁ దెగుదును? ఆర్జవ మన్నియెడల వెలుఁగును- (ప్రకాశముగాఁ జేరఁబోయి దోసిలివట్టి) అయ్యా- చారుదత్తుఁడుగారూ!

చారు— ఓయీ- నీవెవరవు?

శర్వి— క. కన్నమిడి మీఁదు లోఁగిటఁ
దిన్నగ న్యాసాపహరణధృతిఁ గొంటిని ము
న్నన్నే మహాదురితముల
నన్నఁ గలుచు నేఁడు మిమ్ము శరణముఁ గంటిన్.

చారు- సఖీ! అట్లుగాదు నీవు నాకిదె ప్రణయము కావించితివి! (అని మెడచుట్టి యలమెను.)

శర్వి— ఇంకొకఁడు-

తే. గీ. కులము భూనమ్ము రక్షింపఁ దలపుఁ గొనుచు
నార్యవృత్తము నీకొను నార్యకుండు

పాలకుని దురాత్ముని యజ్ఞవాటమందుఁ
బశువును బోలెఁ బొరివుచ్చెవహావ- నేఁడు.

చారు— ఏమీ?

శర్వి— క. నీబండియెక్కి పఱచుచుఁ
దాఁ బీతున నీదుచాటుదాటిన వాఁడే
శ్రీబల్మిదగ్గు పాలకు
నూబపసరమట్లు చంపెనుహా! జన్నములో

చారు— శర్విలకా- ఏవరు? నిష్కారణముగాఁ బాలకుండు గొల్లపల్లెనుండి రప్పించి కూటాగారమున బంధింపఁగా నీసాయానఁ జెఱలు వదల్చుకొన్న యార్యకుఁడను వాఁడేనా యీయన?

శర్వి— తమరానతిచ్చినదే-

చారు— ప్రియముగదా- మనకుఁ బ్రియముగదా-

శర్వి— మీసుహృదుఁడగు నార్యకుఁడుగారు మహారాజ్యప్రతిష్ఠిత మాత్రుఁడుగాఁ గనే యుజ్జయినీ మహారాష్ట్రమున వేణాతటమందలి కుశావతియంతః దమకు రాజ్యము ధారాదత్తము చేసినారు. కనుక నిది ప్రథమ సుహృత్ప్రణయుక్రింద మన్నించి స్వీకరింతురుగాత- (తిరిగి) ఓరే- ఓరే- ఇందుగో- ఈరాష్ట్రియ శరునిటఁ దోకొనిరండి-

తెఱలో— శర్విలకుఁడాసంగిన యాజ్ఞలెల్లఁ జెల్లుఁగాత-

శర్వి— అయ్యా- ఆర్యకరాజుగారిట్లని విన్నవింపుమన్నారు- "ఇది యెల్లయుష్మద్గుణోపార్జితమగు రాజ్యము. కనుక మీరెల్లరు దీనినుపయోగింతురుగాక-" అని-

చారు— అస్మద్గుణోపార్జితమగు రాజ్యమా?

తెఱలో— ఓరీ- ఓరీ- రాష్ట్రియశ్యాలకుండా- రారమ్మురా- నీయవినయఫలమును జేసేతం గుడిచెదుగాని రారా-

[ఇంతటఁ బురుషులచే నధిష్ఠితుఁడై వీపున జెక్కలు కట్టఁబడిన శకారుండు ప్రవేశించుచున్నాఁడు.]

శకా— అయ్యయ్యో- నాకర్మమా-
హాయప్రచారను. తలఁకకెట్లు దపులఁదూలి
కలఁకఁబాఱు గాడ్దెఁబోలి
వెనుక జెక్కవిరవనైతిఁ
గునుకుదుష్టుకుక్కరీతి.

(దిశలుచూచి) ఏవైపునంజూచినను రాష్ట్రియబంధమె యీముకొనెడు. కనుకనశరణుఁడనగు నేనిపుడెవ్వరిని శరణముఁజొత్తునోగదా యీశ్వరా- (ఆలోచించి) కానీ- అభ్యుపపన్న శరణరక్షణుఁడగు నాయననే శరణువొందెదనుగాని- (అనిచేరంజని) అయ్యా- చారుదత్తుఁడుగారూ- పరిత్రాణముసంగుఁడీ- పరిత్రాణముసంగుండీ- (అని రెండడుగుల పయిఁబడియెను.)

తెఱలో—అయ్యా-చారుదత్తుండుగారా-వదలుండి-వదలుండి-వీనిని జంపెదముగాని-

శకా.— (చారుదత్తుంగూర్చి) ఓయశరణశరణా- పరిత్రాణమిండీ-

చారు— (అను కంపమొప్ప) ఆహాహా- అభయమభయము శరణాగతునికి-'

శర్వి— (సావేగముగా) ఛీ- ఛీ- వీనిని జారుదత్తుని పార్శ్వమునకు దూరగతునింజేయుండీ- (చారుదత్తునితో) ఏమండి- అయ్యా- యీపాపుని నేమిచేయింపవలసిన దో యానతిండి-

> ఈడ్చెక్కలుగట్టింపమ?
> కడుకొనికుక్కగమిచేతఁ గఱపించెదమా?
> పొడిపింతుమశూలమ్మున?
> కడువాఁడిది యంపమునను గడతేర్చెదమా-

చారు— ఏమి? నేనేదన్ననది చేయింతే?

శర్వి— ఇందేలసందియము?

శకా— భట్టారకా- చారుదత్తా- శరణాగతుఁడనైతిని- కనుక రక్షింపుండి- కాపాడుండి- మీవంటివారికి సదృశమగునట్లు కావింపుండి- ఇఁకముందెన్నటికినిట్లు చేయఁగలవాఁడగానుజుండీ-

తెఱలోఁ బౌరులు— చంపింపుండి- ఇట్టిపాతకినేనేమిత్తమున బ్రతుకనిత్తురు?

వసం— (వధ్యమాలను జారుదత్తుని మెడనుండితీసి శకారునిపై విసరినది)

శకా— అమ్మా- గర్భదాసీపుత్రీ- ప్రసన్నురాలవుగమ్మా- ప్రసాదింపవమ్మా- ఇఁకెప్పటికిని జంపనమ్మా- కనుక రక్షింపవమ్మా-

శర్వి— ఓరీ- ఓరీ- దొలఁగొంపొండి- అయ్యా- చారుదత్తుఁడుగారూ- ఆజ్ఞాపింపుండీ- ఈపాపునకేమియనుష్ఠింపవలసినదో-

చారు— ఏమీ- నేఁజెప్పినదే చేయఁబడునా?

శర్వి— సందియమెందులకింతు!

చారు— సత్యముగా?

శర్వి— సత్యముగా-

చారు— అట్లైన శీఘ్రముగా వీనిని-

శర్వి— ఏమి? కొట్టిచంపమా?

చారు— కాదు- వలదు- విడిచిపెట్టుండి-

శర్వి— ఎందుచేతను?

చారు— క. అపరాధియైనశత్రువు
 కృపణతశరణంబుసొచ్చి క్రిందుపడఁగ శ
 స్త్రపుఁజావుచంపఁగూడదు నే?

శర్వి— అట్లుగాదేని కుక్కలచే బొక్కింపుండి-

చారు— ఉపకారహతుండుగాఁగ నొనరింపఁదగుఁ

శర్వి— ఏమి? ఈ యాశ్చర్యము- ఏమిచేయింతునో సెలవిండయ్యా-

చారు— అయిన- విడిపింపుండి-

శర్వి— (అనఁగా విడిపించెను.)

శకా— ఏమివింత- ఎన్నఁడనుకోనిది తిరిగి బ్రతికినాను- (అనుచుఁ బురుషులుదాను నిష్క్రమించెను.)

※ తెరలో— (కలకలధ్వని సాఁగినపిమ్మట) ఇదిగో- ఆర్యచారుదత్తునిభార్య ధూతాయమ్మ యడుగడుగునను బట్టియంచుఁబట్టే లాగెడుపిల్లని పల్కుల్లొల్లక యేడ్చుకొంచు బాష్పభరితనయనులగు జనులచే నివార్యమాణయయ్యుఁ బ్రజ్వలితపావకముఖమునం బ్రవేశించుచున్నదిగదా-

శర్వి— (విని తెఱకైచూచి) ఏమిటీ- చందనకుఁడా? చందనకా- ఏమిటోయిది?

చంద— (ప్రవేశించి) ఏమయ్యా- నీవింకఁజూడనేలేదా? మహారాజప్రాసాదమునకు దక్షిణముగా గొప్ప జనసమ్మర్దమున్నదిచూడు- ఇదిగో- (మొ॥ తిరిగిచదివి) నేనామెతోఁజెప్పితినయ్యా- ఏమని- “అమ్మా- సాహసముచేయకమ్మా- ఆర్యచారుదత్తుఁడుగారు బ్రతికియున్నారమ్మా” అని. ఇంతకును దుఃఖ వ్యాప్తత్వముచే నెవ్వరువిందురు- నమ్మెదువారెవ్వరు!

చారు— (ఉద్వేగముతో) హా! ప్రియురాలా! నేను బ్రతికియుండఁగానే నీకీపనికేమి వచ్చినది? (పయిఁజూచినిట్టూర్చి)

※ జ్ఞాపిక. ఈపట్టునుండి చందనోక్తి తుదగాఁగల గ్రంథభాగమును రూపకోత్కర్ష సంపాదనముకొఱకు నీలకంఠుఁడను కవి యొకరు వ్రాసినట్లు ప్రతీతిగలదయ్యును మూలగ్రంథ సంలగ్నములు ప్రస్తుతార్థానుకూలమగుటచే నిదియుననువదింపఁబడుచున్నది.

క. చారుచరిత- నీచరితను
ధారుణిపై నిల్పఁదగని ధన్యంబైనన్,
గూరిమిపతినిటడించుచుఁ
గోరఁగఁబరలోకసుఖము గ్రొత్తడి- చనునే?

శర్వి— అహో- ప్రమాదమువచ్చెనే?

క. వడివడిఁబరుగిడవలెన
క్కడికియ్యెడమోహమిట్లు గ్రమ్మెనితనికిన్
గడఁకచెడుసన్నలెచ్చెడుఁ
గడుకొనుచున్ సర్వతోముఖంబుగనకటా!

వసం— అయ్యా- తెప్పిటిలుండి- అక్కడకేగియమ్మగారిని బ్రదికింపుండి- కాకున్న నధీరత్వఫలముగా ననర్థమేదేని పొసంగఁబోలును-

చారు— (తెప్పిటిలి గుభాలునలేచి) హా- ప్రియా- ఎక్కడకేగితివి- నా మాటలకుఁ బల్కరింపవే-

చంద— ఇటురండి- అయ్యా- ఇటురండి-

(ఇట్లందఱును నడచుచున్నారు)

ఇక్కడకు నీలకంఠప్రక్షిప్తముసరైనట్లీక్రింది తన్నిర్మితార్యయె చెప్పక చెప్పుచున్నది-

క. రవియుదయపుభయమునసో
కవిపాత్రపు మేళనంబుగావింపఁడిటన్
సువిమలవాగ్వ్యక్తులచే
సవరించెను నీలకంఠ సరసుండిదిగో.

(ఇంతట యథానిర్దిష్టయగు ధూతాంబయును దచ్చేలాంచలమును లాగుచు విదూషకుచేననుగమ్యమానుఁడై రోహసేనుండును రదనికయును బ్రవేశించుచున్నారు.)

ధూత— (సాస్రముగా) ఓయీ నాకొడుకా- నన్నువిడువు- నాకడ్డువాట్లురానీకు- మీనాయనగారి యమంగళపుమాట వినుటకు మిక్కిలి వెఱపుగల్గుచున్నదిరా- (అని లేచి కొంగూడఁబెఱుకొని పావకాభిముఖురాలై నడచుచున్నది).

రోహ— ఓయమ్మా- ఓయమ్మా- నన్నుఁ గాపాడవె- నీవులేకపోయిన నేనెట్లుప్రాణాలు నిల్పుకోఁగలనే- (అని యుఱికితిరిగి కొంగందుకొన్నాఁడు)

విదూ— భిన్నరూపమున బ్రాహ్మణపురంధ్రులగు మీరిట్లుచితాధిరోహణము చేయుట పాపమని ఋషులుదాహరించుచున్నారమ్మా-

ధూతా— మాయాయనగారి యమంగళశ్రవణముకంటెఁ బాపాచరణమునుమేలెపో-

సంజీవరాయచరిత్రము. (౨౨౦-పుట శేషము.)

శివ— ఆమెకీసంవత్సరము వివాహము చెయ్యకతప్పదు. ఈసంవత్సరము వివాహము చేయనియెడల కన్యాదానఫలందక్కదు. అసలు మనశాస్త్రకారకుడు “అష్టవర్షా భవేత్ కన్యా నవవర్షాచరోహిణీ, దశవర్షాభవేద్గౌరీ, అతఊర్ధ్వం రజస్వలా” అని చెప్పినాడు. రెండవసంవత్సరమందైతేనేగాని అది కన్యాదానంగాదు. తరువాత వివాహముఁజేసినయెడల కన్యాదానఫలం దక్కనేరదని యాలోచించి, మనపూరివెంకటావధానులుగారిని, లత్సయ్యశాస్త్రుల్లుగారిని, సంబంధమెక్కడనైనా మంచిది యింత అన్నవస్త్రములుకలవారినిగాచూచి ఆలోచించి, రమ్మని పంపించినాను. వారు రెండు మూడురోజులయినది వెళ్లినారు. ఇంకారాలేదు.

సంజీ— మన హిందువులలో అతిబాల్యవివాహములవల్ల చాలానష్టములు సంభవించుచున్నవి. ఈ యజ్ఞానవివాహములవల్ల భార్యాభర్తలిరువురును, కలసిమెలసియుండక పోవుటయేకాక, భార్య కొన్నికొన్నియెడల భర్తను గాంచిన, మూతివిరుచుకొనుచు, ముక్కువిరుచుకొనుచు “నాకెక్కడదెచ్చిపెట్టెనో భగవంతుఁడీభర్త” నని పరమేశ్వరుని నిందించుచుండును.

శివ— మనపెద్దలనాఁటినుంచి వచ్చుచున్న వృద్ధాచారం యిప్పుడు మనమెక్కడ మానపగలము. మనమిప్పుడు మానుప్రటకు వారికన్న మనమేమిఘనులమా? వారు వ్రాసినగ్రంథములన్నియు, దివ్యజ్ఞానమువల్ల సమస్తసంగతులు కళ్ళను గట్టినట్టుల కరతలామలకములుగా, సమయమునకు తోఁపించినవేమో వ్రాసిరి. గాని వారు యిప్పటివారలవలె, ఆలోచించి వ్రాసినవా? నక్కెక్కడ దేవలోకమెక్కడ. వారికిని మనకును హస్తిమశకాంతరముగలదు. వారుచెప్పిన గ్రంథములలో మనకు వక్కమున్కైన తాత్పర్యమగునా? ఏదీ యిప్పటివాళ్లు వ్రాస్తారు! ఇప్పటివాళ్లవ్రాసినది చప్పగా వేలపిండివతుగానుండును. అట్టివారి యాచారములు విడనాడి మనము క్రొత్తవి కల్పించగలుగుదుమా?

సంజీ— అవును- మీరుచెప్పినది నిజమే. వారు దివ్యజ్ఞానంచేత వ్రాసిరన్నమాట మాత్రం నిజమవును. భూగోళము వ్రాయుదమన్న, దేశమందెక్కడనేపట్టణమున్నదో, చూడనవసరములేకయే కళ్లుమూసుకొని యొకచోటఁ గూర్చుండి, తమ చిత్తవృత్తి కొలది, భూమినాదిశేషుడు మోయుచున్నాడనియు, ఆదిశేషుని, భూమిని, ఆదివరాహం మోస్తూన్నదనియు, యీరెంటిని కూర్మము మోయుచున్నదనియు, తరువాత దిగ్దంతులున్నవనియు మొదలయినవన్నియు వారు దివ్యజ్ఞాన సంపత్తివలన వ్రాసినవే. దేవతలు లమరులనియు, నస్వేదగాత్రులనియు, ననిమిషులనియు, నిరాహారులనియు, అవనీతలంబు ముట్టనివారనియు, వారి వాగ్నిపుణతకొలఁదివ్రాసిరి. ఇవియన్నియు, మనమొక

దేవాలయమున కేగి, యక్కడ బ్రతిష్ఠింపబడిన శిలావిగ్రహములు దేవతలంజూచిన యీ గుణంబులన్నియు నా దేవతలకుఁ గలిగియున్నట్టును, వారికిని, వీరికిని భేదమించుకయు లేనట్టును స్పష్టమగును. దానం జేసి, దేవతలిట్టివారుగదాయని, మనకు స్పష్టమగును.' వారికి తెలిసినవేమో వారువ్రాసిరి. మనముఁగూడ మనకుఁ దెలిసినంతవరకు వాటిని సంస్కరించుకొనినయెడల, మన దేశము మంచి స్థితిలోనుండును.

శివ— వారువ్రాసినవన్నియు నిజముగ నేయున్నవి. ఆంగ్లేయులలో పెద్దవాళ్ళయిన తరువాత పెళ్ళి చేసుకొనుచున్నారు. మనలో చిన్నతనములో వివాహమాడుచున్నారు. ఇది మనకు పూర్వాచారం. అది వారికిపూర్వాచారం.

సంశో— మన హిందువులలో పూర్వము బాల్యవివాహములు లేవు. అందుకు నిదర్శనముగా సీత రాముని, దమయంతి నలుని, ద్రౌపది అర్జునుని, చంద్రమతి హరిశ్చంద్రుని వారి చిత్తవృత్తికొలది స్వయంవరముచాటించి, యందు సమస్త దేశాధిపతులనురావించి తమకు బ్రియమయినవరులను వరియించుచువచ్చిరి. ఇవియన్నియు, పూర్వము బాల్య వివాహములున్నయెడల యెట్లు జరుగును. ఇట్టివివాహము లనేకములింకను జరిగియుండవచ్చును- అట్లు తమయిచ్చవచ్చినవారి వివాహమై, భర్తలెట్టికష్టము లనుభవించినను, ప్రేమానుబంధంబున వారి విడనాడనోపక, తమకు వారలే దైవంబులని కష్టనిష్ఠూరంబులకోర్చి యుండిరని పురాణంబుల మనమువినమే. ఇప్పుడన్ననో బలవంతబ్రాహ్మణార్థమురీతిని, వారిష్టమున్నను, లేకున్నను, తలిదండ్రులయిష్టమున్న వారినే కన్యాదానమునకు బదులు కన్యనమ్ముకొని, హిరణ్యదానమొనరించి, వివాహముచేయుటవలన నతఁడు సంపాదించినంతవరకే, అతనిజాగ్రత పుచ్చుకుందురు. సంపాదించకున్ననతని కుంటికోనమ్మయనిఁ బిలుచుచు వారిని నిరాదరణఁ జేయుచుందురు.

శివ— అవి యెప్పటివో కృతయుగపుమాటలు. మన తాతతండ్రులకన్న మనమేమి గొప్పవారమా యేమి! మనమట్లుచేయ వీలులేదు. అవి సత్యకాలముగనుక వారారీతిని జటిపెరివారు. అప్పుడు ధర్మము నాలుగుపాదములమీదనడిచేది. ఇప్పుడుకలికాలము గనుక నొక్కపాదమైనను పూర్తిగలేదు. ఇది బొత్తిగా పిదపకాలం. ఇందుకు నిదర్శనముగా భారతమునందు,

"కృతయుగమునందుధర్మువు । చతురంశంబులను బరగు జను త్రేతాది
త్రితయమున నొక్కడొకడుగ । ప్రతియుగమునఁదఱుగఁదొడఁగుబా
ఖులనరునకు ॥ అట్లగుటం ధర్మంబు కలియుగంబున గరంబుదుర్లభంబై పాద
మాత్రావశిష్టంబై యుండు"నని ధర్మజునకు మార్కండేయుండానతిచ్చె. నీవు జెప్పిన
వన్నియు క్షత్రియులలోనే గాని, బ్రాహ్మణులలో వివాహమాడినవారి నెవరైనఁ జెప్పుము?

సంజీ— గ్రాహ్మణులయందుమాత్రము లేకనేమి! పూర్వమగస్త్యాదులో హాము స్త్రీయ యౌవనవతియయినతరువాత వివాహమాడినాడు, శుక్రాచార్యునికుమార్తె దేవయాన యనునది, మొదట బృహస్పతి కుమారుడైన కచుని వరియింపఁగా, నాతఁడు వప్పు కొనకుండిన, తరువాత యయాతింబాణిగ్రహణమొనరించెను. మహమ్మదీయులీదేశ మంతయు నాక్రమించుకుని రాజ్యముఁ జేయుచున్నప్పుడు వారు ధర్మాధర్మములు విచారింపక వివాహముకాకుండనున్న సుందరుల, నక్రమముగ, కండ్లబడినపుడెల్ల వారినెత్తుకొనిఁబోవుచువచ్చిరి. అట్లు వీరనేకాక్రమములఁ జేయుచుండ తమపిల్లల కన్నులఁ జూడనైన, నోచికొనకపోతిమని యోచించి దానికిఁ దగుసదుపాయమాలోచించుటతో బాల్యవివాహముఁజేసిన మేలనియెంచి యప్పుడు పదియేండ్లుగలిగినకన్యకనెల్ల కన్యకల యిష్టములేకయె తలిదండ్రుల యిష్టమువచ్చినవారికిచ్చి వివాహముఁజేయనారంభించిరి. అందువల్లనే పూర్వం పరాశరస్మృతిలో "దశవర్షా భవేత్కన్య" అని చెప్పబడి యున్నది.

శివ— నిప్పుడు యీలా కబుర్లు చెప్పేవారేగాని జరిగించేవారెవరైననున్నారా? యవరునులేరు. పైపై కబుర్లు యెన్నైనా జెప్పవచ్చును.

సంజీ— ఇప్పుడొక్కమాటుగ యుక్తవయస్సు వచ్చినదాకనుంచి వివాహముఁ జెయ్యకపోయినా, జ్ఞానమువచ్చేవరకునైన నుంచి పన్నెండు సంవత్సరములు వచ్చిన తరువాతవివాహముఁజేసినవారలయొక్క యభిప్రాయముఁగూడఁగొంచెముఁజెప్పెదరు.

శివ— మనకు శృతి స్మృతులు ప్రమాణములు. వాటియందెందును యిట్లు బాల్య వివాహములుఁ జేయుమని చెప్పియుండలేదు.

సంజీ— మనశాస్త్రములలోమాత్రము లేకపోవడమేమి. మన వివాహమంత్రములు అర్థముఁదెలియకుండవోకంటిపాటగ వాగెదరు. గాని యందున్నయర్థమేమో యొకరైనఁ దెలియఁబాలకున్నారు. అర్థము సంగతిఁదెలియకున్ననూనె. అందుఁ జరుపుతంత్రములు మనమాలోచించుకొనినను మనపూర్వులయొక్కయభిప్రాయము వెల్లడికాగలదు. వివాహదినమాదిగ వివాహమయ్యేవరకుఁగూడ వధూవరులనడుమ గంధర్వుడనుపేర నొక పాలాశదండమున కంగవస్త్రముఁ గట్టియుంచెదరు. దానియర్థమేమన వధూవరులిద్దఱును యుక్తవయస్సువచ్చినవారనియు వారు, వివాహము సంపూర్తి అయే లోపల కలిసికొనెదరేమోయను భీతివలన వారినడుమ నట్టిపనులు జరుగకుండ నతని నిగాఫుంచెదరు. నాలుగవనాటిరాత్రి శేషహోమమైనతరువాత గర్భాదానమంత్రములుఁగూడఁ జదివెదరు. ఇదికూడ పూర్వము బాల్యవివాహములు లేనట్టి సూచకమే. ఇవియన్నియు విచారించిన మనమెంత మూఢులముగనుంటిమో మనకే స్పష్టమగును

శివ— మనవారు పూర్వమొక్కొకపదమనేకయర్థములలో ప్రయోగించేవారు. ఆపదమే సందర్భములలో ప్రయోగించిరో? దానికి ఱితివేఱుయర్థమైననున్నదేమో? మహామహా పండితులంటివారు, వారికర్థముఁ దెలియక యూరకుని పూర్వాచారమే శాస్త్రమని యాలోచించి యాలా నడపుచున్నారు. మనమెంతటివాళ్లము వాటి యర్థముఁ జేయను.

సంజీ— అసలు వరుడనగా నర్థమేమిటి? వరుఁడనగా వరింపఁబడువాఁడు. అట్టి వరించుటలేనప్పుడు వానికి వరుడను పేరెట్లు సెల్లును. మనపూర్వులు అప్పటి దుర్మార్గపు దొరతనమువలన హానినొంది వారిని గోల్పోవుటకన్న యజ్ఞాన వివాహములే మంచివని యెంచిరి.

శివ— పూర్వం మహమ్మదీయులంత దుర్మార్గులై, స్త్రీలను చెఱబట్టువారైనయెడల వివాహమైన స్త్రీలనుమాత్రమెందుకు దీసికొనిపోవువారు కారు.

సంజీ— మహమ్మదీయవేదమైన కొరానునందు కన్యకలతోడను విధవలతోడను గలసిన దప్పులేదని యున్నది. అందువలన వారట్లుచేయుచున్నవారు. అందునకై విధవల కులూపులుగను కన్యకలకజ్ఞానవివాహములును యేర్పడెను. మనకిప్పుడట్టి యుపద్రవమేమియును లేక దొరతనము వారివలన స్వేచ్ఛగనుండియు యిట్టికట్టులఁ గట్టుబడనేల? మనము వారిచ్ఛవచ్చినవారిని వివాహమాడనిచ్చినయెడల వారిసౌఖ్యసంపదకింతింత యని వెలయుండునా? పాతివ్రత్యమంత వృద్ధిగానుండును! యీధర్మాధర్మములకీ వివాహమే కారణము. వివాహమువలననే సంసారిక మేర్పడుచున్నయది. వివాహమే సంతానమూలము. వివాహమే సుఖదుఃఖభోజనము అట్టివివాహము వధూవరులిష్టము లేక తలిదండ్రుల చిత్తవృత్తి ననుసరించినవారికేరీతి సౌఖ్యముగలుగును? గావున నా మనవిని సాకల్యముగఁ జిత్తగించి యిప్పుడీ వివాహములఁ గట్టిపెట్టి యికను రెండు సంవత్సరములు ఆపి వివాహమూచగించినమేలు.

అట్లువారిరువురుఁ బ్రసంగించుటలో శివరామశాస్త్రులుగారు, కుమారుఁడు చెప్పినదానికి మాఱుచెప్పక నేమియుదోచక తనపట్టుమాత్రమువిడక, మాటిమాటికి వృద్ధాచారం వృద్ధాచారమనుకొనుచు కొమరుని పల్కులు విశ్వసింపడాయె. అట్టి తండ్రిమనస్సు తానెన్నివిధముల నీతిబోధగావించినను గఱగింపలేక తానుఁ జెప్పిన వన్నియుఁ బూడిదలోని పన్నీటివిధమున వమ్మయ్యెనని యెంచి యింకను తానీవివాహమున కొప్పుకొనక తీఱదని యోచించి యారాత్రియుండి మరుచటిదినమున బయలు దేరి రాజమహేంద్రవరమునకుఁ బోయెను.

ఎనిమిదవ ప్రకరణము.

క. ఈరేయొక శుభలగ్నం
బీరేవివరించి వరునకింతి గుశలం
బీరేయన వాచస్పతి
యూరేగు జగంబులేలు నేలికబలికెన్. వసుచరిత్ర.

వెంకటావధానులుగారును, లక్ష్మయ్యశాస్త్రుల్లుగారును, శనివారమురాత్రికే యింటికిఁజేరి యారాత్రి చాలప్రొద్దుపోయినందున వారిళ్ళకువెళ్ళి భోజనముఁజేసి పరుండి మరుచటిదినముదయమున నే లేచి కాలకృత్యములుదీర్చుకొని శివరామశాస్త్రిలుగారింటికివచ్చి తామనేక కష్టములఁబడి యింటికడ బయలుదేరి సంబంధమెట్టకేలకు పెనుగొండలో కుదుర్చుకొని వచ్చితిమనియు, నట్టిసంబంధమింకొకటి తాము దీసికొని రాలేమనియు, మాణిక్యాంబ పూర్వమందు దళంవేసి పుట్టినది గనుక నామె యాయింట్లో పడినదిగాని లేనియెడల నాసంబంధము కుదురుట బహుదుర్లభమనియు, తాము బయలుదేరిన ముహూర్తము బహుదివ్యమైనదిగనుక తమకట్టిసంబంధము సంపాదితమైనదనియు, వివాహము వెంటనే మాఘ, ఫాల్గుణమాసములలోజరుపవలెననియు వారిద్దరునుఁజెప్పిరి. ఆమాటలు వినగానే శివరామశాస్త్రుల్లుగారత్యానందమునొంది వెంకటావధానులుగారివంకఁదిరిగి

శివ— శాస్త్రుల్లుగారు! మీరు మానిమిత్తమై చాలాశ్రమపడి సంబంధము కుదిర్చినారు. మీఋణం మేమేలాగునదీర్చుకుంటామో గాని తెలియదు. అయితే వారింటిపేరు, పేరు, ఏమివరండి?

వెంక— వారింటిపేరు అద్దేపల్లివారు. ఆయనపేరు పార్వతీశం.

శివ—ఆయనకెన్నిసంవత్సరములున్నవి?

వెంక— ఆయన సుమారు ముప్పదిసంవత్సరములు లోపుగావుంటవి. ఆయనకు ప్రథమకళత్రం దప్పిపోయి యొకసంవత్సరమైనది.

శివ- రెండవవివాహమంటండియిది-ప్రథమకళత్రంబిన్నవాడెక్కడనుండారకలేదేమి?

వెం— ద్వితీయవివాహమైతేనేమి! ఆయన సుగుణసంపత్తు, ఆయనమర్యాద, ఆయన ధామేదాతనం, ఆయనరూపురేఖావిలాసములు, ఆయననుఁజెప్పి యన్యుల మఱిచెప్పవలయు. ఆయన గృహముజూచిన కన్నులపండువుగనుండును. వారిలోగి లేమిటి! దివ్యభవనం. మనసంసారమంతా పోగుచేస్తే వారిగదిలోనుండే యొకపందిరి పట్టి మంచమువిలువలేదు. మేము చెప్పేదంతాయేమిటో లేనిపోనిది జెప్పినామనుకోకండి.

శివ— అయితే వారికేమాత్రం వసతి, వాడలున్నవి?

వెంక—ఆయన ముత్తవతల్లికి పెంపకం. ముత్తవతల్లి గారితాలూకు య్యైదారువందల రూపాయలువచ్చే యాస్తి దఖలుపడినది. ఆయన వైదికవృత్తిమాని లౌక్యంలో దిరుగుతున్నాడు. అందువల్లకూడ చాలాడబ్బు సంపాదిస్తాడు. నాకు సర్వవిధముల నాసంబంధముకన్న మంచిది కనుపడలేదు.

శివ— మీరువెళ్లినతరువాత మఱియొకనోస్తరు సంబంధమునాలోచించి వస్తారను కొన్నానా? మీరు మాయింటిమనుష్యులనేకాదూ! మిమ్ములనుబంపినాను! మీరు యిక్కడనుంచి వెళ్లినతరువాత అత్తిలినుంచి, శ్రీపాద కృష్ణశాస్త్రులుగారు తనకుమార్తెను సంజీవరావుకు యిస్తామని వర్తమానం పంపించినారు. సంబంధము నిశ్చయించుకొని వారు వెళ్లిపోయినారు. వెనుకనుంచి మీరువచ్చినవెంటనే ముహూర్తనిశ్చయమున్ను నిమిత్తమై మిమ్మున పంపిస్తానని చెప్పినాను. కాబట్టి మీరు మంచిరోజున బయలుదేరి వెళ్లి బట్టలుకట్టుకొని ఆ ముహూర్తము యీ ముహూర్తముకూడ కుదుర్చుకొని రావలయును. మీరుతప్ప యితరులువెళ్లిన సరిపడదు.

వెంక— నన్ను యీమాటుకు వదలివెయ్యవలయును నేను సంబంధమాలోచించి వచ్చినానుగనుక యీసంబంధమునకు తిరిగి పెనుగొండవెళ్లి బట్టలుకట్టుకుని వస్తాను. ఈలోపుగా నాకు కొన్ని తొందరపనులున్నవి. అవి చక్కబెట్టుకొని రావలయును. తరువాత రేపు దశమినాడు బయలుదేరి పెనుగొండ వెడతాము. నాయందనుగ్రహముంచి యీవారమాకు అత్తిలి యెవరినైనా పంపిస్తే బహుసంతోషిస్తాను.

శివ— తమరు నాకు ముఖ్యులైయుండిన్నీ యీచుట్టుపట్ల జ్యోతిష్కులైయుండిన్నీ యీలాగ శెలవివ్వడము భావ్యమైన పనిగాదు. తమరు నాలుగురోజులు నానిమిత్తమై శ్రమపుచ్చుకొని వెళ్లిఅయ్యేవరకు మన యింట్లోనేవుండి పెండ్లి మీరే చేయించవలయును. వాళ్లు మీపిల్లలుగాని మాపిల్లలుగారు.

వారిరువురును కొంచెముసేపు గృహకృత్యములవిషయమై యాలోచించి త్రయోదశి గురువారమునాడు వస్తున్నామని అత్తిలిముందుగా వర్తమానంపంపి ఆదినముననే బయలుదేరి అత్తిలి వెంకటావుధానులుగారును, శివరామశాస్త్రులగారి పినతండ్రి కుమారుడున్ను, తోడల్లుడైన సీతయ్యగారినిన్ని బంపించెను. కృష్ణశాస్త్రులుగారు వీరు రావడముతోనే వారి సమాచారమంతయు నెరిగినవాడుగానవారిని మర్యాదచేసి ఆరోజు సాయంత్రము వీరినక్కడనుంచి మఱుచటిదినముననే యిద్దఱుమంగలవాళ్లను బిలిపించి వారికి తలయంటించి యారోజుమధ్యాహ్నము షడ్రసోపేతముగ పిండివంటలు మొదలైనవిచేయించి యిష్టమృష్టాన్నములవారిని సంతుష్టులంజేసి భోజనమైనతరువాత

వారి గ్రామములో నొక సిద్ధాంతియుండగా నాయననుఁ బిలిపించి వారును వీరు నందరుఁగలసి చావడిలో గూరుచుండి ముహూర్తమువిచారించడములో-

కృష్ణ—(సిద్ధాంతిగారివంకకుదిరిగి) తమరొకసారి నానిమిత్తమై శ్రమపుచ్చుకొని పంచాంగముచూచి వివాహముహూర్తమును నేర్పరచవలయును.

సిద్ధాం— మన వెంకటావధానులుగారుకూడ వున్నారుగాదు! ఆయనకు గూడ ముహూర్తవిషయం బాగా తెలుసును.

కృష్ణ— అవును. ఆయనగూడ కర్మిష్ఠులే. ఆయనమాత్రము సామాన్యులా?

వెంక— ఏమిటో- తమరు పెద్దలాలాగున నాయందున్న దయవల్ల శెలవిస్తారుగాని సిద్ధాంతిగారుకూర్చున్నచోట కూర్చుననుటకు మాకర్హతలేదు.

సిద్ధాం— దానికేమిగాని పంచాంగముపుచ్చుకొండి. ఇదియేమాసం? పుష్య బహుళంగాదండి. ముందువచ్చేది మాఘమాసంగాబోలు!

"మాఘ ఫాల్గుణ వైశాఖ జ్యేష్ఠమాస శుభప్రదాః" యని యున్నది. గనుక ముందువచ్చే, మాఘ ఫాల్గుణములు రెంటున్ను వివాహమునకు శుభప్రదములే. అయితే మనము మాఘమూ, ఫాల్గుణమూ యోచించవలసినది.

వెంక— "శుభస్యశీఘ్రం" అన్నారుగనుక మనము వెంటనే మాఘమాసములో జరిగిస్తే బాగావుంటుంది.

సిద్ధాం— అయితే మాఘమాసములో శుద్ధదశమి ఆదివారమురోజుననొకటియు, బహుళపంచమి మంగళవారమునాడొకటియు రెండుముహూర్తములున్నవి.

వెంక— ఆరెండుముహూర్తములున్ను ఆలోచించండి.

సిద్ధాం— అయితే మనకు రెండుముహూర్తములు-కాదూ? కుదరవలెను. రెండున్ను వారంరోజులు వ్యవధిగనుండవలెను. ఆచిన్నవాని పేరేమండి?

వెంక— ఆయనపేరు పార్వతీశం. చిన్నదానిపేరు మాణిక్యాంబ. మనచిన్నదాని పేరెవరండి?

సిద్ధాం— మన చిన్నదానిపేరు సత్యవతి. చిన్నవానిపేరు సంజీవరావుకాదండి!

వెంక— "పుత్రీపాణిపీడనాచ్చ పరతస్సూనో ర్వివాహశ్శుభో" అని శాస్త్రప్రమాణముగనుక ముందు వారు అక్కడ కుమార్తె వివాహమైనతరువాత ఆవివాహం చేసుకొని మేము యిక్కడకు తర్లిరావలయును. అందువల్ల ముందు ముహూర్తం అక్కడ దంపతులకు యోచించండి.

సిద్ధాం— వారినక్షత్రములు శెలవివ్వండి?

వెంక— అందొకరిది ధనిష్ట. యొకరిది అనూరాధయున్ను.

సిద్ధాం— దశమిముహూర్తమునకు పెళ్లి కుమారునికి ప్రత్యక్తార అయినది. "ప్రత్యగ్ కార్యహానిశ్చ" అన్నాడుగనుక ఆముహూర్తం పీలుపడదు. పంచమి ముహూర్తమునకు యిద్దరకు తారాబలము బాగావున్నది.

వెంక— క్షేమతారాకరిదిన్నీ, మిత్రతారాకరిదిన్ని అయినట్లున్నది.

సిద్ధాం— ముహూర్తము దివ్యముగానున్నది.

వెంక— అయితే మరచిపోయినాను. ఆయనకు ద్వితీయవివాహం సుమండి.

సిద్ధాం— "శ్లో. ఉద్వాహోత్సవనంతరం యది పునఃపాణిగ్రహేచ్ఛాభవే"
"త్తత్వర్షాద్య సమాబ్దఏవ శుభదస్తస్యాన్న పాణిగ్రహః।"
"స్యాత్పత్నీమృతవత్సరాది విషమేవర్షే వివాహశ్శుభో"
"యుగ్మాబ్దేత్వశుభ ప్రదోపి విషమేమాసేతికేషాంమతమ్."

ద్వితీయవివాహము సరిసంవత్సరములయందు చేసి నెలలయందును చేసి సంవత్సరముల యందును చేసికొనవచ్చునని యున్నదిగనుక యిప్పుడు ఆయనకు భార్యావియోగమై సంవత్సరమైనది. నిరుటి కార్తీక శు ౪ రోజునఅయితేయిప్పటికి పద్దాలుగు నెలలయినది.

సిద్ధాం—"శ్లో. పత్నీవియోగే ప్రథమేచవర్షే। నోచేద్వివర్షే పునరుద్వహేత్సః"
"అయుగ్మమాసేషు శుభంవదంతి। వశిష్టగార్గ్యాదిమునీంద్రవర్యాః"

ప్రథమకళత్ర వియోగమైనతరువాత ప్రథమసంవత్సరమందు వివాహముకాని యెడల రెండవవత్సరమందుచేసి మాసములందు వివాహముఁజేసికొనవలసినదని గ్రంథకారకులు జెప్పియున్నాడు. గనుక మాఘమాసములో ఆముహూర్తము బాగుగా చేయున్నది.

కృష్ణ— ఈ ముహూర్తము గుదిరినది గాని, మనముహూర్తము యింకాకుదరనేలేదు.

సిద్ధాం—ఆముహూర్తము ఫాల్గుణమాసములోకుదరవలెనుగాని యీమాసములో పీలులేదు.

వెంకట— కొంచెము సావుకాశముగానే యుండనివ్వండి.

సిద్ధాం— ఫాల్గుణమాసముచూడడంచి (అనిచెప్పి పంచాంగము చూచుచున్నాడు)

వెంక- నేను చూచినానుగానియీమాసములో ముహూర్తమొకటియునుగుమరలేదు.

సిద్ధాం— విదియయొక్కటి కొంచెము బాగుగనేయున్నది. దానికికొంచెముకేతు వేధయున్నది.

వెంక— అయితేనేమండి! ముహూర్తములు కుదరనప్పుడు మనముచేయవలసిన దేమున్నది?

సిద్ధాం—— ఈ రెండు ముహుర్తములు ఖార్జూరిక చక్రశుద్ధిహూడమైనవి. అందువల్ల యీముహూర్తములు బహుదివ్యముగానున్నవి.

ఈ ముహూర్తము లేర్పరచుకున్నతరువాత కృష్ణశాస్త్రుల్లుగారు, వారిరువురకు చెఱి నాలుగురూపాయిలు ఖరీదుగల జామాగులనుఁ గట్టబెట్టి వారిని సాగనంపెను. వారిరువురును జాముప్రొద్దువేళ బయలుదేఱి సాయంత్రమాఱుగంటలకింటికడఁ బ్రవేశించిరి. తరువాత వెంకటావుధానులుగారింటికి రావడముతోనే ముహుర్తవిషయమైన యావత్సంగతులునుఁ దెలిసికొని వెనుకవెళ్లిన వారినిద్దరినిన్ని తన తోడల్లుళ్లన్ని పెనుగొండవెళ్లి బట్టలుకట్టుకుని రావలసినదని యడుగగా తోడల్లుడైన సీతయ్యగారు తనకు వెళ్ళుటకు వీలులేదనిచెప్పి, ఆయనాపూటనే ప్రయాణమయ్యెను కాని శివరామశాస్త్రుల్లుగారుమాత్రము బంధువునకును, స్నేహితులకుఁగల తారతమ్యమాలోచించి పెండ్లికైన వచ్చెదవాయని యడుగగా, వల్లెయనిచెప్పి మరుచటిరోజున ప్రత్యూషముననే బయలుదేరి ఆయన గ్రామము వెళ్లిపోయెను. వెంకటావుధానులుగారినిన్ని, లత్సయ్యశాస్త్రుల్లుగారినిన్ని పెనుగొండవెళ్లి జామార్లుకట్టుకుని ముహుర్తం దెలియజెప్పి వెంటనే రావలసినదనివారినిపంపించి తాను ముహుర్తం వ్యవధిలేదన్నసంగతి నెరిగి ప్రయత్నములుచేయించుచుండెను.

వారిరువురును బయలుదేరి రెండుజాములకు శ్రమపడి పెనుగొండవెళ్లి అక్కడ భోజనముఁజేసినతరువాత పార్వతీశంగారును వీరును మాట్లాడుటలో వారివివాహవిషయమై చాలశ్రమపడి కన్య ప్రదాతతో చెప్పితిమనియు, యతఁడనేక విఘాతనులుఁ జెప్పినను వాటన్నిటికిఁ దగినవన్నియు వన్ని చెప్పితిమనియు, యేలాగునైతేనేమి తమ నిపుణతవలన వారిని యొప్పించివచ్చితిమనియు, ముహుర్తం వ్యవధిలేదనియు, తమకివ్వ నిర్ణయించుకున్న యేబదిరూప్యంబులు తమకిమ్మనియుఁజెప్పిరి. పార్వతీశంగారు వీరు రావడముతోనే సిద్ధాంతం తన మేనమామలయొద్దకొక మనుష్యుని ఆయననుదీసికొని రావలననదనిచెప్పి పంపించెను. ఆయనయును మూడుగంటలకు వీరివద్దకుఁజేరెను. ఈలోపుగా పార్వతీశంగారెక్కడనో, తనయింట్లో రొక్కసొమ్ము లేకపోవుటవలన పుస్తె, పూస, తాకట్టుపెట్టి యేబదిరూపాయిలునుఁదెచ్చి సిద్ధముగనుండెను. మేనమామ వచ్చినతరువాత పార్వతీశముగారాయనతో నీసంగతియంతయు, నెరింగించి వారికిద్దరికి రెండుజామార్లు మంచివితీసుకుని రావలసినదనిచెప్పగా నాతఁడు బాజారునకుఁ బోయి, మేకొట్టులోనడిగినా యెుకరును యితనికి అరువివ్వనైరి. అతఁడిదివరకు తాను పుచ్చుకున్నవన్నియు "యిదిగో యిప్పుడిస్తాను అప్పుడిస్తాను" అని జరిపి వాళ్లకు సమయమునకివ్వనందున వారెవరును యితనిమాటయన్న విశ్వసింపనైరి. ఇతనినడత

యంతయు గ్రామములో వారందఱును యెఱిగినవారైనను వారు వనపురీవాసులవలెఁ గాక పరశ్రేయస్సహనముగలవారగుటవలన "వాణిజ్యములందు వైవాహికములందు ప్రాణవిత్తమానభంగమందు । చకితగోకులాగ్ర జన్మరక్షణమందు బొంకవచ్చునఘము బొందదధిప" యన్న నీతివాక్యమునం దాదరణముఁగలవారై యా బ్రాహ్మణోత్తములెవరికైన నీరిసమాచారమునడిగిన, పీటలమీదవెళ్లి విఘ్నముఁ జేయరాదనియెంచి యెవరును యీయనవృత్తాంతమునుఁ దెలియఁజెప్పరైరి. పాపము కన్యాప్రదాత యీ బ్రాహ్మణులనే నమ్మెనుగాని, ఆయన యీసంగతియందు మాత్రము మఱియొకరిని నమ్మడయ్యె. ఆబ్రాహ్మణులకుమాత్రము పార్వతీశముగారిసంగతి యావత్తును విశదమైనది గాని వారి ధనకాంక్షవలన నాకన్యప్రదాతతోఁ జెప్పరైరి. వారిలాభమే వారాలోచించుకొనిరిగాని మాణిక్యాంబమాట వారికేమైననుఁ గావలయునా యేమి! శివరామశాస్త్రుల్లుగారీసంబంధము మంచిదేయనియు తాను పంపిన బ్రాహ్మణులు చెప్పినదంత న్యాయమేయనియు నెంచెను. ఆ చిన్నదానికిప్పు డెనిమిదవసంవత్సరమేగనుక నామెకింకను మనస్సున ప్రేమనాటదయ్యె. సంజీవరావు చెప్పినంతవరకు ఆచిన్నదాని నుంచినయెడల ఆమె తప్పక తనయిష్టమువచ్చిన చిన్నదానినే వివాహముచేసికొనియుండును. తండ్రి పూర్వాచారపరాయణుడై యామెకొఁపముంచెను. ఆమెగతి నుంచనేలాగునుండునో యిప్పుడెవ్వరికినిఁ గోచరముగాకున్నది. తరువాత తరువాత వారియజ్ఞానమువారికే విశదమగును.

పార్వతీశంగారు రెండుజామార్లను ఆఖరుకు కష్టనిష్ఠూరముమీద తన పూర్వస్నేహితుఁడైన యొకకోమటియొద్ద తనకు వివాహము కుదిరినదిగనుక యివి కావలసినవనిచెప్పి వివాహమునిమిత్తమై తెచ్చినసొమ్ములో నీసొమ్మంతయు నిచ్చివేసి వివాహమునకు కావలసినబట్టలన్నియు యతనియొద్దనే వాడెదననిచెప్పి యతనిని స్వాత్యముఁజేసి రెండుజామార్లను యింటికితీసికొనివచ్చి వారిద్దరకు కట్టబెట్టి వారికి తానిచ్చెదనని నిర్ణయించుకొనిన యేబదిరూప్యంబులును వారిచేతనిచ్చి సాగనంపెను. –

ఆ బ్రాహ్మణులిద్దరును ఆసొమ్ముఁదమచేతులో వైచికొని యందుభాగములువిడక, పోరాడి యాఖరుకు జుట్టుజుట్టుపట్టుకొనుదాకవచ్చి యెవరైనవిన్న బాగుండదనియెంచి తుదకు వారిరువురునుఁ జెరిసగమును పంచుకుని యింటికివెళ్లిపోయిరి. ఆహా! " "ధనమూలమిదంజగత్" అన్న సామెత నిజముగ వారిరువురును తమతాతలముల్లె యేదియో తామిరువురును పంచుకున్నటులఁగున దానికై దెబ్బలాడిరి.

ఆబ్రాహ్మణులిద్దరును వెళ్లినతరువాత, పార్వతీశంగారిదివరకు కుటుంబసంరక్షణార్థము మూఁడుమూసి ఆరడుగుచున్నారు. తనవివాహము బాగుగచేసికొనవలయునని

యత్నించి యందున్నకై ధనమధికముగ నేర్పర్చవలయుననియు, లేకున్న తాను బీదవాఁడనుకొనియెదరనియు నెంచి, తనకున్నభూమి నిదివరకు నైదారు సంవత్సరములు తన భాగానున్నను దిరుగ వెయ్యిరూపాయిలు బదులుపుచ్చుకొనవలయునని యత్నించి, యిదివరకు తనభూమిఁ జేయుచున్న రైతులవద్దకువెళ్లి యడుగగా వారిదివరకే సమయనువచ్చినపుడిదివరకిచ్చినదానికిఁ దోడుగ కొంతద్రవ్యమిచ్చి, తనభూవ్రాయించుకొని, మరి పదేండ్లకు వడ్డీపెరిగినతరువాత భూమి నెగరవేయవలెనని యత్నించుచున్న వారుగనుక, వారును వల్లెయనియొప్పుకొని, తిరుగ పత్రమువ్రాయించి రిజష్టరీచేయించుకుని, వెయ్యిరూపాయలను ఆయనకుయిచ్చివేసి పార్వతీశంగారాయన యిచ్చుకొలదిఁ దిరుగ వెచ్చబెట్టఁదలచి, ప్రయత్నముమాత్రము విరివిగఁజేయించి యా భూములనిచ్చివేసె. పూర్వము డబ్బులేనపుడొక స్నేహితుఁడును, తమరినేమైన నడిగిపోనేమో యను భీతిచేత నాయనవంక నొకనాఁడును కన్నెత్తిచూడనివారు సయితమిప్పుడీయన యొద్దకువచ్చి "మిమ్ములఁ జిన్నతనమునసుండియు నాశ్రయించుకున్నవాడను సుమండి మమ్ములనుమ్మాత్రము మరచిపోకండి" యని చెప్పచు నీ రూపాయలు చేరడముతో నేనాయనచుట్టునుఁ దిరుగ మొదలుపెట్టిరి. మెతుకులున్న నెన్నికాకులైనను వచ్చును. ఇతనికి లేకున్న నెవ్వరు నీయనవంక చూచువారు లేకపోయిరి. అయిన నాక్రోధము మాత్రమాయన మనస్సునలేక, వారు తనదర్శనమునకురాగనే, యానందభరితుడై, వారలు చెప్పిన పల్కులకుల్లసిల్లుచుండు. శివరామశాస్త్రిగారును, ముహూర్తము సావకాశము లేదనిచెప్పి, తన బంధువులనందరినిఁ బిలుచుటనిమిత్తమై కుమారుని వేగ రమ్మనమన నతఁడు వివాహదినమునాటికి వచ్చెదననియు, నంతవరకును తనకు తీరిక లేదనియు, జెప్పి వర్తమానముఁబంపగా నతఁడు వారినీ, వీరిని మంచిమాటాడి బంధువులకు వర్తమానములుపంపి—వారినందరిని రప్పించెను. తనభావమఱుదు లిద్దఱకును వర్తమానములుపంపగా వారిరువురును తమకప్పుడు సెలవులేదుగనుక, కుమారుని వివాహమునకు వచ్చెదమని వర్తమానముబంపిరి. ముహూర్తమునాటికి బంధువులందరును చాలమందివచ్చిరి. ఆయనను ప్రయత్నముఁ జాలయెక్కువగాచేసి కీర్తిపొందకనిపెట్టుకునియుండెను.

తొమ్మిదవ ప్రకరణము.

"దేవకియొసగంగా వసుదేవుఁడపుడు
చంద్రకాంతపుగిండి గొజ్జగినీట
బసిడి పళ్లెములోఁబదాబ్జములుగడిగి
తనదుమేనల్లునికిఁ గన్యధారబోసె." విజయవిలాసము.

అనంతరము పార్వతీశముగారు, వివాహప్రయత్నమంతయును జేసి, బంధువుల నందఱఁబిలచి, బాజాభజంత్రీలను, భోగమ్మేళమునుఁగుదిరిచి, భట్టువాండ్రరావించి, నవమిరోజున సాయంకాలము బయలుదేఱి, సకుటుంబ సపరివారసహితముగ, వాద్య విశేషంబులభేద్యంబుగ భోరుకలఁగ, వారకాంతలు నృత్యగాన వినోదంబులుసలుప, నూరంతయు నూరేగి మఱుచటిదినము సాయంత్రికి వనపురంబుఁబ్రవేశించి, యూరు బయల విడియించి, యక్కడ నొకమూల మేజువాణీ సేయించుచు, నొకవంకను సన్నాయిఁబాడించుచు, వీరందఱును, గూర్చునియుండగా. గ్రామములోని యశేష జనమును, భోగముమేళము చుట్టును ముట్టడించి, యమందానందంబునొందుచు, వినోదంబులనుండ, నక్కడ కన్య ప్రదాతపెండ్లివారినింటికి దీసికొనివచ్చి, తెల్లవాఱు ఝామున ముహూర్తముగనుక, భోజనము పెందలకడనేకావించి, తరువాత వివాహ సన్నాహముజేయించుదమని, యెంచి తన బంధువులనందఱవెంటఁబెట్టుకుని, పానకపు కావడి నొకదానిఁ బట్టించుకుని, పెండ్లివారు విడియించిన స్థలమునకుబోయి యక్కడ వారివలన బహూకరింపబడి యనంతరము వారందఱకును కొంచెము కొంచెము పానకము దాహమియ్యగా నాబ్రాహ్మణునకు పెండ్లివారు జామారొకటిచ్చిరి. కన్యప్రదాత పెండ్లికుమారునియొద్దకువచ్చి, ఆయనకొక జామారుత్తరించకుండనేకప్పి, తరువాత పాలకి నూరేగింపునకై బయలుదేఱదీసెను. అంతట గ్రామమంతయును, వాద్య ఘోషంబుల బ్రతిధ్వనులీనఁగ, సందుసందుననాగుచు, వారకాంతలు నృత్య వినోదములుసలుప, వారిముందఱ కుఱ్ఱవాళ్ళుండిన వారిని ముందుకుద్రోచి, పెద్దలు ముందుకుజరిగి వారి యాటపాటల కానందించువారును, తరువాత కొంతసేపటి వఱకును మేళముఁజేయు భజంత్రీవాండ్రును నడుమ నడుమ మందుసామానులఁ గాల్చెడు బాణాకారులును, జయజయధ్వనులఁజేయుచు, అంగజారాతివామాంగ" మొదలుగాఁగల సీసపద్యముయొక్క యొకపాదముమాత్రమే చదివి "జయజయ" యని కేకలువేయు, నీటెలనుధరించిన భట్టువాండ్రును, సమయోచితంబుగఁ బెండ్లి

కుమారునకును, పెండ్లికుమారితెకును. ఊకుతగునవారును, ఆఱునెలలు సాముజేసి మూలనున్న ముసిలిదానిని బొడిచెనన్నట్లి యిన్నిదినములు సంబంధమునకై వెదకి, యీయన సంపాదించిన సంబంధమిది యాయనను వారును, నేడుఁజూచిన జనసమ్మర్దముఁగలిగి, యూరంతయునూరేగి, బాణాకారులుకాల్చెడు మతాబుధీధితులు వారకాంతలమొగముల కదివఱకులేని యొక విధమయిన, యందము నొసఁగ, నా రాత్రి పదకొండుగంటలకింటికిజేరిరి. ఊరేగింపయిన యనంతరమందఱును, భోజనము నకై, పెండ్లికుమార్తెవారు వచ్చి తీసుకొనిపోవ, పెండ్లివారింటికివెళ్లిరి. పెండ్లికుమారుడుమాత్రము విడిదిలోనే భోజనముచేసెను. తరువాత నందఱును పరుండియుండగా, కన్యాప్రదాతయును పురోహితుడునువచ్చి పెండ్లికొమారునిలేపి, ముహుర్తము సమీపించి నది వ్యవధిలేదని పాలకీలో గూర్చుండబెట్టి యింటికి దీసికొనిపోయిరి, పురోహితుడు వెంటనే వధూవరులకిద్దఱ మంగళాస్నానములుఁ జేయించి, పెండ్లికుమారుని పీటమీద గూర్చుండబెట్టి, కన్యాప్రదాతయును, ఆయనభార్యయును, పెండ్లికొమారునకెదురుగ గూర్చుండి, పురోహితులును బ్రాహ్మణులును, కన్యకయొక్కయు, వరునియొక్కయు, గోత్రనామములుజెప్పచు, పెండ్లికొమారుని పాదములొక పళ్లెరమందుంచి, కన్యకతల్లి నీళ్ళుపోయ, కన్యప్రదాత, పెండ్లికొమారుని పాదములఁగడిగి యాయుదకమును శిరస్సున జల్లుకొనుచుండ, నదివఱకు బియ్యపుతట్టలోనుండి తీసికొనివచ్చిన కన్యకను,

"అష్టవర్షాభవేత్కన్య పుత్రవత్పాలితామయా"
"ఇదానంతవదాస్యామి దత్తాస్నేహేనపాలయ"

అను శ్లోకమును జదివి, "దశపూర్వేషాం దశాపరేషాం- మద్వంశ్యానాం- పితౄణాం- మయాసహ- నరకాదుత్తీర్యశాశ్వత బ్రహ్మలోక నివాససిద్ధ్యర్థం- సాంగోపాంగం సాలం కృత కన్యాదానం తుభ్యమహం సంప్రత్యేదన్నవమా" యని ధారవిడచి కన్యకను దానమియ్యగా నాయన ప్రతిగ్రహించె. తరువాత పురోహితుఁడు మంగళసూత్రము లొక నూలిజొందునకు గ్రుచ్చి యందఱికిని ముట్టించి బ్రాహ్మణులందఱును పెద్దపెద్ద కేకలువేసి మంత్రములనొప్పగించుచుండగా నామె మెడను మంగళసూత్రములు రెండును, పెండ్లికుమారుఁడుఁగట్టించెను. అట్లు పాణిగ్రహణ మహోత్సవమయిన తరువాత, వారిఱువురు నొకరిశిరస్సుపై నొకరు తలబ్రాలుంచి, యాస్థలమునంతయును, బియ్యముమయముఁజేసిరి. తరువాత నాశినమునకందఱును విడిదిలోనికిబోయిరి. పెండ్లి కుమారుఁడును పెండ్లికుమార్తెయును, పురోహితుఁడుమాత్రము, వారివారిపనులయం దగ్నిహోత్రములు మొదలగునవి చేయించుచు తెల్లవాఱువఱకును, వారిపనులయం దుంచుచుండిరి.

మూడవదినము సదస్యముగుటవలన నాదినము పెండ్లికంతయును మిగుల పట్టయినరోజు బ్రాహ్మణవివాహములలో సదస్యమును వైశ్యవివాహములలో నాకబలియును, మిగుల గడ్డురోజులు. బ్రాహ్మణులు సంభావనాదికములవల్లను, వైశ్యులు, కవీశ్వర పెళ్లెము, మొదలయిన పెళ్లెములును "భూరిసంభావనలు" మొదలుగాగల సంభావనల వల్లను, వారిల్లంతయు గుల్లజేసికొనియెదరు. సదస్యము జరుగునని యా చుట్టుప్రక్కల గ్రామములవారందఱును, తెగతెగలుగ నాలుగయిదువందల వైదికబృందము పోగుపడి, వేదములు వల్లెవేయుచు జందెములఁబెనివెట్టి, వీభూతిపిండికట్లు మొగమంతటనుదిద్ది బిళ్లగోచులుపెట్టి, నాలుగంచులును గనుపడకుండ వస్త్రములనుగట్టి, రెయికబిళ్లమడత యుత్తరీయము కుడిబుజముమీదవైచుకొని, యావైదిక బృందము పందిరంతయును నలంకరించెను. వధూవరులిద్దఱును పెండ్లిపీటలమీద గూర్చున్నతరువాత, నష్టదిక్పాలక పూజ యనంతరము సభాపూజ కావలయునని చెప్పి నాలుగురూపాయిలు సభాపతికి తాంబూలమందుంచి యిప్పించిరి. పార్వతీశముగారు కొందఱకు జామారులిచ్చి, పండితుల సత్కరింపవలెననియెంచి, వారల జాబితావ్రాయగా పందిటిలోనున్న బ్రాహ్మణులాబాలవృద్ధమందఱును పండితులమేయని రణగొణధ్వనిఁజేసిరి. కొందరుపెద్దమనుష్యులు వారినందరకేకలు మాన్పింపవలెనని యత్నించిరిగాని వారియాటలుమాత్రము సాగినవి కావు. జాబితాప్రకారము జామారులిచ్చిరిగాని అందు మిగిలినవారుకొందరు, "వీరిచ్చినసందరికియ్యవలయును. లేకున్న నావల్లకాదనియూరుకొనవలయు. కొందరికిచ్చి కొందరికి మానెదరా?" యని పెండ్లివారిని నిందింపసాగిరి. తరువాత వారిని మాయజేసి పురోహితుఁడాశీర్వచనమయినతరువాత మనవిచేసెదనని చెప్పి, ఆశీర్వచనమునకక్షత నొసఁగిరి. ఆశీర్వచనమయ్యేసరికి నాలుగుగంటలయినది. అటుతరువాత సంభావన యిచ్చిన యనంతరము భోజనములైనరాత్రి రెండుయామములగువరకు తెమలవనియెంచి శివరామశాస్త్రిగారు పెండ్లివారిచేత కట్టిపెట్టించి యందరినిస్నానముచేసి భోజనముచేసి రావలసినదనిచెప్పిరి. వారర్థాసక్తిని వచ్చినవారుగాని యాహారమునకై వచ్చినవారు మాత్రముగారు. వారిపనిగాకుండ భోజనముజేయనిచ్ఛలేక, సంభావననిమిత్తమై పెళ్లివారి విడిదిలోపలకువెళ్లి, తోరణములఁద్రెంప సిద్ధపడి సకల గఁదరగోళమునుఁజేసిరి. ఊరంతయును పెండ్లివారి పందిటిలోప్రవేశించి వారినాపభోజనమునకు బంపుసరికి దుర్ఘటమైనది. అందరును భోజనముజేసివచ్చువఱకు, సాయంత్రమయిదుగంటలన్నరయినది. భోజనానంతరము సంభావననిచ్చి మాట దక్కించుకొనవలెనని యెంచిరిగాని, ఆ బ్రాహ్మణులుమాత్రము పెందలకడనే సంభావననిచ్చి యంపలేదను కోపమువలన పెండ్లివారికి మాటదక్కింప బ్రయత్నించవైరి. వీరినందరను భోజనముకాగానే దొడ్డిపెట్టి

సంభావననియ్య మొదలుపెట్టిరి. అనేకదెబ్బలాటలమీఁద తుదకు రాత్రియామమయ్యే వఱకు దొడ్డి విడిపోయినదిగాని సంభావన నిచ్చుటమాత్రము పెండ్లివారాయూరు విడచినదాఁక నిచ్చుట తప్పినదికాదు. ఆదినము జనులందరును నలిఁగిపండ్లైపోయిరి.

పదియవ ప్రకరణము.

"సచ్ఛాత్రుఁడగుచు నిచ్చలు నేఁగియయ్యేట
నఘమర్షణస్నాన మాచరించి
సాంధ్యకృత్యముదీర్చి సావిత్రిజపియించి
సైకతస్థలిఁగర్మసాక్షికెరఁగి." మనుచరిత్ర.

ఈ వివాహమైనతరువాత శివరామశాస్త్రిగారు కుమారుని వివాహమునకై ప్రయత్నించుచుండ, ముహూర్తము రేపటిరోజున పెనుగొండనుండి యందఱునుఁ బ్రవేశించిరి. వారందఱును వచ్చిరని సంతోషించుచుండఁగా నాఁడవాళ్ళు మాట్లాడుకొనడములో పెండ్లికొమార్తెతల్లి పార్వతీశముగారి సమాచారమాసూలాగ్రముగ పూసగ్రుచ్చిన తెఱఁగున తాను పెనుగొండలోను విన్నానని చెప్ప మొదలుపెట్టి యింట్లో ఆడవాళ్లంతా సభఁదీర్చి మాటాడుకొనుచుండఁగా శివరామశాస్త్రులుగారేదో పని యుండి యింట్లోనికి వెళ్లగా నీసమాచారమంతయు భార్యవల్లను మఱదలివల్లను సావధానముగా నాకర్ణించి యించుకసేపు విచారించి "గతజలసేతుబంధన" మువలనఁ బ్రయోజనమేమని యెంచి దానిజన్మాంతరపుణ్య మేలాగుననున్నదో యాలాగున జరిగినది మన శాయశక్తులమనము ప్రయత్నముచేసినాము. అది పూర్వజన్మమందంతే పెట్టిపుట్టినది. పూర్వజన్మసంస్కారముకొలది జరుగునుగాని మనమెన్ని ప్రయత్నించినను మనయాటలు సాగనేరవు "నుదుటన్ వ్రాసిన వ్రాలుకన్నఁగ దానూరేళ్ళు చింతించినన్" అన్నట్టుగా వాళ్లే పూర్వమల దెంత జేసుకొన్న నంతయు ననుభవించక తీరదు. అయినను మనమిప్పుడు విచారించవలసినపని యేమున్నది? అయిదాఱు సంవత్సరములకుగాని, అదిపెద్దదికాదు గదా? అప్పటికివియన్నియు తీఱకపోతవా? ఇప్పుడొక వెయ్యిరూపాయిలనగలున్నవి కదా! ఎటొచ్చియెటొచ్చినా అవిమాత్రము జాగ్రతఁజేసియుంచిన నేలాగున్ననూ యొకలాగున దానిజీవనం జరుగుతుంది. అతని ఆయుర్భాగ్యములు చల్లగావుంటే అతనే యింత తెచ్చిపెడతాడు. ఏవో దానికడుపున రెండుకాయలుకాస్తే అంతేచాలును." అనిచెప్పి వారలనూరడించి తాను మరలిపోయెను. తల్లి, పిల్లదానిమాట యుల్లమునందలపోసికొని, యెవ్వరికిని తెలియకుండ, మెల్లమెల్లగ తనలో దానేడ్చుచు

గ్రుడ్లను నీళ్ళు గ్రుక్కుకుని, కుమారుని వివాహమన్న సంతోషమే లేక, గ్రుడ్లను నీళ్ళు గ్రుక్కుకుని విలపించుచుండెను. ఇదివఱకు తాము సౌభాగ్యవర్ధనమునకై సంబంధమాలోచించి, వివాహము నొనరించి, యిప్పుడు సంబంధము మంచిదికాదని తెలియుటతోడనే యందఱును వేదాంతమార్గము నుపదేశించుచుండిరి. తండ్రిసంబంధము మంచిదికాకపోవుటవలన, నామెకుంచిన యాభరణములన్నిటిని భరణమునకై లెక్కఁజూచుకొనుచుండె. రాయి గ్రుద్దనేల. చెయ్యి నొవ్వనేల. పూర్వులు బాల్యవివాహము లొనరించిరని చెప్పి, తద్విషయముల నాలోచింపక, యెవ్వరోకొందఱు బ్రాహ్మణబ్రువులనమ్మి, వధూవరులయిష్టములేక, సంబంధములాలోచించిన నిట్టులుగాక మఱియెట్టులగు. ఈవరుడామె యిచ్చవచ్చినరాడేయయిన నామె వీరివలె నింత వ్యసనపడునా? ఆమె ప్రేమానుబంధమున, వరుడు దరిద్రుఁడైనను, ధనికుఁడైనను, దానిని సరకుగొనక, నాతఁడు సంపాదించలేకున్న, తగు సదుపాయముల నాలోచించి, యాప్రకారము చేయించి సౌఖ్యపడుదురు- ఆమె యుక్తవయసువచ్చి యామె నాతనిచే వరియింపబడి, నాతని నామె వరియించిన, వారియన్యోన్యమైత్రత కింతింతయని వెలయుండునా? మాతాపుత్రులకును, తత్సంబంధీకులకును, సంబంధమును కలిగించి విడనాడకుండఁ జేయునదియేది? మాతాపుత్రులకొకవేళ విరోధము సంభవించిన నావిరోధము సర్వదా నిలువక క్షణభంగురము నేయునదియెద్ది? అదియె ప్రేమ. ప్రేమయనెడు రజ్జువున కెన్నఁడయినఁ జలనమున్నదా? ప్రాణమునకు చలమున్నదిగాని ప్రేమకు జలమున్నదా? ప్రపంచమునకాధారభూతమే ప్రేమయయినపుడట్టి ప్రేమ వధూవరులకిద్దఱకును గలుగనప్పుడా వివాహమువలన సౌఖ్యమేమున్నది. ఆ వివాహము వివాహమనవల్లనేకాదు.

వీరందఱిట్లు మాటాడుకొనుచుండగా నిదివఱకీ అయిదాఱుదినములనుండియు, యిండ్లకు వెళ్లిన బంధువులందఱును ఒకరొకరె అందఱును సుముహూర్తసమయమునకు వచ్చిరి. తరువాత శివరామశాస్త్రిగారు కుమారుని వివాహమునకు తర్లి వెళ్లి, యా నాలుగు దినములను కోపపడుచు సమయమునకు భోజనమునకు వెళ్లక వారని వేపుకుదినెను.

ఈవివాహములు రెండును నెరవేర్చి సంజీవరావు తిరుగ బడిలోఁ బ్రవేశించి, యదివరకుజరిగిన పాఠములన్నియుఁ గూడఁ దీసికొని, యతఁడు పరీక్షకువెళ్ళిన సంవత్సరమే ప్రవేశపరీక్షం గడతేఱెను. తండ్రి ప్రథమశాస్త్ర పరీక్షకు వానినిఁ బ్రోత్సాహపఱచి చదివింపనడియు నాతఁడు ప్రథమవత్సరమందె గడిదేఱెను. ఆకాలమునందు ప్రవేశపరీక్షయె పట్టపరీక్షవలెనుండ నితఁడు ప్రథమశాస్త్ర పరీక్షయందు గడిదేఱెను గనుక నతనికిఁ కనాక యుద్యోగమును సంపాదించవలెనని యూహకలిఁగి తన మేనమామపేర నొకయుత్తరము వ్రాయఁగా నాతఁడు తామున్న తావునకు రమ్మని వ్రాసెను.

552 (సశేషము.) తల్లాప్రగడ-సూర్యనారాయణ.

K. RAMANUJACHARIAR AVERGAL, M. A. B. L. F. M.U

(౧) శా. శ్రీవైకుంఠపురిన్ సిరిన్ దవిలి నర్థింజేర్చి యింపొందు చో
దేవానీకము సూచియిచ్చట తటిద్దీప్తాభ్ర మెట్లొప్పె సం
చాపేక్షాపరులైన నవ్యహరి నిత్యంబోము రామానుజా
ఖ్యావిఖ్యాతు కిలాంబివంశజలధి ప్రాంచత్సుధాధామునిన్.

(౨) మ. ఘనమౌ సర్వకలాసమాజమది విఖ్యాతుండవౌ నీకు మ
న్ననచేనిచ్చె యోగ్యమౌటన్న బిరుదున్ దానేగనన్ ఖ్యాతి యు
న్నను నేమున్ వరచంపకోత్పలముల న్వ్యాజింపఁగన్నన్నఁగన్
గనఁగా మన్నన గల్గెనేడొ హెహెహె సద్గన్ధప్రభామోదమున్.

(౩) చ. ఘనకులమున్ కలాధికత ఖ్యాతదయాతిశయంబు సత్యమున్
వినుతసుబుద్ధిపద్మభవ విష్ణుభవామిత భక్తిఁగల్గు నీ
కున్ దియు గౌరవంబె సదకుంఠితశక్తి విధాత నీకొసం
గిన ఘనతన్ సురాళియొటిఁగెన్ మదినంచ్చును దెల్పకుండినన్.

(౪) ఉ. నీవిడు విద్య నీవతి వినీతులకిచ్చెడు శిక్ష నీదు వి
ద్యావిభవార్థులౌ జనులయందభిమానము నీగుణంబులున్
నీవరకీర్తితా మెరపి నేర్పవె మూర్ఖులకైన నీమహా
త్త్వావిరళత్వమన్నను కలాంచితులెంచుట నిన్ను భాగ్యమే.

(౫) ఉ. ఆర్యుఁడు నీతిమంతుఁడు మహాత్ముఁడు ఘోరతమోంధకార స
త్సూర్యుఁడు ప్రిన్సిపల్లనుచు దూరము వచ్చిని చెంతఁ జేరి యౌ
దార్యము నీది మెచ్చి ఘనతన్ జయమంది సుఖంబుగాంచి నీ
చర్యలె సన్నుతింపరె యజస్రము శిష్యులు సత్కృతజ్ఞతన్.

(౬) చ. నుతకవితాప్రభావ సువినోదితపండిత సత్తముండవ
ప్రతిమకలావిభాసివి విరాజితనిర్మల కీర్తిచంద్రికా
యుతుఁడవు నీస్తవం బతిశయోక్తిస్వభావ వరోక్తి జేయదే
వితరణకర్ణ ధైర్యపృథివీధరభోగసురావళీశ్వరా.

(౭) ఉ. ఇన్నియనంగనేల దివిజేశ్వరభోగినమద్విపత్తు రా
ట్సన్నుతపాదతోయజుఁడు సర్వకలాభరణుండు భూవరుం
డున్నతరాజ్యధూర్వహుఁడు నుత్తమవైఖరి గారవింపడే
నిన్నిటులేచినన్ మదిని నేర్తుమె యేమనుతింపగా నినున్

(౮) సీ. విద్యయుసత్యంబు వితరణంబెవ్వాని వలనభూషణమొంది యలరుచుండు
కామముక్రోధము నామత్సరితయు నెవ్వానిజెందక భయంపడుచునుండు
పేర్పురబాయరు వినయంబునెవని - శిష్యులైగర్వంబు జెందుచుండ్రు
బంధుసమిత్రులు బహువిధంబులుగ నెవ్వానిననుతింత్రు భావంబులందు,
భూమి నాకిలాంబి రామానుజాచార్య
డెమె బిరుమెల్లఘమ్య సమధికుండు
పరలుగాత రాయబహదూరు కేసీ యు
నైయునగుచు సతత సౌఖ్యమొంది.

ACKNOWLEDGMENT.

మ॥ రా॥ రా		రు. అ. పై.
,,	పి- సీతారామయ్యగారు ఆస్కా-	... ౩- ౦- ౦
,,	మేనేజరు పచ్చప్పాస్ కాలేజీరీడింగురూము చెన్నపురి-	... ౩- ౦- ౦
,,	వి- వెంకటచలపతిరావుగారు ఆలమూరు-	... ౩- ౦- ౦
,,	కే- రామలింగశాస్త్రిగారు చోడవరము-	... ౩- ౦- ౦
,,	యన్-వి- చలపతిగారు విజయనగరము-	... ౩- ౦- ౦
,,	కే- పేరయ్యగారు వడ్లమూడి-	... ౨- ౮- ౦
,,	గొ- బంగారయ్యగారు విజయనగరము-	... ౨- ౬- ౦
,,	త- వెంకటసుబ్బారావుగారు రాజమండ్రి-	... ౨- ౦- ౦
,,	యమ్- వీరభద్రయ్యగారు బందరు-	... ౨- ౬- ౦
,,	వి- లక్ష్మీనరసింహముగారు బుచ్చిరెడ్డిపాలెము-	... ౩- ౦- ౦
,,	యస్- హనుమంతరావుగారు సబుఅసిస్టాంటు యిన్స్పెక్టరు ఆఫ్ స్కూల్సు అనంతపూరు-	... ౪-౧౨ ౦
,,	జి- శంకరరావుగారు మదనపల్లి-	... ౩- ౦- ౦
,,	యన్- నరసింహాచార్యులుగారు పెద్దాపురము-	... ౨- ౮- ౦
,,	ప్రెసిడెంటు సుమనోమనోవినోదయముసభ అనంతపూరు	... ౩- ౦- ౦
,,	పోషకులు—శ్రీరాజాగోడెనారాయణ గజపతిరాయణం బహద్దరు జమీందారుగారు విశాఖపట్టణము.	...౧౨- ౦- ౦
,,	రామరాజుగారు పెనుమంట్ర.	... ౩- ౦- ౦

మ॥రా॥రా	రు-	అ-	పై-
,, సి-యచ్- సుబ్బారావుగారు పర్లాకిమిడి. ...	౨-	౦-	౦
,, ప్రెసిడెంటు వి- యస్- అస్సోసియేషన్ పల్లనూరు ...	౧-	౮-	౦
,, వి- నారాయణరెడ్డిగారు సోమకము- ..	౨-	౬-	౦
,, టి- లక్ష్మణ్ సైర్వార్ వరంగల్- ...	౩-	౦-	౦
,, పి- నంబుకుమాల్ సెట్టిగారు చెన్నపురి- ...	౧	౧౦-	౦
,, వి- రఘురామయ్యగారు డిటో- ...	౨-	౦-	౦
,, వి. కోదండరామయ్యగారు బెజవాడ- ...	౩-	౦-	
,, యే- సుబ్రహ్మణ్యశాస్త్రుల్లుగారు కాకరపఱ్ఱ- ...	౨-	౬-	
,, వి- పిచ్చయ్యగారు కడప- ...	౨-	౬-	
,, టి- శేషయ్యగారు గుర్జ- ...	౩-	౦-	
,, టి- రామయ్యగారు. చెన్నపురి. ...	౨-	౨-	
,, యే- రంగారావుగారు పలివెల. ...	౩-	౦-	
,, వు- నాగభూషణంగారు ఏలూరు. ...	౩-	౦-	౦
,, టి- శ్రీనివాసాచార్యులుగారు గల్బర్గ ...	౩-	౦-	౦
,, యే- కృష్ణయ్యగారు సెక్రటరీ రీడింగురూము బాపట్ల. ...	౩-	౦-	౦
,, శ్రీరాజా పెల్లంకి వెంకటకృష్ణారావు బహద్దరు జమీందారుగారు శనివారపేట. ...	౩-	౦-	౦
,, యస్- రంగయ్యసెట్టిగారు చెన్నపురి. ...	౦-	౧౨-	౦
,, టి- శేషగిరిరావుగారు మదనపల్లి. ...	౩-	౨-	౦
,, సెక్రటరీ రీడింగురూము తిరుపతి. ...	౨-	౦-	౦
,, ఎ- జానకిరామయ్యగారు విశాఖపట్టణము. ...	౩-	౦-	౦
,, మా- శేషాచలంగారు గరికపఱ్ఱు- ...	౨-	౪-	౦
,, వై- లక్ష్మీనరసయ్యగారు కొటలము. ...	౩-	౦-	౦
,, సెక్రటరీ టవున్‌హాల్ కమిటీ శ్రీకాకుళము. ...	౩-	౦-	౦
,, సెక్రటరీ రీడింగురూము రసుల్‌కొండ. ...	౩-	౦-	౦
,, శ్రీరాజానల్లపరాజు మీర్జా సీతారామచంద్రరాజు బహద్దరుగారు తుని. ...	౩-	౦-	౦
,, కే- వెంకటహనుమంతరావుగారు బెజవాడ. ...	౨-	౮-	౦
,, యచ్-యచ్- శ్రీ మహారాజా ఆఫ్ బొబ్బిలి.	౯-	౧౨-	౦

మ॥రా॥ రు. అ. పై.

,, చిత్రాపూరి విశ్వనాథశాస్త్రిగారు విజయనగరము. ... ౯- ౦- ౦
,, పి-వై. సుబ్బారావుగారు హైదరాబాద్. ... ౨- ౮- ౦
,, యే- కామేశ్వరరావుగారు బరహంపూరు ... ౩- ౦- ౦
,, యస్- జగన్నాయకులుగారు సిరిగడ అస్కా. ... ౩- ౦- ౦
,, పి- జగన్నాథంసెట్టిగారు చెన్నపురి- ... ౩- ౦- ౦
,, టి- చిదంబరరావుగారు కర్నూలు- ... ౩- ౦- ౦
,, సి-యచ్ వెంకటేశ్వరలుగారు బాపట్ల- ... ౨- ౨- ౦
,, భాకర రంగారావుగారు, చాకరిపేట- ... ౩- ౦- ౦
,, టి- శ్రీనివాసరావునాయుడుగారు హైదరాబాదు ... ౩- ౦- ౦
,, యే- కృష్ణస్వామిగారు రామచోటి- ... ౩- ౦- ౦
,, యే- కృష్ణమాచార్యులుగారు కాకినాడ- ... ౩- ౦- ౦
,, యణ్- వాసుదేవరావు పంతులుగారు మడకాసిర ... ౨- ౮- ౦
,, జి-వి-యల్- నర్సింహంగారు శ్రీకూర్మం ... ౨- ౨- ౦
,, కే- వెంకటసుబ్రహ్మణ్యంగారు వన్నెచింతలపూడి- ... ౨- ౮- ౦
,, యచ్-వి- నంజుండయ్యగారు సబుజెడ్జి బెంగుళూరు- ... ౩- ౦- ౦
,, ఆర్- శ్రీరాములుశాస్త్రిగారు బియే-బియల్ చెన్నపురి. ... ౩- ౦- ౦
,, యణ్. భీమారావుగారు పెనుకొండ. ... ౩- ౦- ౦
,, సి. యమ్. కుప్పస్వామినాయక్‌గారు బెంగుళూరు- ... ౧- ౦- ౦
,, బి. జగన్నాథంపట్నాయక్‌గారు రఘునాథపురము. ... ౨- ౨- ౦